ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org
బుధవారం 18.09.2024 | సంపుటి : 11 సంచిక : 69 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## సాయుధపోరాట స్ఫూర్తి.. నియంతలపై పిడికిలి బిగించిన దీప్తి..

# ప్రజాపాలనకు ఆదర్శం



### అదుపుతప్పిన పాలనను గాడిలో పెడుతున్నాం



- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌మౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంత్
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్(జనంసాక్షి):** గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు

మిగతా 2లో..

### నిమజ్జనోత్సవాన్ని స్వయంగా పర్యవేక్షించిన సీఎం రేవంత్

ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు 2లో



- ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గుర్తింపు నిచ్చేలా సీఎం రేవంత్ నిర్ణయం
- ట్రాఫిక్ వాలంటీర్లుగా నియమిస్తామనే సర్కారు ప్రకటనపై హర్షం

2లో

# జెండర్ జస్టిస్..

### వాళ్లనూ మనుష్యులుగా గుర్తించారు

#### థ్యాంక్స్ రేవంతన్నా..



- చంద్రముఖి, తెలంగాణ హిజ్రా ట్రాన్స్‌జెండర్ సమితి ఫౌండర్ మెంబర్


మాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషిచేసిన సీఎం రేవంతన్నకు రుణపడి ఉంటాం. ప్రజావేదిక వద్దకు వెళ్లి ఆయనకు ధన్యవాదాలు కూడా తెలియజేస్తాం. ఈ నియామకాల్లో మొదటగా తెలంగాణలో పుట్టిపెరిగిన హిజ్రాలకు ప్రాధాన్యత కల్పించాలి. ఆ తర్వాత మిగతావారిని కూడా ఏదోక శాఖలో నియమిస్తే వారికీ గౌరవ ప్రదమైన జీవితం ఉంటుంది. దీనివల్ల బిక్షాటన నుంచి విముక్తి దొరుకుతుంది. పనిచేసేందుకు మేమంతా సిద్ధంగానే ఉన్నాం. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకుండా రెగ్యులరైజ్ ఉద్యోగాలు కల్పించాలని మా విజ్ఞప్తి. ఈ విషయంలో మా సీఎంని కలిసి విన్నవించుకుంటాం.

- విధులకు మేమూ సంసిద్ధంగా ఉన్నామంటున్న హిజ్రాలు
- తెలంగాణలో పుట్టిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి
- అందరికీ ఉపాధి కల్పిస్తే బిక్షాటన చేయబోమని స్పష్టం

ఆధునిక సమాజం, అంతర్జాల జీవనం శరవేగంగా జనజీవన స్రవంతిని ప్రభావం చేస్తున్నప్పటికీ పురుషాహంకార జాడలు అక్కడక్కడ ప్రస్ఫుటిస్తూనే ఉన్నాయి. మహిళలను మనుషులుగా గుర్తించాలని వందల ఏండ్లుగా ఎంతోమంది సంఘసంస్కర్తలు, ప్రజాసంఘాలు, మహిళా ఉద్యమకారులు పోరాటాలు చేసినా నేటికీ పురుషులతో సమానంగా ఆడవాళ్లను ఆమోదించడం కష్టంగానే ఉన్నది. ఇలాంటి పురుషాధిక్య సమాజంలో బిక్కుబిక్కుమంటూ కాలంవెళ్లదీస్తున్న ట్రాన్స్‌జెండర్లు అసలు మనుషులే కాదన్నట్టు భావిస్తున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయం వారి జీవితాలకు దారిదీపంలా మారింది. ఏ రోడ్డు మీద మానప్రాణాలను ఫణంగా పెట్టి అడుక్కుంటున్నారో.. అదే రోడ్డు మధ్యలో వారి ఆత్మగౌరవం ఇనుమడించేలా ట్రాఫిక్ నియంత్రకులుగా నియమించాలనే ఆలోచనను అందరూ అభినందిస్తున్నారు.

– హైదరాబాద్ కరస్పాండెంట్ (జనంసాక్షి)

#### అందరికీ న్యాయం అందేలా చూడాలి



- రచన, తెలంగాణ ట్రాన్స్‌జెండర్స్ పర్సన్స్ వెల్ఫేర్ బోర్డు మెంబర్

ట్రాన్స్‌జెండర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఇందులో సమగ్రమైన విధివిధానాలు రూపొందించి అందరికీ న్యాయం దక్కేలా చూడాలి. గత బీఆర్ఎస్ సర్కారు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేసినప్పటికీ ప్రస్తుతం ఫండ్స్ లేక అది ఆగిపోయింది. దానికి బడ్జెట్ కేటాయించి ట్రాన్స్‌జెండర్లకు లబ్ధి చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటారని ఆశిస్తున్నా.

### ఇళ్లను కూల్చి

# హీరోయిజం ప్రదర్శిస్తారా!

#### ఉత్తరభారతంలోని బుల్డోజర్ పాలన ఆపండి • సుప్రీం హుకుం

#### అక్టోబర్ 1వరకు ఆస్తులు కూల్చొద్దని ధర్మాసనం ఆదేశం




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న బుల్డోజర్ చర్యలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీ వరకు కోర్టు అనుమతి లేకుండా దేశంలో ఎక్కడా ఆస్తులను కూల్చరాదని ధర్మాసనం ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వు పబ్లిక్ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఇతర వాటిపై అనధికారిక నిర్మాణాలకు మాత్రం వర్తించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేరాలకు పాల్పడిన వ్యక్తుల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని అధికారులు కూల్చివేస్తున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. మంగళవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించి తాజా ఉత్తర్వు జారీ చేశారు. ఇదిలా ఉంటే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బుల్డోజర్ సంస్కృతిని ఇప్పటికే సుప్రీంకోర్టు ఖండించింది. ఇలాంటి చర్యలను గొప్పగా చేయొద్దని ప్రభుత్వాలకు వార్నింగ్ ఇచ్చింది. అయితే ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌ను కూడా పిలవవచ్చని హెచ్చరించింది. మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హర్యానాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసీలు ఇస్తామని

మిగతా 2లో..

# అతిశికే అందలం

### ఢిల్లీ తదుపరి సీఎంగా ఏకగ్రీవంగా ఎన్నిక.. ప్రకటించిన ఆప్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. కేజ్రీవాల్ తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజ్రీవాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేప దతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజ్రీవాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది. సిఎం పదవికి రాజీనామా చేయను న్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్య మంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటా నని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు.



మిగతా 7లో..

### ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఆప్ శాసనసభా పక్ష నేతగా మంత్రి అతిశీని ఎన్నుకున్నట్లు ఎల్జీకి కేజ్రీ తెలిపారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత ఆదివారం

మిగతా 7లో..



### అమెరికాకు ప్రధాని మోదీ..

#### మూడు రోజుల పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారైంది. ఈ నెల 21 నుంచి 23వ తేదీవరకు అగ్రరాజ్యంలో ప్రధాని మోదీ పర్యటించనున్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. సెప్టెంబరు 21న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆధ్వర్యంలో విల్మింగ్టన్ వేదికగా నిర్వహించనున్న నాలుగో

మిగతా 2లో..



### సుప్రీంకోర్టు ఆదేశాలు 'హైడ్రా'కు వర్తించవు

#### స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్(జనంసాక్షి):** బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం

మిగతా 2లో..

# దిగొచ్చిన మమత సర్కారు

- వైద్యుల డిమాండ్లకు అంగీకారం
- సీపీ సహా పలువురిపై వేటు

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్ల ఆందోళన కొలిక్కి వచ్చింది. కోల్‌కతాలో నెలరోజులకు పైగా ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యుల డిమాండ్లు నెరవేర్చేందుకు దీదీ ప్రభుత్వం అంగీకరించింది నాలుగుసార్లు రద్దు అయిన తర్వాత సోమవారం రాత్రి జూనియర్ డాక్టర్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. దాదాపు ఆరు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో వైద్యులు ఐదు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఐదు డిమాండ్లలో మూడింటికి మమతా సర్కార్ అంగీకరించింది. ఈ మేరకు వారి డిమాండ్లు నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే వైద్యులతో సమావేశం ముగిసిన గంటల వ్యవధిలోనే కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్, వైద్యశాఖకు చెందిన ఇద్దరు అధికారులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. వారి స్థానంలో మంగళవారం కొత్త అధికారులను నియమించనున్నట్లు వెల్లడించింది. మిగిలిన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నేతృత్వంలోని కమిటీ కార్యాచరణ చేపట్టనుందని చర్చల ముగిసిన అనంతరం స్వయంగా మమత ప్రకటించారు. డిమాండ్లకు అంగీకారం తెలిపిన నేపథ్యంలో ఇక

మిగతా 2లో..






### లెబనాన్‌లో కలకలం

#### పేలిన వందలాది 'పేజర్లు'..

#### హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులేనా!?

**బీరూట్(జనంసాక్షి):** గాజా యుద్ధం మొదలు ఇజ్రాయెల్, లెబనాన్‌లోని హెజ్‌బొల్లాల మధ్య దాడులు తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. దీంతో నివురుగప్పిన నిప్పులా మారిన పశ్చిమాసియాలో తాజాగా అనూహ్య ఘటన చోటుచేసుకుంది. లెబనాన్‌లో వందలాది 'పేజర్ అనే కమ్యూనికేషన్ పరికరాలు పేలిపోయాయి. ఈ ఘటనలో అనేక మందికి గాయాలయ్యాయి. లెబనాన్ అధికారిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. చేతిలో పట్టుకునే వీలున్న పేజర్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పేల్చేశారని ఆరోపించింది. అయితే, హెజ్‌బొల్లా సభ్యులు వాడుతున్న పేజర్లే పేలిపోయాయని, వారే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఘటనలో వందలాది మంది గాయపడ్డారని, తమ సభ్యులూ ఇందులో

మిగతా 7లో..

# పాలనే లేదు

#### 'ప్రజాపాలన'పై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):** ఎంతోమంది పోరాటం వల్ల స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులాలు, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రజలు ఉంటారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తున్నారని.. రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా, పింఛన్ ఎప్పుడిస్తారన్నారు. రూ. 2500 ఎప్పుడిస్తారని ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దెబ్బతిన్నారని విమర్శించారు. ఒక్క నెలలో 30 హత్యలు అయ్యాయని పత్రికలు రాస్తున్నాయని చెప్పారు. హోం మంత్రిని పెట్టి శాంతిభద్రతలు కాపాడాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలం ముందు పెట్టుకుందాం అనుకుంటే అక్కడ రాహుల్ గాంధీ తండ్రి

మిగతా 2లో..

# అభివృద్ధివైపు దేశం పరుగులు



- మోడీ పాలనలో రాజకీయ స్థిరత్వం
- రైలు ప్రమాదాల వెనక కుట్రలు కనిపెడతాం: హోంమంత్రి అమిత్ షా
- వందరోజుల బీజేపీ ప్రభుత్వ పాలనపై బుక్‌లెట్ విడుదల

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ఏర్పడి వంద రోజులు దాటిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ..మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు దేశంలో రాజకీయ

మిగతా 2లో..



## శాంతియుతవాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

### గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల

**హైదరాబాద్(జనంసాక్షి):**కొత్త పేట లోని మోహన్ నగర్ లో పార్వతి పుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పార్వతీ పుత్రా యూత్ అసోసియేషన్ సభ్యులు నితిన్ , నిహార్, తేజస్వీ, రౌనిత్, రోహిత్, అభినవ్ పదాల కార్తీక్, గురురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లను కూల్చి హీరోయిజం ప్రదర్శిస్తారా!

చెప్పడం ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ రాష్ట్రాల్లో చాలా చోట్ల బీజేపీ అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపు విషయంలో మాత్రం తమ ఆదేశాలు వర్తించవని తేల్చిచెప్పింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, సీయూ సింగ్ వాదనలు వినిపించారు. ఇప్పటికే సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈ తరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన పిటిషనర్‌గా జామత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40-60 రోజుల ముందుగా నోటీసులు జారీ చేయాలని, చట్ట వ్యతిరేక కూల్చివేతలకు సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యూపీ ప్రభుత్వం పక్షాన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

### సుప్రీంకోర్టు ఆదేశాలు 'హైడ్రా'కు వర్తించవు

చేశారు.నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

**సాయుధ పోరాట స్ఫూర్తి.. నియంతలపై పిడికిలి బిగించిన దీప్తి..**

## ప్రజాపాలనకు ఆదర్శం

ప్రయత్నిస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరోవైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.



## అమెరికాకు మోదీ..

'క్వాడ్ సదస్సు'లో పాల్గొననున్నారు. వాస్తవానికి ఈ ఏడాది క్వాడ్ సదస్సు భారత్‌లో నిర్వహించాల్సింది. అయితే.. అగ్రరాజ్యం విజ్ఞప్తి మేరకు 2025లో నిర్వహించేందుకు అంగీకరించింది. క్వాడ్‌లో భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి.సెప్టెంబరు 22న న్యూయార్క్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. కృత్రిమ మేధ, బయోటెక్నాలజీ, సెమికండక్టర్లు తదితర రంగాల్లో సహకారాన్ని పెంపొందించేందుకుగాను ప్రముఖ సంస్థల సీఈవోలతో భేటీ కానున్నారు. భారత్- అమెరికా సంబంధాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రముఖులతోనూ సంభాషించనున్నారు. సెప్టెంబరు 23న న్యూయార్క్‌లోని ఐరాస జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'నుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రపంచ నేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని విదేశాంగశాఖ తెలిపింది.

## పాలనే లేదు

రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. గతంలో సోనియా గాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టాడు.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టాడన్నారు. కంప్యూటర్‌ను రాజీవ్‌గాంధీ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి అంటున్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నాడు.. కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుంది. మీకు తెలియదు, ఎవరైనా చెప్తే వినవంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలనే లేదు.. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన అంటున్నాడని విమర్శించారు. ఇకనైనా పరిపాలనపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే వరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు పంపిస్తామన్నారు.

### దిగొచ్చిన మమత సర్కారు

ఆందో ళనలను విరమించాలని వైద్యులను మమతా బెనర్జీ కోరారు. ఆందోళనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోమని, వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజలు వైద్యం అందక అల్లాడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కోసం ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని సైతం నెలకొల్పుతున్నట్లు ప్రకటించారు.

## నిమజ్జనోత్సవాన్ని స్వయంగా పర్యవేక్షించిన సీఎం రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):** వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న తొలి సిఎంగా సిఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం నేరుగా ఆయన నెక్లెస్ రోడ్డుకు చేరారు. ట్యాంక్ బండ్ పై నిమజ్జనం క్రేన్స్ వద్ద పరిస్థితులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. జీహెచ్‌ఎంసీ కార్మికురాలిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్ ,ఇతర సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుకు సూచించారు. నిమజ్జనం పక్రియ ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎప్పటికపుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలెర్ట్ గా ఉండాలని పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణెళిశ్ నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. సిఎం వెంట మేయర్ విజయలక్ష్మి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ డిజిపి , కమిషనర్, జిహెచ్‌ఎంసి కమిషన్ ఆమ్రపాలి ఉన్నారు. మరోవైపు భాగ్యనగరంలో గణెళిష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలా హలంగా సాగింది. మంగళవారం ఖైరతాబాద్ మహాగణపతి



వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. విపరీతమైన రద్దీతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లను సిబ్బంది మూసేశారు. పది నిమిషా లకోసారి గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌తో పాటు బస్టాప్స్ సైతం కిక్కిరిసిపోయాయి. 70 అడుగుల ఖైరతాబాద్ గణెళిశుని భారీ విగ్రహ నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి ఫ్లైవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుం డా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. 25 వేల మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు.

## అభివృద్ధివైపు దేశం పరుగులు

స్థిరత్వాన్ని తీసుకువచ్చిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, ప్రజలు వాటికి సాక్ష్యాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. అమిత్ షాతో పాటు మంత్రులు అశ్వినీ వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 రోజుల పాలనలో సాధించిన ప్రగతిపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను అమిత్ షా ఆవిష్కరించారు. పదేళ్ల అభివృద్ధి, భద్రత, సంక్షేమం తర్వాత ప్రజలు మూడవ సారి బీజేపీ మిత్ర కూటమిని మరోసారి ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. గడిచిన 60 ఏళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ఇది దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందని, పాలసీలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన కొత్త విద్యా విధానంలో.. ప్రాచీన, ఆధునిక విద్యా వ్యవస్థలు ఉన్నట్లు తెలిపారు. ఆ విద్యా వ్యవస్థ ప్రాంతీయ భాషలను గౌరవిస్తుందని హోంమంత్రి తెలిపారు. వంద రోజుల పాలన సమయంలో.. సుమారు మూడు లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో ఇండ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు, త్రాగునీరు, విద్యుత్తు, ఉచిత ఆహార ధాన్యాలు, ఆరోగ్యం అందించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల వరకు దేశంలో ఇండ్లు లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయనున్నట్లు అమిత్ షా తెలిపారు. ఇకపోతే దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా.. ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే.. ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం. మోదీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ప్రజలు గుర్తించారన్నారు. ఈ 100 రోజుల్లోనే ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్రవేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో 3 ఘటనలను గుర్తించారు. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ తరహా ఘటనలు వెలుగుచూశాయి.

## తెలంగాణకు విమోచనం లభించిన రోజు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. హైదరాబాద్ విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్రహోంమంత్రి అన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం వెంటనే రాలేదన్నారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు.. ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ ముగింపు పలికారనికొనియాడారు. పటేల్ పోలీస్ యాక్షన్‌తో నిజాం సైన్యం తలవంచిందన్నారు. పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం తలవంచారని..13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. పటేల్ లేకపోతే హైదరాబాద్ విమోచనానికి మరింత సమయం పట్టేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజాం పాలన నుంచి విముక్తి లభించి 75 ఏళ్లు గడిచినా ఎవరూ విమోచన దినోత్సవ వేడుకలు జరపడానికి ముందుకు రాలేదని కేంద్రమంత్రి అన్నారు. ఇన్నాళ్లూ ఈ వేడుకలు నిర్వహించడానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం నిర్వహించేందుకు అన్ని పార్టీలు భయపడ్డాయని తెలిపారు. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్య్రం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగా యన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు.

## జెండర్ జస్టిస్..

**వాళ్లనూ మనుషులుగా గుర్తించారు**



**హైదరాబాద్ కరస్పాండెంట్ (జనంసాక్షి)**

ఏండ్ల తరబడి అవమానాలు, ఛీత్కారాలు అనుభవిస్తున్న హిజ్రాలు సమాజంలో మూడో రకం మనుషులుగానూ సరైన గుర్తింపు నోచుకోవడం లేదు. నిర్దిష్టమైన జీవనాధారం లేక, ఏ రంగంలోనూ వారిని ప్రోత్సహించేవారు లేక రోడ్లపై బిక్షాటన చేయడమే బతుకుగా ఎంచుకున్నారు. అయినప్పటికీ సమాజం వారిని అంగీకరించిన పరిస్థితులున్నాయి. నిత్యం హేళన, గేలి చేయబడుతూ నిరాశతోనే బతుకు బండి సాగిస్తున్నారు. పట్టుదల ప్రదర్శిస్తున్న కొందరు మాత్రం ప్రభుత్వ ఉద్యోగాలు, వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇటీవలే కేరళ, తమిళనాడులో ముగ్గురు హిజ్రాలు సబ్ ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగాలు సాధించడం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. కరోనా సమయంలోనూ డాక్టర్లుగా ఉన్న ట్రాన్స్‌జెండర్లు కోవిడ్ పేషంట్లకు సేవలందించి ఆదర్శంగా మారారు. తెలంగాణలోనూ ట్రాన్స్‌జెండర్లకు ఉపాధినిచ్చి, వారి సేవలను సేవలను వినియోగించుకోవాలనే కొత్త ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద రద్దీని నియంత్రించేందుకు వారిని నియమించుకోవాలని భావించిన ప్రభుత్వం.. ప్రత్యేక శిక్షణతో పాటు విధులకు కావాల్సిన సదుపాయాలను



కల్పించనుంది. హోంగార్డుల తరహాలో ఇకనుంచి వారు సేవలందించే అవకాశముంది. సర్కారు ప్రకటన వారిలో కొత్త ఆశలు చిగురింపజేయగా.. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవ మర్యాదలు కూడా పెరుగుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### గ్రేటర్‌వ్యాప్తంగా విధులు

గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం ఐదు జోన్ల పరిధిలో 30 సర్కిళ్లు ఉండగా.. నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్‌తో ప్రజారవాణా ఇబ్బందికరంగా మారింది. కరోనా తర్వాత సొంత వాహన సౌకర్యాలు అధికమై గతానికంటే భిన్నంగా నగరవ్యాప్తంగా రద్దీ ఎక్కువైంది. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ విభాగంలో నియమించి వారి ఉపాధి మార్గం కల్పించాలని నిర్ణయించడం గమనార్హం. వివిధ లెక్కల ప్రకారం తెలంగాణలో దాదాపు 2వేల వరకు ట్రాన్స్‌జెండర్లు ఉండగా.. ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య అధికంగానే ఉన్నది. మొదటగా నగరంలో ఉన్నవారికి శిక్షణనిచ్చి ట్రాఫిక్ వాలంటీర్లుగా నియమించనున్నారు. ప్రతి నెలా వేతనం కూడా అందించనున్నారు. ఆసక్తి, అర్హత ద్వారా ఎంపిక చేసి, విధుల్లో ఉండేవారికి స్పెషల్ డ్రెస్ కోడ్ కూడా ఇవ్వనున్నట్లు తెలిసింది. త్వరలోనే ఈ ప్రక్రియ ముగించాలని సీఎం రేవంత్‌రెడ్డి పోలీసు శాఖకు కూడా సూచించారు. తమకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి ఆదరించాలని ఏండ్లుగా కొట్లాడుతున్న ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం సమాజంలో ఆత్మగౌరవాన్నిచ్చేదే..!

## 'యాగీ' బీభత్సం..

### తుపాను వల్ల మయన్మార్ అతలాకుతలం.. 226 మంది మృతి!



**నైపిడా(జనంసాక్షి):**భారీ వర్షాలతో మయన్మార్ అతలాకుతలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి.ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐరాస తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది.ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐరాస తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మందిని బలితీసుకుంది.

## బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలే కోరకుంటున్నాం: జైశంకర్



**దిల్లీ(జనంసాక్షి):** బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలు కొనసాగించడంపై భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. బంగ్లాతో మునుపటిలా స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగిసామని ఆయన స్పష్టం చేశారు.అది ఇరు దేశాలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. బంగ్లా దేశ్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అక్కడి ప్రభు త్వంతో ద్వైపాక్షిక సంబంధాల కొనసాగింపుపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. "బంగ్లాదేశ్ రాజకీ యాల్లో ఏం జరిగినా అది వారి అంతర్గత వ్యవహారం. పొరుగుదేశాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉండడం ఎంతో ముఖ్యం. భారత్ పొరుగుదేశాలతో సత్సంబంధాలను కొనసాగించాలని భావిస్తోంది. బంగ్లాతో స్నేహపూర్వక బంధాన్ని స్థిరంగా ఉంచాలను కుంటున్నాం. వాణిజ్యపరంగా ఆ దేశంతో మంచి సంబంధాలున్నాయి. ప్రజల మధ్య ఆరోగ్యకరమైన బంధం కొనసాగుతోంది. దీన్ని ఇలాగే ముం దుకుతీసుకెళ్లాలని భావిస్తున్నాం" అని జైశంకర్ పేర్కొ న్నారు.కాగా.. రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో అల్లర్లు సృష్టించింది. ప్రధాని పీఠానికి ఎసరు పెట్టింది. దీంతో షేక్‌హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఈనేప థ్యంలోనే ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ భారత్ సంబంధాలపై భారత విదేశాంగశాఖ ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY


# కామారెడ్డి జిల్లాలో చెరువులు, కుంటలు మాయం

- ప్రభుత్వభూములు,శిఖం భూముల్లో నిర్మాణాలు జోరు



**కామారెడ్డి, సెప్టెంబర్17 (జనంసాక్షి) :** హైడ్రాబాద్ లాంటి హైడ్రా సంస్థలను కామారెడ్డిలో ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ పెరుగుతున్నది.అలాంటి సంస్థలు ఏర్పాటు చేస్తేనే న్యాయం జరుగుతుందని ప్రజల్లో విశ్వాసం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత అధికారులదే అయిన ఎవరైన అడ్డుకుంటే రాజకీయ పలుకుబడితో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పోలీసులకు పిర్యాదు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికార యంత్రాంగం ఇందుకు బిన్నంగా వ్యవాహరిస్తుంది.కొన్ని శాఖల అధికారులు నిబంధనలు పాటించడం లేదు.గతంలో ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు.ఇటీవల కురిసిన బారీ వర్షాలకు జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో,గ్రామాల్లో వరుద నీరుతో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు.ప్రభుత్వం ఆస్తుల రక్షణకు హైడ్రా లాంటి అస్త్రాలను ప్రయోగిస్తునే రక్షణ ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ,ఎల్లారెడ్డి మున్సిపాలిటీల పరిధిలో వాణిజ్య ఇంటి నిర్మాణాలకు వేర్వేరుగా అనుమతులు జారీ చేస్తారు. నాణాలకు 3 మీటర్ల బయట నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలి. చెరువులు, కాల్వలకు బఫర్ జోన్ బయటే అనుమతులు జారీ చేయాలి. కానీ మున్సిపాలిటీల్లో చాలా చోట్ల చెరువులు,కుంటల్లో ఇండ్లు వెలిశాయి.నాలాలు కబ్జాకు గురయ్యాయి.అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.అక్రమ నిర్మాణాలు కూల్చివేయడంలో అధికారులు జంకుతున్నారు.రాజకీయ ఒత్తిళ్లు వస్తేనే నామామాత్రపు చర్యలు తీసుకుంటున్నారు.దీంతో చెరువులు, కుంటల మాయం అవుతున్నాయి.ప్రభుత్వ అసైన్డ్, శిఖం భూములు కూడా కనుమరుగు అవుతున్నాయి.ప్రభుత్వం శిఖం, చెరువులు, కుంటలకు సమీపంలో ఉన్న సర్వే నెంబర్లను చూపిస్తూ చెరువుల, కుంటల భూములను అక్రమిస్తూ లే అవుట్ పేర ప్లాట్లు తయారు చేసి అధిక ధరలకు రియాల్టర్లు అమ్ముకొని కోట్లు సంపాదించు కుంటున్నారు. దీనిని కొన్న సామాన్య ప్రజలు అవస్థల పాలువుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు పరిసర 15 కిలోమీటర్ల పరిధిలో ఇలాంటి అక్రమ లే అవుట్లు వందల సంఖ్యలో వెలిశాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి హైడ్రా లాంటి సంస్థలను ఏర్పాటు చేస్తేనే భవిష్యత్ తరాలకు మనుగడ ఉంటుందని పలువురు ఆశభావం వ్యక్తం చేశారు.జిల్లాలో మరికొంతమంది చెరువులను అక్రమించుకొని పంటలను సాగు చేస్తున్నారు.ఎక్కడైన చెరువులు,కుంటలు,కాల్వలకు సంబంధించిన భూములు ఎవరైన అక్రమించుకుంటే సంబంధిత వ్యక్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలి.సదరు వ్యక్తి నోటీసులు తీసుకొకుంటే ఆయన ఇంటికి అతికిస్తారు.ఆ తరువాత సమాధానం చెప్పడానికి 7 రోజుల గడువు ఇస్తారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాల్సి ఉంటుంది. తహాశీల్దార్‌లకు కూడా పిర్యాదు చేస్తారు.తరువాత సర్వేయర్ సమక్షంలో చెరువులు,కుంటల,కాల్వల కొలతలు తీస్తారు.అనంతరం అక్రమణనాలను స్వాధీనం చేసుకోవాలి.ఒకవేళ అక్రమదారుడు న్యాయస్థానానికి వెళ్తితే అధికారులు న్యాయస్తానంలో పోరాడి ఆస్తులను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.కానీ జిల్లాలో పలుచోట్ల ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లలో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నీటి కాల్వలలు,వరుద కాల్వల పక్కనే ఇంటి నిర్మాణాలు జరిగాయి. తహాశీల్దార్‌లు అక్రమణాలపై

స్పందించడం లేదు.రాజకీయ ఒత్తిడిలతో చర్యలు తీసుకోవాడనికి వెనుకంజ వేస్తున్నారు.అలాగే రోడ్లు, భవనాలు,పంచాయయితీ రాజ్ శాఖ అధికారుల పరిధిలోని రోడ్లను,భవనాలను పరిరక్షించాలి.ఎక్కడైన రోడ్డును ఎవరైన ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఈ రెండు శాఖల్లో సిబ్బంది తక్కువగా ఉండటంతో పర్యవేక్షణ తక్కువ అయింది.అర్‌అండ్‌బి,పంచాయతీరాజ్ శాఖల రోడ్లను అక్రమించి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత యన్‌హెచ్ రొడ్డును అక్రమించుకోని కొంతమంది పంటలు సాగు చేస్తున్నారు.కమర్షియల్ ఇంటి నిర్మాణాలు నిర్మించారు.అయిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

**గ్రామ పంచాయతీల్లో..**

గ్రామ పంచాయితీలలో అక్రమ నిర్మాణాలకు అధికారులు నోటీసులు జారీ చేయాలి.ఇక్కడ జీ ప్లస్ టు వరకే అనుమతులు ఉంటాయి.నలాలు,చెరువులు,కుంటల్లో నిర్మాణాలు ఉంటే సంబంధిత అధికారి ముందుగా నోటీసులు జారీ చేయాలి.నిబంధనలకు వ్యతిరేఖంగా నిర్మాణాలు ఉంటే అనుమతులు నిరాకరించాలి.అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ముందుగా నోటీసులు జారీ చేయాలి.యాజమాని స్పందించకుంటే పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి.కానీ పల్లెల్లో నాలాలు,చెరువులు,కాల్వలకు సమీపంలోనే ఇండ్లు నిర్మిస్తున్నారు.కొన్ని చోట్ల సెల్లార్‌లు కూడా నిర్మించుకుంటున్నారు.నిబంధనల ప్రకారం వాణిజ్యపరమైన నిర్మాణాలకు పంచాయితీ అనుమతులు ఇవ్వదు.కానీ చాలా గ్రామాల్లో నివాస ఇండ్ల పేరిట అనుమతులు తీసుకొని వాణిజ్య సముదాయాలను నిర్మిస్తున్నారు.కామారెడ్డి జిల్లాకు హైడ్రా లాంటి సంస్థ రావాలి.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా ప్రభుత్వ ఆస్తులను అక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.ఒక కామారెడ్డి మున్సిపాలిటీలోనే వందకు పైగా మున్సిపల్ స్థలాలను అక్రమంచి అక్రమ నిర్మాణాలు నిర్మించారు.రాజకీయ పలుకుబడితో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు అక్రమ నిర్మాణాలకు తెర లేవుపుతున్నారు.మున్సిపల్ కౌన్సిలర్లు తమ వార్డుల్లో గల ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జా చేస్తూ ఇంటి నిర్మాణాలు చేపట్టి వాణిజ్య సముదాయాలు నిర్మిస్తూ దర్జగా దందా కొనసాగిస్తున్నారు.రాజకీయ అండదండలతో బావితరాలకు వార్డుల్లో గుడి,బడికి కనీసం వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు కూడా స్థలాలు లేకుండా చేస్తున్నారు. లే అవుట్లు చేసినప్పుడు ప్రభుత్వానికి పదిశాతం భూమిని అందించాల్సి ఉంటుంది.కానీ కాగితాల మీదనే పదిశాతం భూమి ఉంటుంది.వాస్తవ పరిస్థితుల్లో 10 శాతం భూమి కేటాయించాల్సి ఉంటుంది.దీనిని కూడా రికార్డులో చూపిస్తూ వాస్తవ పరిస్థితుల్లో విరుద్దంగా అక్రమించుకుంటున్నారు.ఇలాంటి అక్రమాలను నివారించాలంటే కామారెడ్డి జిల్లాకు హైడ్రాలాంటి సంస్థ రావాల్సి అవసరం ఎంతైనా ఉంది.

## గణేష్ ఊరేగింపులో సీఐపై దాడి

- మద్యం మత్తులో రెచ్చిపోయిన ఆకతాయిలు
- ఖమ్మం వన్ టౌన్ పరిధిలో ఘటన

**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** వన్ టౌన్ సీఐ ఉదయ్ కుమార్ పై మద్యం మత్తులో యువకులు దాడి చేసిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం లోని పాత బస్టాండ్ సెంటర్ కమలా మెడికల్ షాప్ దగ్గర సోమవారం రాత్రి 11.30 గంటల సమయంలో కొంతమంది యువకులు గణేష్ విగ్రహం ఊరేగింపు సందర్భంగా బాగా మద్యం సేవించి సీఐ ఉదయ్ కుమార్ తో ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో సిఐ వాహనం ఇనుప షీట్ తెగిపడడంతో ఆయన కుడి చేతికి గాయమైంది. ఈ నేపథ్యంలో పోలీసుల విధులకు ఆటకు కలిగిస్తూ, వారిపై దాడి చేశారు. నిందితులు ఖమ్మం నగరానికి చెందిన దోన్వాన్ రవీంద్ర, తాజ్నోత్ భద్రం, దోన్వాన్ అరుణ్, దోన్వాన్ అశోక్, కొసరాజు సాయి స్వరూప్ ఉన్నారు. విందుతులపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం మత్తులో యువకులు సిఐని గాయపరచడం ఖమ్మం నగరంలో సంచలనంగా మారింది. పోలీసు విధుల్లో ఉన్న అధికారిని ఇలా దాడి చేసి, గాయపరచడం పోలీసు శాఖకే మాయని పచ్చగా మారింది. ఇలాంటి ఆకతాయిలపై పోలీసులు కఠినంగా వ్యవహరించకపోతే ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లా పోలీస్ బాస్ ఈ ఘటనపై దృష్టి సారించి నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బంది, ఖమ్మం నగర వాసులు కోరుతున్నారు.

## వినాయక నిమజ్జనంలో విషాదం

- చెరువులో పడి యువకుడి మృతి

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్17 (జనంసాక్షి) :** వినాయకుడి నిమజ్జనంలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాదకరస సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు గణెళిషుడిని చెరువులో నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో జారి పడి మృతి చెందాడు. ప్రవీణ్ మృతదేహం వెలికి తీసేందుకు చర్యలు ప్రారంభించారు.




## అస్తిత్వ పోరాటానికి ప్రతీక తెలంగాణ!

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అనేది ఒక భౌగోళిక స్వరూప మాత్రమే కాదు. ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయన్నారు. నాటి ప్రఖ్యాతి గాంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి మిలియన్ మార్చ్ వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు ప్రసిద్ధి గాంచాయన్నారు. తెలంగాణ ప్రజాపాలన" దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ పోలీస్ పరేడ్ మైదానం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన






**హైదరాబాద్, సెప్టెంబర్17 (జనంసాక్షి) :** బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణెళిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెళిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## పోక్సో కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి పోక్సో కేసులో ఐదు సంవత్సరాల జైలుశిక్ష, పన్నెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సేషన్ కోర్టు తీర్పునిచ్చింది. చింతలమానపల్లి ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దిందా గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన దుర్వ భాస్కర్ అనే వ్యక్తి బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అశ్లీలలను చూపించడంతో బాలిక భయపడి తల్లిదండ్రులకు తెలియజేయడంతో తేది:03.11.2020న బాలిక తల్లి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దుర్వ భాస్కర్ పైన ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఆసిఫాబాద్ జిల్లా సేషన్ కోర్టులో నిందితుని హాజరుపచి, పిపిజివిఎస్ ప్రసాద్ సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన ప్రధాన న్యాయమూర్తి నిందితుడు నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడుకి ఐదు సంవత్సరాల జైలు శిక్ష , పన్నెండు వేల రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, కౌటాల సిఐ ఎం రమేష్, ఎస్సై నరేష్, కోర్టు కాగజ్ నగర్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ మరియు కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు.

## ఖైరతాబాద్ మెట్రోకు ప్రయాణికుల తాకిడి

- గేట్లు మూసేసిన మెట్రో అధికారులు





**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం కనుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు వడి వడిగా గంగమ్మ ఒడికి చేరేందుకు వస్తున్నాయి. నగరం నలుమూలల నుంచి వినాయక విగ్రహాని హుస్సేన్ సాగర్ తీరానికి చేరుతుండటంతో ఆయా రూట్లలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులను, మెట్రో ట్రైన్‌ను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిసరాల్లో జనం తాకిడీ అధికంగా ఉంది. హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు తిరుగుప్రయాణంలో మెట్రో ట్రైన్‌ను ఆశ్రయిస్తున్నారు. అయితే, దీంతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో మెట్రో అధికారులు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లు మూసివేశారు. మొత్తంగా తెరిచి ఉంచకుండా.. 10 నిమిషాలకు ఒకసారి ఎంట్రీ వద్ద గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి పంపిస్తున్నారు. ఈ విధానంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బస్ సర్వీసులు కూడా ఫుల్ అవుతున్నాయి. బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.

# తెలంగాణ విమోచనమే ..విలీనం కానేకాదు!

- చరిత్రను కించపరచవద్దన్న బండి


**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** పరేడ్ గ్రేండ్స్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించామని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ రోజు విమోచన దినోత్సవమే పునరుద్ఘాటించారు. విమోచన దినోత్సవం జరపక పోవడం తెలంగాణ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. చరిత్రను తెరమరుగు చేసే ప్రసక్తే లేదన్నారు. మజ్లిస్ నేతలకు భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపరిపాలన దినోత్సవం జరుపుతోందని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలు చేస్తుందన్నారు. ఒవైసీ కుటుంబానికి రేవంత్ కూడా దాసోహం అయ్యారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన తర్వాతనే కదలిక వచ్చిందని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా.. భాజపా రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పార్టీ నేతలు నివాళులు అర్పించారు. అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది తర్వాత తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి లభించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ఏడాదిపాటు ప్రజలు ఎంతో నరకయాతన అనుభవించి, భరించారని తెలిపారు. ఆనాడు తెలంగాణ మహిళలపై నిజాం సంస్థానం చేసిన అకృత్యాలు అత్యంత ఘోరమైనవని ఆయన వాపోయారు. తరవాత నాటి భారతదేశ హోంమంత్రి పటేల్ సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలోను ప్రారంభిస్తే, 17వ తేదీన ప్రజలకు విముక్తి లభించిందని, దీన్నే తెలంగాణ విమోచన దినోత్సవంగా నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి ఎందరో మహానుభావులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వీరి అందరి త్యాగాల ఫలితమే నేడు ఈ తెలంగాణ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్స వాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిందని బండి సంజయ్ అన్నారు. ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగా ణలో ఇంత ఘోరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు. హైదరాబాద్‌ను పాకిస్థాన్‌లో కలపాలని నిజాం చూశారు.

# పేరుకపోయిన మండల పరిషత్ కాంప్లెక్స్ అద్దె బకాయిలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మండల పరిషత్ కార్యాలయాలకు ఆదాయాన్ని సమకూర్చే కాంప్లెక్స్ అద్దె బకాయిలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. లీజు అగ్రిమెంట్, బకాయిలపై సంబంధిత అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వేములవాడ అర్బన్, రూరల్ మండల పరిషత్ కార్యాలయాలకు ప్రధాన రహదారిని అనుకోని 15 దుకాణాల షెటర్లు ఉన్నాయి. వీటిని లీజు ప్రాతిపదికన అద్దెకు ఇస్తున్నారు.వీటి ద్వారా మండల పరిషత్ లకు ఆదాయం సమకురడం ద్వారా అభివృద్ధి పనులు ఇతరత్రా వాటికి నిధులు వినియోగించడానికి వీలుంటుంది.ప్రధాన రహదారి వెంబడి దుకాణాల సముదాయాలు ఉండడంతో వాటికి డిమాండ్ అధికంగా ఉంది. అయితే లీజు దక్కించుకున్న దుకాణ నిర్వాహకులు ప్రతినెల సక్రమంగా అద్దె చెల్లించాల్సి ఉంది. అయితే సముదాయములో బకాయిలు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయి.బకాయిలు పెరిగిపోతున్నప్పటికీ ఎంపిడివోలు మాత్రం వాటిపై దృష్టి సారించడం లేదు. గత ప్రభుత్వము నూతన మండల వ్యవస్థను ఏర్పాటు చేయడంతో 2019-20 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సీఈవో రెండు మండలాలకు షటర్లను పంపిణీ చేశారు. అర్బన్ మండలానికి ఆరు షట్టర్లు రాగా, రూరల్ మండలానికి 9 షెటర్లు కేటాయించారు. మండల పరిషత్ కార్యాలయాలకు సంబంధించిన షెటర్ల కిరాయిల అగ్రిమెంట్ ఎప్పటివరకు ఉందో తెలియని పరిస్థితి ఈ అధికారులలో నెలకొంది. వేములవాడ అర్బన్ మండల షట్టర్ల బకాయిలు ఏప్రిల్ 21 నుండి ఆగస్టు 24 వరకు ఆరు షెటర్ల బకాయిలు సుమారుగా 6 లక్షల పైచిలుకు ఉండడం, రూరల్ మండలానికి చెందిన 9 షటర్లకు సంబంధించిన బకాయిలు ఎన్ని వున్నాయి అర్థం కావడం లేదు.ఈ షెటర్లు కిరాయి తీసుకున్న లీజు దారుడు అగ్రిమెంట్ ఎప్పటి వరకు ఉంది దానిలో సంవత్సరానికి ఎంత పర్సంటేజ్ పెంచుతూ దుకాణదారినికి ఇస్తున్నారో కూడా అధికారులకు తెలియడం లేదు. ఇప్పటికైనా రెండు మండలాల ఎంపీడీవోలతో పాటు జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఈ 15 షటర్ల కిరాయి బకాయిలు వెంటనే చెల్లించే విధంగా చూడాల్సిన బాధ్యత సంబదింత శాఖ అధికారులపై ఎంతైనా ఉంది.బహిరంగ మార్కెట్లో అదే చెల్లింపులు అధికంగా ఉండడంతో నూతనంగా షట్టర్లను వేలం వేస్తే ఆదాయం పెరిగే అవకాశం ఉందని దీనిపైన అధికారులు దృష్టి సారించాలని ప్రజల కోరుతున్నారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే..




**మంచిర్యాల బ్యూరో, (జనం సాక్షి) :** 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చీకటి రోజు ఎంతో మంది విమోచన, విలీనము కాదని ముమ్మాటికి ఇది విద్రోహ మేనని వక్తలు అన్నారు. మంచిర్యాలలోని మార్క్స్ భవన్ లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న అధ్యక్షత వహించగా ముఖ్యవక్తులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.లాల్ కుమార్ హాజరై మాట్లాడారు. భూమి, బుక్తి ,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం నిజాం నవాబ్ రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వన పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని, ఈ పోరాటాల్లో దాదాపుగా 4 వేల మందికి పైగా ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి, 3,000 పైగా గ్రామాల గ్రామ స్వరాజ్యం స్థాపించారని గుర్తు చేశారు. నిజాం నవాబులు నాటి నెహ్రూ పటేల్ సైన్యం సైన్యం వద్ద మోకరిల్లి లోపాయికార ఒప్పందం చేసుకొని భారతదేశంలో విలీనం చేయడానికి రహస్య ఒప్పందం చేసుకొని పటేల్ సైన్యాన్ని మిలిటరీ బలగాలను తెలంగాణలో మోహరించి తెలంగాణ ప్రజలపై మహిళలపై దాడులు చేసి చాలామందిని చంపారని, వేలాదిమంది చంపిన దుర్ఘటన ఇది అందుకే మనం సెప్టెంబర్ 17ను ఇది నిజంగా ప్రజల చీకటి రోజు కనుక ఈ రోజుని మనం విద్రోహ దినముగా ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు మేకల రామన్న.పిఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం జ్యోతి, పిఓడబుల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ ,ఐఎఫ్టి యు నాయకులు రాజేశ్వర్ , భూత గడ్డ చిన్నయ్య ,డి. రాజన్న , అనిత అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆతిషి కో సబ్ పతా హై..!

**ఢిల్లీకి సీఎం కానున్న ఆతిషి మర్లేనా సింగ్ ( 43 ) కో సబ్ పతా హై!ఎస్ తాను సీఎం అయ్యాక తనని పని చేయనీయరు, ఉచిత విద్యుత్, మంచి నీరు, చదువు, ఆసుపత్రుల్లో వైద్యం లాంటి సౌకర్యం కు అంటంకం కలిగిస్తారు, కాని తాను ఎలాంటి ఇబ్బందులు ఢిల్లీ ప్రజలకు కలుగకుండా కృషి చేస్తానని ఆతిషి తనను తమ పార్టీ అధినేత కేజీరివాల్, శాసన సభ్యులు పార్టీ పక్ష నేతగా ( సీఎం గా ) ఎన్నుకున్న తరువాత మాట్లాడుతు పేర్కొన్నారు.**

ఆతిషి ఢిల్లీకి మూడవ మహిళా సీఎం అవుతారు, అంతకు ముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్‌లు సీఎంలుగా పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ వ్యవహారాల సభ్యురాలు గా, ఢిల్లీ ప్రభుత్వం లో విద్యా, పిడబ్ల్యూడి, సంస్కృతిక, పర్యాటక మంత్రిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. మాజీ డిప్యూటీ సీఎం మనిష్ సిసోడియా కు ప్రాథమిక విద్యా సలహాదారుగా పని కూడ చేసారు. కల్కాజి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు.

ఆతిషి విద్యావంతురాలు

1981జూన్ 8న ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు విజయ్ సింగ్, త్రిప్తా వాహి లకు ఆతిషి జన్మించారు. తల్లి దండ్రులు మార్లేనా అని పేరు పెట్టగా, 2018 లో పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఆతిషి గా పేరు మార్చుకున్నారు. ఢిల్లీ లోనే పుట్టి పెరిగిన ఆతిషి స్థానిక స్ప్రింగ్ డెల్స్ స్కూల్ లో హై స్కూల్ చదువులు పూర్తి చేసుకున్నది. 2001 లో సెయింట్ స్టీఫెన్స్ నుంచి కళాశాల లో చరిత్ర లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తర్వాత ఇంగ్లాండ్ వెళ్లి ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి చేవెనింగ్ స్కాలర్షిప్ పై చరిత్ర లో 2003 లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేయడం జరిగింది. 2005 లో ఆతిషి ఆక్స్ ఫర్డ్ లో ని మగ్దలేన్ కళాశాలకు రోడ్స్ స్కాలర్ గా వెళ్లారు!2015 లో మధ్యప్రదేశ్ లో ఖండ్వా జిల్లా లో జల్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నిరసనల సందర్భంగా, న్యాయ పోరాటాలలో అలోక్ అగర్వాల్ ప్రచారానికి నాయకత్వం వహించిన ఆప్ నాయకులు, కార్యకర్తలకు ఆతిషి మద్దతును ఇవ్వడం జరిగింది. 2020 ఎన్నికల తర్వాత ఆతిషి గోవా ఆప్ పార్టీ ఇంచార్జ్ గా పని చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తూర్పు ఢిల్లీ కి పార్టీ నుంచి లోకసభ ఇంచార్జ్ గా పని చేశారు.



తూర్పు ఢిల్లీ ఎంపీ గా పోటీ చేసి ఓడి పోయారు. 2020 లో ఢిల్లీ లో కల్కాజి ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలిచారు. మంత్రి ఆ తర్వాత ఇప్పుడు సీఎం అవుతున్నారు. ఆతిషి మహిళా లీడర్లలో చాలా స్ట్రాంగ్ లీడర్ గా పేరు ఉన్నది. విద్యావంతురాలు కావడమే కాకుండా విషయ పరిజ్ఞానం ఎక్కువ!ıııı ఆతిషి నిలబడ్డారు!ııııమంత్రులు, సీఎం కేజీరీ వాల్ అరెస్ట్ అనంతరం పరిణామాలను అమె ఎదురుకున్నారు. ఒక్క ఎమ్మెల్యే కూడ బయటకు వెళ్లకుండా పార్టీ ని,ప్రభుత్వం ను నిలబెట్టారు. మొత్తం పెద్ద నేతలు, చివరికి, ఎంపీ సంజయ్ సింగ్ లాంటి వాళ్ళు కూడ జైల్లో ఉన్నపుడు, అమె గట్టిగా నిలబడ్డారు. ఇదే సందర్భంగా అమె బీజేపీ,తమ ప్రభుత్వం ను కూల్చే ప్రయత్నం చేస్తున్నారని, తమ నాయకుడు కేజీరివాల్ ను దెబ్బ తీసే పని చేస్తున్నారని బహిరంగంగా మాట్లాడారు. నిజానికి అమె మాత్రమే కేజీరీ వాల్ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ లో ఢిల్లీ సీఎం పదవికి అర్హురాలు, విషయం కేజీరివాల్ కు, పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే లకు తెలుసు అందుకే ఆతిషి సీఎం అవుతున్నారు. కేజీరివాల్ ఇక పబ్లిక్ లోకి!ఇది జరగాల్సిందే! అదే జరిగింది! బీజేపీ కి ఈ వ్యూహం కొంత కొరకరాని కొయ్యలాంటిదే! ఆల్ ది బెస్ట్ ఆతిషి!నా ఈ రోజు' 17 సెప్టెంబర్ రాజకీయం 'శీర్షికన వ్యాసం వచ్చింది! అందులో ఆతిషి సీఎం అవుతారని రాసాను! అదే జరిగింది! ప్రిడిక్షన్ నిజమైంది!


**ఎండి. మునీర్,**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు, 9951865223**

# జైల్లో ఉమర్ ఖాలిద్‌కు 4 ఏండ్లు



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు**
**9951865223**

ఉమర్ ఖాలిద్‌కు జైల్లో నాలుగు ఏండ్లు పూర్తి అయ్యాయి. ఖాలిద్ ఢిల్లీ గొడవల కేసులో సెప్టెంబర్ 13, 2020, అర్ధరాత్రి, అంటే సెప్టెంబర్ 14 నుంచి జైల్లో ఉన్నాడు. ఈ కేసులో 2500 మందిని అరెస్ట్ చేసారు, 2000 మంది బెయిలు మీద విడుదల అయ్యారు.ఢిల్లీ గొడవల్లో 53 మంది ఊపిరి కోల్పోయారు. 2020 నవంబర్ లోనే ఢిల్లీ పోలీస్‌లు ఛార్జ్ షీట్ కూడ దాఖలు చేశారు.ఇంకా ట్రయల్స్ మొదలు కాలేదు.అయితే ఇంకా పూర్తి స్థాయిలో ఛార్జ్ షీట్ పేరిట సప్లమెంట్ ఛార్జ్ షీట్ల ను దాఖలు చేస్తూనే ఉన్నారు.విద్యార్థులు అయిన ఉమర్ ఖాలిద్‌తో పాటు మరో విద్యార్థి గుల్ఫిషా ఫాతిమా కు కూడ బెయిల్ రాలేదు, ఇంకా పలువురు జైల్లోనే ఉన్నారు. ఖాలిద్ బెయిల్ పిటిషన్ 65 సార్లు హైకోర్ట్ లో లిస్ట్ అయింది,నాలుగు సార్లు ఆర్గుమెంట్స్ జరిగాయి.కాని బెయిల్ రాలేదు. యుఎపిఎ కేసుల పరిస్థితి ఎలా ఉంటుందో తెలియంది కాదు. తేదీ మీద తేదీ వాయిదాల తేదీ పడుతూనే ఉన్నది, కాని ట్రయల్ మాత్రం నడవడం లేదు. జైల్లో ఉంటూ, ఉంటూ, అక్కడి జీవితం ను స్వీకరించే పరిస్థితి నిజానికి సగం అబద్ధమే అవుతుంది. మనల్ని మనం సముజాయించడం ద్వారా కొంత మనోధైర్యం వస్తుంది. మనల్ని అలాగే మానసికంగా బలోపేతం చేసే పని అంత సులువుకాదు. భీమా కోరేగావ్ కేసులో ప్రొఫెసర్ సాయిబాబా కు బెయిలు ఇవ్వకుండా జైల్లో




పెట్టి ఎంత ఇబ్బంది పెట్టారో చూసాము (ఇటీవల సాయిబాబా విడుదల అయ్యారు) వరవర రావ్ తదితరుల ఇబ్బందులు చూసాము. స్థాన్ స్వామి లాంటి వృద్ధ ప్రీస్ట్ జైల్లో ఉండగానే ఊపిరి విడిచాడు. నిజానికి ఆయనను జైల్లో వేధించి చంపారు అనవచ్చు, ఆయన చావుకు కేంద్రమే భాధ్యత వహించాలి. బెయిలు అనేది హక్కు!మద్యం కుంబకోణం కేసులో జైలు లో బెయిలు చాలా కాలం ఉన్న ఢిల్లీ మాజీ సీఎం మనిష్ సిసోడియా కు, ఆ తర్వాత ఎంపీ సంజయ్ సింగ్ కు, మొన్న ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ కు, తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు బెయిల్ ఇచ్చారు. వాళ్ళు విడుదల కూడ అయ్యారు. సిబిఐ ని ఈ సందర్భంగా సుప్రీం కోర్ట్ సర్కార్ కా తోతా ( చిలుక ) గా వ్యాఖ్యనించడం జరిగింది. కోర్ట్ ప్రక్రియ కొన్ని కేసులలో అంతుచిక్కకుండా ఉంటున్నది. హైకోర్ట్‌లు, సెషన్ కోర్ట్‌ల మీద సుప్రీం కోర్ట్ ఒక్కోసారి అసంతృప్తి వ్యక్తం చేసిన దాఖలాలు ఉన్నాయి. ఉమర్ ఖాలిద్ అయినా ఇంకా ఫాతిమా ఇతరులు ఎవరు అయినా జైల్లో ఇంత కాలం అసలు వారి కేసులో ఆరోపణలకు సంబంధించి ఎలాంటి జోక్యం ఉందో కూడ రుజువులు ఉన్నాయా లేదా తెలియదు, అలాంటి సందర్భాలలో ఇలా నాలుగేండ్లు గా జైల్లో పెట్టడం ఆందోళనకరం, అన్యాయం,ఇలా చాలామంది ఏండ్ల తరబడి బెయిల్ కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారు. అంతర్జాతీయ కుస్తీ బిడ్డల ను లైంగికంగా వేధించిన ఆరోపణలు ఉన్న, ఫోక్సో కేసు కూడ నమోదు అయిన మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కు జైలుకు వెళ్లకుండానే యాంటీస్పెటరీ బెయిలు వచ్చేస్తుంది. అక్రమంగా కేసులు పెట్టి జర్నలిస్టులను జైల్లో పెడుతారు!ప్రజల పక్షంలో నిలబడిన వారిని అరెస్ట్ చేస్తారు! ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిని దేశ ద్రోహులు అంటూ జైల్లో పెట్టేస్తారు! అసలు, న్యాయం, ధర్మం ఏమీ లేదా? ఉంటే ఒకే సిమిలర్ కేసులో ఒకరి బెయిలు, మరొకరికి బెయిలు! బెయిలు దొరకకుండా ఏండ్ల తరబడి జైళ్ళ లో మగ్గుతున్న వారి కుటుంబాలు ఆగం అవుతున్నాయి! వారికి బెయిలు ఇవ్వండి! లేదా కేసుల ట్రయిల్స్ అన్నా నడిపే ఏర్పాటు చేయండి! స్వేచ్ఛ గా జీవించే మానవుడి హక్కును జైల్లో పెట్టి హరించడం ను ఏమంటాం!


# సామాజిక మార్పు-మానవ పరస్పర చర్యలు సంబంధాలు

***సామాజిక మార్పు అనేది మానవ పరస్పర చర్యలు సంబంధాలు కాలక్రమేణా సాంస్కృతిక, సామాజిక సంస్థలను మార్చడం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాంఘిక మార్పు అనేది మనలో చాలా మంది పెద్దగా భావించే లేదా నిజంగా అర్థం చేసుకోలేని భావన. ఏ సమాజమూ అలాగే ఉండలేదు.***

మార్పు ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. మార్పును అనివార్యంగా అంగీకరిస్తాము సాంస్కృతిక, సామాజిక సంస్థలను మార్చే మానవ పరస్పర చర్యలు , సంబంధాలలో మార్పులు సామాజిక మార్పుగా సామాజిక శాస్త్రవేత్తలు నిర్వచించారు. ఈ మార్పులు కాలక్రమేణా జరుగుతాయి. తరచుగా సమాజానికి లోతైన , దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉంటాయి. కార్మికుల హక్కులు, పౌర హక్కులు, మహిళల హక్కులు మరియు హక్కులలో సామాజిక ఉద్యమాల ఫలితంగా ఇటువంటి మార్పులకు ప్రసిద్ధ ఉదాహరణలు కొన్ని మాత్రమే ఉన్నాయి. ఈ సామాజిక మార్పు ఉద్యమాల ఫలితంగా సంబంధాలు మారాయి, సంస్థలు మారాయి, సాంస్కృతిక ప్రమాణాలు మారాయి. అది చాలా తలతిప్పే విషయం. మీరు ఆలోచించలేదా? సామాజిక మార్పును ప్రభావితం చేసే మా సమిష్టి శక్తి నాకు ఆసక్తిని కలిగిస్తుంది , మీకు ఆసక్తిని కలిగిస్తుందని నేను ఆశిస్తున్నాను.సామాజిక మార్పు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి! మార్పు స్థిరంగా ఉంటుందని అంగీకరించినప్పటికీ, దాని నేపథ్యంలో మనం శక్తిహీనులమని అంగీకరించాల్సిన అవసరం లేదు. సామాజిక మార్పు దిశ గురించి మనం ఎంతవరకు శ్రద్ధ వహిస్తున్నామో, దానిని రూపొందించడానికి ప్రయత్నించవచ్చు

"ప్రపంచంలో మనం చూడాలనుకునే మార్పు"ని సృష్టించడానికి సహాయపడుతుంది. అసలు గాంధీ ఈ మాటలు చెప్పాడా లేదా అన్నది ముఖ్యం కాదు. ముఖ్యమైనది ఏమిటంటే, ఈ పదబంధం ప్రశ్నను వేస్తుంది, మనం ప్రపంచంలో ఎలాంటి మార్పును చూడాలనుకుంటున్నాము. మంచి లేదా సానుకూల సామాజిక మార్పు గురించి ఒక వ్యక్తి యొక్క అభిప్రాయం చెడు లేదా ప్రతికూల సామాజిక మార్పు గురించి మరొక వ్యక్తి ఆలోచన కావచ్చు.

2.సామాజిక మార్పుకు దోహదపడని ఏ అంశమైనా నిరర్థకం ఈ విషయాన్ని మానవ జీవితానికి అన్వయించుకున్నప్పుడు మనం చేసే ప్రతి పనిలో నవ్యత నాణ్యత తో పాటు సామాజిక చింతన అంతిమంగా సమసమాజ ఉన్నతికి దారి తీయగలిగిన పరిస్థితులు కనిపించాలి. మొక్కుబడి వ్యాపకాల వలన అనేకమంది తమ జీవితాలను కొనసాగిస్తూ లక్ష్యం, ఆదర్శం, ఆకాంక్షలు, ఆచరణ లేకుండా కాలం గడుపుతున్న తీరు ఆలోచిస్తే ఆందోళన కలగక మానదు. వృత్తులు ప్రవృత్తులు సమాంతరంగా కొనసాగవలసిందే వీటికి అదనంగా వీలైన మేరకు సమయాన్ని కేటాయించుకుని సామాజిక మార్పుకు దోహదపడే విధంగా మన కార్యక్రమాలను రూపొందించుకోవాల్సిన అవసరం ప్రతి వ్యక్తి పైన ఉన్నది. కొందరు స్తబ్దంగా, కొందరు మానసిక వికలాంగులుగా, మరికొందరు అచేతనంగా , ఇంకొందరు బాధ్యతారాహిత్యంతో పాటు సమాజం పట్ల వ్యతిరేక దృక్పథంతో ఉంటున్న కారణంగా ఈ వ్యవస్థ ఊహించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. తద్వారా సమాజం ఎదుగుదలకు అనేక ఆటంకాలు చోటు చేసుకుంటున్నాయి. శ్రమ చేసి ఉత్పత్తులు పెంచే వాళ్ళు సేవారంగంలో పనిచేసే వాళ్లు తమ ఆలోచనతో నూతన పరికల్పనలకు శ్రీకారం చుట్టే వాళ్ళతో పాటు అదనంగా శాస్త్ర సాంకేతిక సాంస్కృతిక సాహిత్య రంగాలను పరిపుష్టి చేయవలసిన బాధ్యత కూడా సమాజంలోని భిన్న వర్గాల పైన ఉన్నది. దీనికి అక్షరం ఆయుధమైతే ఆ ఆయుధంతో అన్వేషణ ప్రారంభించి ప్రాపంచిక దృక్పథంతో విషయ పరిజ్ఞానాన్ని విస్తృతంగా సంపాధించవలసిన అవసరం ఉంది. సాధించిన విజ్ఞానాన్ని రంగాల నిపుణులు తమకు నచ్చిన రీతిలో ఎన్నుకున్న అంశానికి అనుబంధంగా వినియోగించుకొని కొత్త అంశాలు సూత్రీకరణలు ప్రతిపాదనలకు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా భిన్న రంగాలను సామాజిక బాధ్యతతో పరిపుష్టి చేయడం వలన ఈ వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్నది.



పైన తెలియజేసిన కృషి అంతా ఒక పార్శ్వం మాత్రమే. ముఖ్యంగా సాహిత్య సామాజిక సాంస్కృతిక రంగాలలో కృషి చేస్తున్న వాళ్లు తమ అనుభవాలు పరిశీలనా పరిశోధన క్షేత్ర పర్యటనల ద్వారా సృష్టించిన సాహిత్యము పుస్తకాలు పత్రికలు వివిధ ప్రక్రియలలో నిక్షిప్తమైన సారాంశాన్ని సమాజంలోని చదువుకున్న భిన్న వర్గాలు నిరంతరము అధ్యయనం చేయడం ద్వారా పాఠకులుగా మహాపాటకులుగా ఎదిగి తాము కూడా రచయితలుగా మారినప్పుడు మాత్రమే ఈ వ్యవస్థ మరింత వేగంగా పురోగమించే ఆస్కారం ఉంటుంది. అక్షరాస్యత కలిగిన వాళ్లు మాత్రమే చదవడానికి అవకాశం ఉంటుంది కనుక ఆ చదువుకున్న వాళ్లు కూడా చదవడానికి సిద్ధపడ కపోవడం, బద్ధకము, నిర్లక్ష్యము, బాధ్యతారాహిత్యం వలన ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాహిత్యాన్ని చదువుతున్న వారి శాతం సుమారుగా 10% కూడా దాటడం లేదని భాషావేత్తలు సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ఒక్కసారి సమాజంలోని భిన్న వర్గాలు గమనించాలి .దీనిని సీరియస్‌గా తీసుకొని చదవడానికి ప్రయత్నం చేయాలి .రచయితలుగా రాసిన సాహిత్యాన్ని చదవడం ద్వారా ప్రజలు పాఠకులు వివిధ వర్గాల వాళ్ళు చైతన్యమై తమ అనుభవాలు జ్ఞాపకాలను సమాజంలో భిన్న పరిస్థితులలో క్షేత్రస్థాయిలో వ్యక్తం చేయడానికి చర్చల్లో పాల్గొనడానికి ఇతరులకు అందజేయడానికి అవకాశం ఉంటుంది. అందుకే "పత్రికొక్క టున్న పదివేల సైన్యంబు పత్రిక ఒక్కటున్న మిత్రకోటి పత్రిక లేకున్న ప్రజకు రక్ష లేదు నవయుగాల బాట నార్ల మాట" అని ప్రముఖ పత్రిక రచయిత నార్ల వెంకటేశ్వరరావు ఏనాడో చేసిన హెచ్చరిక మనందరినీ నిరంతరం తట్టి లేపవలసిన అవసరం ఎంతగానో ఉన్నది. వెసులుబాటు, అవకాశం, ఆదాయం అంతకుమించి సంపన్న వర్గాలకు చెందినటువంటి విద్యా వంతులే సాహిత్యాన్ని పుస్తకాలను అధ్యయనం చేయడానికి సిద్ధంగా లేకపోవడం నిర్లక్ష్యం వహించడం బాధ్యతా రాహిత్యమే .ఇది ఒక రకంగా జాతికి జరుగుతున్న ద్రోహం గా భావించవలసిన అవసరం ఉంటుంది. తల్లిదండ్రులు చదవడంతో పాటు తమ పిల్లలకు కూడా సాధారణ పరిజ్ఞానాన్ని అందించడానికి సాహిత్యానికి సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను చదివే అలవాటును పెంపొంది ంచడం ద్వారా పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్య అంశాలను కూడా నేర్పినట్లైతే తమ బావి జీవితములో సవాళ్లను అధిగ మించడానికి అవసరమైనటువంటి పరిజ్ఞానాన్ని ప్రతిభను పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. ఈ సంఘర్షణ తొలగేది ఎలా!

ఈ దేశంలో ఉత్పత్తి ఎంత ముఖ్యమో అంతే స్థాయిలో సేవా దృక్పథం తో పాటు సామాజిక చింతనతో సమ సమాజ నిర్మాణం వైపు వ్యవస్థ నెట్టుకు రావడానికి జరగవలసిన కృషి కూడా అంతే ముఖ్యం. ఆ విషయంలో సాహిత్యం అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో సాహిత్యాన్ని అధ్యయనం చేసే వాళ్లే కరువైనప్పుడు దాని రుచి భావితరాలకు తెలియ కపోతే భవిష్యత్తు అంధకారమే కదా! అధ్యయనము పరిశీలన నిరంతరము జరగాల్సిన సందర్భంలో విద్యావం తులు మేధో రంగాలలో పనిచేస్తున్న వాళ్లే చదవడానికి బద్దకించి దూరంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సందర్భంలో నేడు మన ముందున్న టువంటి వివిధ రూపాలలో ఉన్న పుస్తక పరిజ్ఞానాన్ని భవిష్యత్తుకు అందించడానికి అవకాశం ఉండదు కదా! ప్రస్తుత పాఠకులే రచయితలై భవిష్యత్తు తరాలకు తమ రచనలు అందించవలసిన బాధ్యతను కలిగి ఉండి చదవడానికి సిద్ధంగా లేక దాటవేసే దో రని అవలంబిం చడం క్షమించరాని నేరం. మరొకవైపు శ్రమజీవులు, కూలీలు, కార్మికులు, వలస జీవులు, రైతులు, ఆదివాసీలు మెజారిటీ ప్రజానీకం అక్షరాస్యతకు అంతో ఇంతో దూరమైనా... ఉత్ప త్తిలో మాత్రం భాగస్వాములై సేవా రంగాన్ని పరిపుష్టి చేయడంతో పాటు మనకు తిండి పెడుతున్న సందర్భాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేస్తున్న విషయాన్ని మనం మరవకూడదు .కానీ ఈ వర్గం వెసులుబాటు లేక చదువు రాక ప్రస్తుతం సాహిత్యాన్ని అధ్యయనం చేయలేకపోవడం జరుగుతున్న ఒక లోపం అయినప్పటికీ అర్హత ఉన్నటువంటి వాళ్ళు చదవకపో వడం అవకాశము లేని వర్గాలు చదువుకు దూరంగా ఉండడం రెండింటి కారణంగా సాహిత్య అధ్యయనం క్రమంగా మరుగున పడిపోయే ప్రమాదం ఉన్నది .ఇది భవిష్యత్తులో ఒక వర్గ సంఘర్షణకు సంక్లిష్టతకు భవిష్యత్తు ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితులను అధిగమించాలంటే ప్రస్తుతం పాఠశాల కళాశాల విశ్వవిద్యాలయ స్థాయిలో ఉన్న విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సాధారణ పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను విధిగా అధ్యయనం చేయించడం ముమ్మరం చేయాలి. అదే సందర్భంలో గ్రామ గ్రామాన వీధి వీధిలో గ్రంథాలయాలను ప్రారంభించడం ద్వారా యువత వృద్ధులు మధ్య వయస్సులో ఉన్న వారందరికీ కూడా పుస్తకాల పఠనాన్ని తప్పనిసరి చేసే విధంగా ప్రభుత్వ కార్యాచరణ ఉన్నప్పుడు ముమ్మరమైన అధ్యయనం సాధ్యమవుతుంది .తద్వారా ఎక్కడికక్కడ చర్చలు సంప్రదింపులు సమాలోచనలు సమీక్షలు అనుభవాలను పంచుకోవడం వంటి తాత్విక కార్యక్రమాల వలన పుస్తకా లలో నిక్షిప్తమై ఉన్న సాహిత్యమంతా సమాజము నిండా విస్తరి ల్లుతుంది. తద్వారా సమాజం అభివృద్ధి దిశగా వర్ధిల్లుతుంది. ఈ రకమైన లోటు భర్తీ చేసే క్రమంలో సాహిత్య అధ్యయనాన్ని కనీసం 75 శాతానికి పెంపొందించడం ద్వారా వీధి వీధినా వాడ వాడలా రక రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచే బృహత్ కార్యక్రమానికి ప్రభుత్వం సామాజిక సంస్థలు గ్రంథాలయ సంస్థ విద్యావంతులు కృషి చల్పడం ద్వారా పాఠకుల నోళ్ళల్లో సాహిత్యం నిరంతరం నానుతూ ఉండాలి. అప్పుడు కొత్త పలుకు ఉద్భవిస్తుంది. ఆ పలుకు మార్పుకు దోహదపడుతుంది. అంధ విశ్వాసాలు అనాగరికత అస్పృశ్యత మూఢాచారాల నుండి ఈ సమాజాన్ని నిత్య నూతనమైన చైతన్యం వైపుగా తీసుకువెళ్ళ వచ్చు. సూర్యోదయంతో వెలుతురులోకి విశ్వం ప్రవేశించి నట్టు సాహిత్య అధ్యయనం ముమ్మరం చేయడం ద్వారా మరో ప్రపంచం లోకి అడుగు పెట్టే అవకాశం తో పాటు పీడన, వంచన, దోపిడీ, వివక్షత, అసమానతలు, అంతరాలను చైతన్యవంతంగా ఎదుర్కోవడానికి ఆస్కారం ఉంటుంది.

**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

## జయహో తెలంగాణ

భూమి కోసం , భుక్తి కోసం
బానిసత్వ విముక్తి కోసం
సకల జనం సంఘటితమై
సాయుధ పోరెత్తిన సందర్భం
ఊరువాడలు ఉద్యమించి
నిజాం నిరంకుశ పాలనకు
నిప్పులు పెట్టిన దీర ఘట్టం
పిల్లలు పెద్దలు దండుగట్టి
రాక్షస రజాకర్ గుండాల్ని
తన్ని తరిమిన సమయం
బాంచెన్ దొర! అన్న గళాలే
బందూకెత్తి గర్జించిన వైనం
వీర యోధుల సమరత్వం
త్యాగదనుల అమరత్వం
హైదరాబాదు సంస్థానము
విముక్తి సాధించిన చరితం
ఇది విలీనమై విద్రోహమో
విమోచనమో ఎద్దైతేనేమి!
ఈ చారిత్రక దినమును
సంబురంగా నిర్వహిద్దాం
వీర తెలంగాణ జెండాను
ఆకాశం నిండా ఎగరేద్దాం
గుండె గొంతుకలు ఎత్తి
ఉత్సవ గీతి ఆలపిద్దాం
అమర వీరుల స్మరిద్దాం
త్యాగ చరితుల కీర్తిద్దాం
తెలంగాణ సమున్నతికై
అందరం అంకితమౌదాం
జయహో వీర తెలంగాణా
విజయహో ధీర తెలంగాణ

**కోడిగూటి తిరుపతి**
**9573929493**

## ఎగరాలి తెలంగాణ జెండా..


ఎగరాలి ఎగరాలి తెలంగాణ జెండా
నిలువాలి నిలువాలి ఈ జెండా
తరతరాలకే కొండంత అండ
మోగాలి మోగాలి అభివృద్ధి నాదం
జయహో తెలంగాణ నినాదం
పొందాలి పొందాలి ఐక్యతతో విజయాలు
ఎగరాలి ఎగరాలి విద్యాబుద్ధుల జెండా
అవి నీతికి తావు లేని జెండా
రైతు రాజ్యపు జెండా
పాడిపంటల జెండా
మన తెలంగాణ జెండా
బలిదానాలతో సాధించిన
స్వరాష్ట్రమే తెలంగాణ
కులమతాలు కలిసిన
రసవత్తరపు జెండా
మన తెలంగాణ జెండా
విజయకీర్తనల జెండా
హక్కుల పోరాటాల జెండా
ప్రతిచోట ఇంకా మ్రోగాలి
తెలంగాణ అఖండ ఖ్యాతి
జయహో జయ జయహో తెలంగాణ
ఆకలి చావుల లేని జెండా
అన్నపూర్ణగా పేరుగాంచిన జెండా

**ఎస్‌కే జానిమియా**
**9866201842**

# ఆర్థిక పతనంలో పాలస్తీనా

ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి (యుయన్ సిటిఎడి) నివేదిక వివరించింది. ఆర్థిక పతనం, పేదరికం, నిరుద్యోగం, ఆర్థికఒత్తిడి, అంతర్జాతీయ జోక్యాల గురించి తెలిపింది.

గాజాలో ఆర్థిక పతనం: 7 అక్టోబర్ 2023 హమాస్ దాడుల అనంతరం గాజాలో ఇజ్రాయెల్ సైనికచర్య చేపట్టింది. గతంలో జరిగిన అన్ని సైనిక ఘర్షణల ప్రభావాల కంటే ఈ ఆర్థిక విధ్వంసం అధిగమించింది. గాజా ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన క్షీణతను చవిచూస్తోంది. 2024 ప్రారంభంలో గాజా వ్యవసాయ రంగం 80% నుండి 96% వరకు క్షీణించింది. నీటిపారుదల వ్యవస్థలు, పశు సంపద, పంట పొలాలు, తోటలు, వ్యవసాయ యంత్రాలు, ఆహారనిల్వ సౌకర్యాలతో సహా ఈ ప్రాంత ఆహార ఉత్పత్తి సామర్థ్యాన్ని కుంగదీసింది. ఇప్పటికే ఉన్న అధికస్థాయి ఆహార అభద్రతను ఇది మరింత దిగజార్చింది. ఈ విధ్వంసం ప్రైవేట్ రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసింది. గాజా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన 82% వ్యాపారాలు దెబ్బతిన్నాయి. తగ్గిన జిడిపి: 2023 మొదటి త్రైమాసికంలో 695.9 గా ఉన్న జిడిపి 2024 వచ్చేసరికి 92.2 కి పడిపోయింది. చివరి త్రైమాసికంలో జిడిపి 81% క్షీణించింది. సంవత్సరం మొత్తానికి 22% జిడిపి తగ్గింది. 2024 మధ్య నాటికి గాజా ఆర్థిక వ్యవస్థ 2022 స్థాయిలో ఆరవ వంతు కంటే తక్కువకు తగ్గిపోయింది. విధ్వంసం వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం వరకు విస్తరించింది. వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్ తన ఆక్రమిత ప్రాంతాలను విస్తరించింది. భూకబ్జాలు, పాలస్తీనా నిర్మాణాల కూల్చివేత, స్థిరనివాసులపై హింస పెరగడం వంటి అంశాలను ఈ నివేదిక నొక్కిచెప్పింది.



తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80% వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేసాయి. 2023 మొదటి మూడు త్రైమాసికాలలో వెస్ట్ బ్యాంక్ జిడిపిలో 4% వృద్ధి నమోదు చేయగా, నాల్గవ త్రైమాసికం వచ్చేసరికి 19% తగ్గి మొత్తం వార్షిక జిడిపి 1.9% క్షీణించింది. పెరిగిన పేదరికం నిరుద్యోగం: పేదరికం, నిరుద్యోగం గాజా,వెస్ట్ బ్యాంక్‌ను తాకింది. ఈ సంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది. పాలస్తీనా కుటుంబాల ఆర్థికస్థితి తీవ్రంగా దెబ్బతీసింది. సామాజిక కష్టాలను మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2024 నాటికి గాజాలో సుమారు 2,01,000 ఉద్యోగాలు పోయాయి. నిరుద్యోగిత రేటు 12.9% నుండి 32%కి పెరిగింది. ఈ ఉద్యోగ నష్టాల ఫలితంగా రోజువారీ కార్మిక ఆదాయ నష్టం 25.5 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. 2022 నాటికి పాలస్తీనియన్ జనాభాలో 1.84 మిలియన్ల మంది ఆహార అభద్రతలో ఉన్నారు. అక్టోబర్ 2023కి ముందుగాజా జనాభాలో 80% మంది అంతర్జాతీయ సహాయంపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం పేదరికం గాజా మొత్తం జనాభాను ప్రభావితం చేస్తుంది. పేదరికం వెస్ట్ బ్యాంక్‌లో వేగంగా పెరుగుతోంది. వెస్ట్ బ్యాంక్‌లో 3,06,000 ఉద్యోగాలు కోల్పోయాయి. వెస్ట్ బ్యాంక్‌లో 2023లో 14%గా ఉన్న నిరుద్యోగం 2024 నాటికి 35.1% కి పెరిగింది. పాలస్తీనా ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం నెమ్మదించిన జిడిపి కారణంగా క్షీణించింది. 2023లో అంతర్జాతీయ దాతల మద్దతు జిడిపిలో కేవలం 2%కి సమానమైన 358 మిలియన్ల డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ మొత్తం 2023లో పాలస్తీనా జిడిపిలో 8.1%కి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గణనీయమైన బడ్జెట్ లోటుకు దారితీసింది. ఈ ఆర్థిక సవాళ్లు ఉద్యోగుల జీతాలు, ఆరోగ్య సంరక్షణ , విద్య వంటి కీలకమైన ప్రజా సేవలను నిర్వహించడానికి ఆటంకం కలిగించాయి. ఈ పరిస్థితి అప్పుల పెరుగుదలకు కారణమైంది. పేదలకు సామాజిక ఆర్థికబదిలీలు తగ్గాయి. నవంబర్ 2021 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పాక్షిక జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. అంతర్జాతీయ జోక్యం అవసరం: ఆర్థిక పతనాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని పరిష్కరించడానికి, శాశ్వత శాంతి అభివృద్ధికి పునాది వేయడానికి అంతర్జాతీయ సమాజ జోక్యం అవసరం. ఆక్రమిత పాలస్తీనా భూభాగం కోసం సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ సహాయం మద్దతును పెంచడం, నిలిపివేసిన ఆదాయాల విడుదల, గాజాపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి తక్షణ చర్యలు అవసరం.



**జనక మోహన రావు దుంగ**
**ఫోన్ : 8247045230**

# రాచరిక పాలనకు చమర గీతం





- తెలంగాణలో 905 కోట్ల రుణమాఫీ...
- విద్య అభివృద్ధికి తెలంగాణ విద్య మిషన్
- 48 గంటల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు
- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో ఈరోజు జరిగిన వేడుకలలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు . వీరితోపాటు తాండూరు, చేవెళ్ళ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను సభాపతి ప్రసాద్ అతిధులతో కలిసి వీక్షించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం17 సెప్టెంబర్ 2024 న వికారాబాద్ జిల్లా లో జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరిక వ్యవస్థనుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికి అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులందరికీ నివాళులు అర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు. తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమై నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హాజరైన ప్రజాప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు,,ఉద్యమకారులు,కళాకారులు, కార్మిక, కర్షక,విద్యార్థినీ, విద్యార్థులకు,జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, డా.బి.ఆర్. అంబేద్కర్ వంటి జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేశారని అన్నారు. ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయి. కానీ జునాఘడ్, కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాలేదు. అప్పటిలో తెలంగాణ మొత్తం ప్రాంతం మహారాష్ట్ర, కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలు హైదరాబాద్ సంస్థానంగా నిజాం పరిపాలన సాగిందాని అన్నారు. హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం ఆగష్టు 15న స్వాత్రంత్ర్యం పొందలేదు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యసంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుంది అని నైజాం రాజు ప్రకటించారు. కానీ సంస్థానంలో భూస్వాములు, జమీందారులు,జాగీర్ దార్లు, దేశ్ ముఖ్ లు,ప్రజలను నానా రకాలుగా వేధించారు. రైతులు కౌలు కింద చేతికి అందిన పంటలో అగ్రభాగం పెత్తందారులకు చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత,వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగింది. మరోవైపు ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ సాగిందన్నారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసినారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రజలపై రజాకార్ల, భూస్వాముల దాడులు పెరిగిన నేపథ్యంలో భారత దేశం లో కలవాలని తెలంగాణ ప్రజల కోరిక మేరకు అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరియు హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయభారం పంపారని తెలియ చేశారు. తమ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగిందని గుర్తు చేశారు . దీనినే ఆపరేషన్ పోలో అని పిలిచారు. ఓవైపు సాయుధ పోరాటం, మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమీ లేక అప్పటి నిజాం 1948 సెప్టెంబర్ 17 న భారత యూనియన్ లో చేరుతానని ప్రకటించారు. నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రము ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజాపాలనకు అంకురార్పణ చేసి డిసెంబర్ 28, 2023 నుండి జనవరి 6, 2024 వరకు ప్రభుత్వ హామీల అమలుకు జిల్లాలోనిఅన్ని గ్రామాలలో, వార్డులలో సభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల నుండి 2 లక్షల 84 వేల ధరఖాస్తులుస్వీకరించబడ్డాయి. వచ్చిన ధరఖాస్తులన్నింటిని పరిశీలించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి అందజేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం మార్చి 5వ తేది నుండి ప్రతి మండల కేంద్రం లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రారంబించాము. ఈ సేవా కేంద్రాలలో రేషన్ కార్డులు, అధార్, గ్యాస్ సిలిండర్, ఎల్.పి.జి ఐడి, విద్యుత్ వినియోగ నెంబర్ లాంటి వాటికి సవరింపులు చేసుకునే వెసులుబాటు కల్పించాము. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోవుచున్నాము. ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకంగా పనిచేయడానికి తగిన చర్యలనుతెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది. అందులో భాగంగానే నియామక ప్రణాళిక క్యాలెండర్ ను ప్రకటించడం జరిగింది. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషిచేస్తున్న పోలీసు యంత్రాంగానికి,వైద్యులకు,పారిశుద్ధ్య కార్మికులకు, జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు మీ అందరి సహకారాన్ని కోరుతూ..మరొక్కసారి జిల్లా ప్రజలందరికి మరొకసారి తెలంగాణా ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పార్కుల అభివృద్దే ప్రధాన లక్ష్యం..!

### కౌన్సిలర్‌లతో కలిసి పనులకు శంకుస్థాపన
### మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్

**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

పార్కుల అభివృద్దే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 6వ వార్డు, 11వ వార్డులలోని పార్కులలో అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయా వార్డుల కౌన్సిలర్లు బోయరవి, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ పట్టణ సుందకరీణతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడంలో పార్కులు ప్రాధాన్యం వహిస్తాయన్నారు. అధ్వాన్నంగా మారిన పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్కులను అభివృద్ధి పరచడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల నర్సింలు, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, విజయాదేవి, సోమశేఖర్, నాయకులు బోయ రాజు, బంటు మల్లప్ప, యూత్ కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ అధ్యక్షులు కావలి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్, ఆయా వార్డుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా అభివృద్ధికి రూ.10 లక్షలు

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

ఈద్గా అభివృద్ధికి రూ.10 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను ముస్లిం మత పెద్దలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని చెన్గేస్ పూర్ రోడ్ పరిధిలోని ఈద్గా అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం రూ.10 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో ముస్లిం సోదరులు ఈద్గా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ముస్లిం సోదరుల కోరిక మేరకు 10 లక్షల విలువ గల ప్రొసిడింగ్ కాపీలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులున్నారు.

## పార్టీలు మారే మీరా? ప్రశ్నించేది

### కూన శ్రీశైలం గౌడ్ పై ధ్వజమెత్తిన కార్పొరేటర్లు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను అవమానించే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు, మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యే అయిన కెపి వివేకానంద ను విమర్శించే స్తాయి శ్రీశైలం గౌడ్‌కు లేదన్నారు. వైసిపి టు బిజెపి టు కాంగ్రెస్ అంటూ వివిధ పార్టీల లో ఫిరాయింపులు చేసిన వ్యక్తికి ఫిరాయింపుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజా క్షేత్రంలో నిత్యం నిలబడే కేపీ వివేకానంద నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను చేశాడన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కేయం గౌరీష్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు సంపతి మాధవరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, షౌకత్, నదీమ్ రాయి, సతీష్, ఇస్మాయిల్, మూసాఖాన్, మెట్ల శ్రీను, యేసు, బలరాం, బాల మల్లేష్, కాలే గణేష్, జునైద్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై కేసు కొట్టేసిన తాండూర్ కోర్టు

- 7సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిరిగిన ఉద్యమకారులు
- ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యమకారులని గుర్తించి న్యాయం చేయాలి

**తాండూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

గడిచిన 2017లో తెలంగాణ ఉద్యమ కారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అయూబ్ ఖాన్ ఆత్మహతి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో తోటి ఉద్యమకారుడు అమరుడవ్వడంతో తెలంగాణ ఉద్యమకారులు వెంకటేష్ చారి, భాను ప్రసాద్, ఫెరోజ్ ఖాన్, ఆరిఫ్, సాదిక్‌లు అయూబ్ ఖాన్ కుటుంబానికి న్యాయం జరగాలని, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చే వరకు ఊరుకో మని పెద్ద ఎత్తున ధర్నా, రస్తారోకో చేపట్టారు. దాంతో నాటి ప్రభుత్వం మరియు మాజీ మంత్రి మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు. ఆ సమయంలో నమోదైన కేసులో ఉద్యమ కారులు 7సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిరిగి మంగళవారం నాడు కేసు కొట్టివేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్ని కేసులు అయినా



తోటి ఉద్యమ కారుడి గురించి ఎన్ని సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరిగినా బాధ లేదన్నారు. కానీ గత ప్రభుత్వంలో ఉద్యమకారులకి న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అయినా ఉద్యమకారులని గుర్తించి వారి కుటుంబాలకి ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక కోటా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ కుటుంబ సభ్యులు ఉద్యమకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి వారికి సన్మానించారు. అనంతరం ఉద్యమ కారులు ఈ కేసును 7సంవత్సరాలుగా వాదించిన ప్రముఖ న్యాయవాది గోపాల్ ని మరియు వారి జూనియర్ న్యాయవాదులు వాణిశ్రీ, కలాం, ఫయాజ్ సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఖిల్లా గల్లీ రోడ్లు అస్తవ్యస్తం..!

### కంకర రాళ్లతో దర్శనిమిస్తున్న సీసీ రోడ్లు
### ప్రభుత్వ నిధులు రాళ్ల పాలు

**ఖిల్లా గణపురం సెప్టంబర్, 17 (జనంసాక్షి)**

ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని పలు కాలనీలలో వేసిన సీసీ రోడ్లు అస్తవ్యాస్తంగా మారినవి నాణ్యత పాటించకుండా తూ..తూ మంత్రాంగా వేసిన రోడ్లు కంకర రాళ్లతో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ దానం రాళ్లపాలు చేశారని ఆయా కాలానిలల ప్రజలు వాపోతున్నారు. వివరాలకు వెళితే సుమారు అరు మాసాలు క్రితం మండల కేంద్రంలోని పలు కాలనీలకు సీసీ రోడ్లనిమిత్తం ఎన్ఆర్ఐ ఈజీఎస్ ఫండ్స్ 35 లక్షలతో మంజూరు కాగా ఆయా కాలనీలలో అనగ కుమ్మరి వీధి మజీద్ లైన్ ,బందారు కాలని, ఎస్‌సి కాలని భారత్ నగర్



విధిలలో సీసీ రోడ్లు వేశారు నాణ్యత ఎక్కడ పాటించకుండా మా మా అనిపించడంతో రోడ్లనుంచి కంకర రాళ్లు తెలడం గుంతలు పడటం కొన్ని మోరీల పై కప్పు పగలటం జరిగాయి. కాలనివాసులు సీసీ రోడ్ల తెలిన రాళ్ళపై నడవటం ఇబ్బందిగా మారటం కాలని వాసులు వాహన దారులు అస్సహనం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్ల క్వాలిటీగా ఉందో లేదో పరిశించే అధికారులు చూసి చూడనట్టు ఉండటంతో రోడ్లుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. గ్రామ ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు రోడ్లని పరిశీలించి సీసీ రోడ్లను బాగు చెయ్యలి ఇలాంటివి పునరవృతం కాకుండా చూడాలని ప్రభుత్వ నిధులు వృధా కాకుండా చూడాలని ఆయా కాలనిల వాసులు గ్రామస్థులు కోరుతున్నారు.

### ఏఈ రమేష్ నాయుడు వివరణ

సీసీ రోడ్లను పరిశించి పూర్తిస్తాయి మారమత్తులు చేసేలా చర్యలు తీసుకుంటామని, మెటీరియల్ నాణ్యత లోపం కూడా ఉన్నది దీని వల్ల, సీసీ రోడ్ల పగుళ్ళకు కారణమై ఉండొచ్చు అన్నారు.

## ప్రాణం మింగిన ధరణి..!

- చిన్న తప్పు....తెచ్చిన మృత్యువు
- కన్న కొడుకు చేతిలో తండ్రి హతం
- భూమి కోసం ఇంతటి అఘాయిత్యం

**ఝరాసంగం, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

ధరణి ఒకరి ప్రాణాన్ని బలిగింది. చిన్న తప్పు..ఒక ప్రాణం పోవడానికి కారణమైంది. అధికారుల తప్పిదామా... లేక సిబ్బంది వైఫల్యామా తెలియదు కానీ కన్నతండ్రిని కొడుకు హత్య చేసేలా మార్చేసింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..ఆస్తుల కోసం మానవత్వాలను మరిచి కన్న తండ్రి అని కూడా చూడకుండా అత్యగావించబడిన ఉదాంతం సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నరేష్ కథనం ప్రకారం బర్దిపూర్ గ్రామానికి చెందిన మారుతి (75) అని వ్యక్తికి కుప్ప నగర్ గ్రామ శివారులోని 137 సర్వే నంబర్లు 35 గుంటల భూమి ఉంది. అయితే మృతునికి నలుగురు కుమారులు ,ఒక కుమార్తెలు ఉన్నారు. రెండో కుమారుడైన శ్రీనివాస్ గత మూడు నెలల నుంచి తన పేరు పై భూమిని చేయించాలని తండ్రిని భయభ్రాంతులకు గురిచేడమే కాకుండా అతని పై ఒత్తిడిని తీసుకవచ్చాడు. ప్రతిరోజు మాదిరిగా సోమవారం రాత్రి వ్యవసాయ పొలానికి వెళ్లి నిద్రిస్తున్నాడు. ఇదే అదునుగా



చూసిన శ్రీనివాస్ తండ్రిని బండరాయితో బలంగా ముఖంపై మోది హతమర్చాడు. మృతుడు పెద్ద కుమారుడు నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

## త్యాగాల ఫలితమే తెలంగాణ



- తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి
- మెదక్ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

త్యాగాల ఫలితమే తెలంగాణ..తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి అని రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. మెదక్‌లో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ లతో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరించారు.

## ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి

### బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి

**చేర్యాల సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**

చేర్యాల మండలం చుంచనకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వడ్లకొండ వెంకటేష్ మంగళవారం బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి సమక్షంలో జనగామ జిల్లా కార్యాలయంలో పార్టీలో చేరగా ఆయకు దశమంత రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. యుగపురుషుడైన భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ



జనతా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమారెడ్డి, జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు కుర్రారపు బాలనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తప్పనిసరిగా పరిసరాల శుభ్రత పాటించాలి

**కల్హేర్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

కల్హేర్ మండల కేంద్రంలో పరిసరాల శుభ్రత పాటించాలని కల్హేర్ తహసిల్దార్ శివ శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ బాబు సూచించారు. మంగళవారం కల్హేర్ మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన వైపు ప్రభుత్వం అడుగులు

- రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన దిశగా
- ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు పరుగులు
- ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ






**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై టిజిఐఐసీ చైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా ఎస్పీ రూపేష్‌లతో కలిసి కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మాట్లాడారు. త్యాగాల ఫలితమే తెలంగాణ అని, ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందంటూ తప్పుడు ప్రచారం..!

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందంటూ రాష్ట్రాన్ని దివాళా తీసేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించిందంటూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మెదక్ జిల్లా కేంద్రం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి రాష్ట్రానికి మేలు చేస్తున్నాడా కీడు చేస్తున్నాడా అనేది అర్థం కావడం లేదన్నారు. బాధ్యతాయుత, రాజ్యాంగ పదవిలో ఉండి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పని చేయాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ఫణుతున్నాడని అవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి చిల్లర మల్లర రాజకీయ మాటలు పనిచేయవని అన్నారు. రాష్ట్ర అబద్దాల పునాదుల పై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం 16 వ ఆర్థిక సంఘం ముందు మళ్ళీ అవే అబద్ధాలను వల్లే వేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. పబ్లిక్ మీటింగ్, ప్రచార సభల్లో, 16 వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజా పాలన దినోత్సవం వేదిక కూడా అబద్ధాలు మాట్లాడాడని అన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధనం పెట్టుబడి సంక్షేమం కొరకు చేసిన అప్పు 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ సాక్షిగా చెప్పమని తెలిపారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి ఎన్ని ఆస్తులు సృష్టించమో, ఎంత సంపద సృష్టించామో లెక్కాలతో సహా చెప్పమని అన్నారు. అయినా 6.85 లక్షల కోట్లు అప్పు అంటూ, దివాళా తీసిందని రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందంటూ ప్రచారం చేయడం సీఎం గా తగునా, ఇది పాపం కదా అని నిలదీశారు. తొమ్మిదేళ్ళ పాలనలో దేశంలోనే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో రాష్ట్రం నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. స్థూల ఉత్పత్తిలో రాష్ట్రం 160 శాతం బీఆర్ఎస్ పాలనలో పెరిగిందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసి బావి తరాలకు శిక్ష వేస్తారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు ఏం పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ చైర్మన్ బట్టి జగపతి తదితరులు పాల్గొన్నారు.




# చెత్తరహిత మున్సిపాలిటీగా తయారు చేయడమే లక్ష్యం

**తూప్రాన్ సెప్టెంబర్ 17(జనం సాక్షి):**

పరిసరాల పరిశుభ్రత చెత్తరాహిత భారతదేశాన్ని తయారు చేయడమే లక్ష్యంగా తూప్రాన్ మున్సిపాలిటీ పనిచేస్తుందని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ తెలిపారు తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు గౌరవ తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మా%తీ%మిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయిజ్ఉద్దీన్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు స్వచ్ఛతపై అందరూ ప్రమాణ స్వీకారం చేశారు మహాత్మా గాంధీ కలలు కన్నా పరిసరాల పరిశుభ్రత అలాగే చెత్త రహిత భారతదేశాన్ని తయారు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, కుమ్మరి రఘుపతి, చింత రవీందర్ రెడ్డి, జిన్న భగవాన్ రెడ్డి, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, అజార్ షారుక్, పుర ప్రముఖులు విద్యార్థులు, ప్రజలు కార్యాలయ పాల్గొన్నారు.

# విశ్వకర్మ హస్త కళాకారులు వాస్తు శిల్పులు

## మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**

విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగ అని మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలలో మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, సంబంధిత కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతి ఉద్దేశించి మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడు. దివ్య వడ్రంగి అని కూడా పిలువబడ్డాడు. అని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ..హిందూ సంప్రదాయం ప్రకారం, విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజనీర్ అని పిలుస్తారు. విశ్వకర్మకు పుట్టినరోజున విశ్వకర్మ జయంతిగా పిలువబడుతోంది. ప్రపంచానికి అసలైన సృష్టికర్తగా పిలువబడుతున్న విశ్వకర్మ, ప్రపంచం కంటే ముందునుండే ఉన్నాడు. అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ టౌన్, సెప్టెంబర్17 (జనంసాక్షి):**

విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపాదనల ద్వారా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తమ నిధుల ద్వారా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక సమస్యలను విశ్వబ్రాహ్మణులు ఎప్పుడు కలిసినా తన దృష్టికి తీసుకువస్తున్నారని వాటిని ప్రాథమిక క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండూరు లలిత విజయభాస్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాండు చారి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులతోపాటు పలువురు పాల్గొన్నారు,



# తెలంగాణ ఆస్తిత్వాన్ని కాంగ్రెస్ తాకట్టు

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ ఆస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వ్యాఖ్యనించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటును వ్యతిరేకిస్తు సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకుంటే అభ్యంతరం లేదని, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ చర్య ప్రతి తెలంగాణ వ్యక్తి మనసును గాయపర్చేలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని, లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. వేడుకలో పాల్గొన్న అధికారులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఇంచార్జి సిఈఓ మొగాలప్ప, ఫిషర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ కాంత్ కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం




## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణలోని నూతన ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయన మహబూబ్ నగర్‌లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ నిజాం పాలన నుండి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం ప్రారంభించిందన్నారు. ప్రజా పాలన సంబరాలలో భాగంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు జె.అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



# చరిత్ర మరువరాదు...తెలుసుకోవాలి

## బిజెపి రాష్ట్ర నేత నామాజీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

భావి తరాలు చరిత్ర తెలుసుకోవాలని మరువకూడదనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. మంగళవారం నారాయణపేట బిజెపి జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగురావు నామాజీ మాట్లాడుతూ భారత దేశములో అందరికి ఆగస్ట్15న స్వతంత్రం వస్తే నిజాం ప్రాంతంగా పిలువబడుతున్న మన హైదరాబాద్ ప్రాంతానికి స్వతంత్ర సమరయోధులు పోరాటంతో సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్17న భారత యూనియన్ లో కలిపి ఈ ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యంను కల్పించారని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్ ,జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అపిరెడ్డిపల్లి రాము, మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, సత్యనారాయణ, సైదప్ప, శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ కుట్రతోనే సమైక్య రాష్ట్రంలో హైదరాబాద్

- గాంధీభవన్ ముందు రాజీవ్ విగ్రహం ఎందుకు పెట్టలే..?
- తెలంగాణ అస్థిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాదే
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**

తెలంగాణ ప్రజల పోరాటం,త్యాగాల ఫలితంగానే నిజాం ప్రభుత్వం భారత్ యూనియన్‌లో విలీనమైందని ,కాని నెహ్రూ కుట్రలు చేసి హైదరాబాద్ ను సమైక్య ఆంధ్రలో కలిపారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయ ఆవరణలో రేవంత్ సర్కార్ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం వనపర్తిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జమ్మి చెట్టు చౌరస్తా నుండి భారీ సంఖ్యలో నాయకులతో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి గోపాల్ పేట మండల కేంద్రాన్ని చేరుకొని అక్కడున్న తెలంగాణ తల్లి విగ్రహాన్నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేసిందన్నారు. ఆనాటి నుండి స్వరాష్ట్రాన్ని సాధించడం కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమించారని గుర్తు చేశారు. 10 ఏండ్లుగా కెసిఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులోప్రభుత్వం అగ్రభాగాన నిలిచిందని అన్నారు.



### రేవంత్ రెడ్డి పదవిని కాపాడుకోడానికే..

కేవలం డిల్లీ నాయకులను సంతృప్తి పరచి తన ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోడానికే రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ ఆవరణలో రాజీవ్ గాధీ విగ్రహాన్ని ప్రతిష్టించారని దెప్పి పొడిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, జాత్రు నాయక్, చంద్ర శేఖర్ నాయక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, కోఅప్షన్ సభ్యులు ఉస్మాన్, మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి,ధర్మానాయక్, మహేశ్వర్ రెడ్డి,మాధవ్ రెడ్డి, దేవర్ల నరసింహ,గోపాల్ పేట అధ్యక్షులు బి.బాలరాజు, మాజీ ఎంపిపి సంధ్య తిరుపతయ్య, చంద్ర శేఖర్, రాజేష్ గౌడ్, మతీన్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి):**

ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు మెప్మా పీడీ ఇందిరా, మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, ఈడియం సందీప్ సంబంధిత లబ్ధిదారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. 5 సంవత్సరాల్లో రూ. 10 లక్షల కోట్లతో రూ. కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నర్సాపూర్ తూప్రాన్ మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఉత్సాహంగా పాల్గొనాలి

## విధిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే దేశానికి సేవ చేసినట్లు

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్పి చెన్నూరి రూపేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేసి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే దేశానికి సేవ చేసినవారం అవుతామని, ప్రతి ఒక్కరు తమ విధిని శ్రద్దగా, అంకిత భావంతో నిర్వర్తించి, దేశ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్, సంగారెడ్డి డియస్పి సత్తయ్య గౌడ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, డిసిఆర్‌బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఐటి. ఇన్స్పెక్టర్ రమేష్ ఆర్ఐలు రామరావ్, డానియోల్, యస్‌బి., డిసిఆర్‌బి యస్ఐలు సూపరింటెండెంట్ లు అశోక్, వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.



# కాలుష్య కోరల్లోకి మానవాళి..

నానాటికి పెరుగుతున్న కాలుష్యం, దాని కారణంగా అనారోగ్యానికి గురి అవుతున్న ప్రజలు,19వ మరియు 20వ శతాబ్దాలలో 20వ శతాబ్దపు చివరి భాగంలో పర్యావరణ నియంత్రణ మరియు కాలుష్య విధానం ఆవిర్భవించే వరకు అనేక కాలుష్య మూలాలు పారిశ్రామికీకరణలో నియంత్రించబడని భాగాలు. చారిత్రాత్మకంగా కాలుష్యం కలిగించే పరిశ్రమలు నిరంతర కాలుష్య కారకాలను విడుదల చేసిన సైట్‌లు కాలుష్యం యొక్క మూలాన్ని నిలిపివేసిన చాలా కాలం తర్వాత వారసత్వ కాలుష్యాన్ని కలిగి ఉండవచ్చు . కాలుష్యం యొక్క ప్రధాన రూపాలు వాయు కాలుష్యం , నీటి కాలుష్యం , చెత్తాచెదారం , శబ్ద కాలుష్యం , ప్లాస్టిక్ కాలుష్యం , నేల కాలుష్యం , రేడియోధార్మిక కాలుష్యం , ఉష్ణ కాలుష్యం , కాంతి కాలుష్యం మరియు దృశ్య కాలుష్యం వివిధ రకాల కాలుష్యాలతో భూమండలమంతా కూడా కలుషితమైపోయి ప్రజలు అనేక రకాలైన రుగ్మతలతో బాధపడుతున్నారు.కాలుష్యం మానవ పర్యావరణ ఆరోగ్యంపై విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంది , సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థలపై క్రమబద్ధమైన ప్రభావం చూపుతుంది. 2019లో, కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిది మిలియన్ల మందిని చంపింది (ఆ సంవత్సరం ఆరుగురిలో ఒకరు); వీటిలో మూడు వంతుల మరణాలు వాయు కాలుష్యం వల్ల సంభవించాయి . రసాయన కాలుష్యం స్థాయిలు గ్రహాల సరిహద్దులను మించిపోయాయని మరియు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం పర్యావరణ వ్యవస్థలను బెదిరిస్తుందని కనుగొంది. కాలుష్య కారకాలు పిల్లలు మరియు వృద్ధులు మరియు అట్టడుగు వర్గాల వంటి బలహీనమైన జనాభాపై తరచుగా అధిక ప్రభావాలను చూపుతాయి.పర్యావరణ సంఘర్షణలలో ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో ప్రధాన అంశంగా కొనసాగుతోంది. వాతావరణం లోకి రసాయనాలు మరియు కణాల విడుదల . సాధారణ వాయు కాలుష్య కారకాలలో కార్బన్ మోనాక్సైడ్ , సల్ఫర్ డయాక్సైడ్ , క్లోరోఫ్లోరోకార్బన్స్ ,పరిశ్రమ మరియు మోటారు వాహనాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నైట్రోజన్ ఆక్సైడ్లు ఉన్నాయి. నైట్రోజన్ ఆక్సైడ్లు మరియు హైడ్రోకార్బన్లు సూర్యరశ్మికి ప్రతిస్పందించడం వలన ఫోటోకెమికల్ ఓజోన్ పొగమంచు ఏర్పడతాయి, రేడియో మరియు టెలివిజన్ ప్రసారాలు, వై-ఫై మొదలైన వాటి అయోనైజింగ్ కాని రూపంలో విద్యుదయస్కాంత వికిరణం యొక్క అధిక సమృద్ధి. మానవులపై ఎటువంటి ప్రదర్శనాత్మక ప్రభావం లేనప్పటికీ, రేడియో-ఖగోళ శాస్త్రంలో జోక్యం మరియు విమానాల భద్రతా వ్యవస్థలపై ప్రభావం ఉంటుంది,కాంతి అతిక్రమణ, అధిక ప్రకాశం మరియు ఖగోళ జోక్యం ఉన్నాయి.చెత్తను వేయడం : అక్రమమైన మానవ నిర్మిత వస్తువులను, తొలగించకుండా, పబ్లిక్ మరియు ప్రైవేట్ ఆస్తులపైకి విసిరేయడం.శబ్ద కాలుష్యం : ఇది రహదారి శబ్దం , విమాన శబ్దం , పారిశ్రామిక శబ్దం అలాగే అధిక-తీవ్రత సోనార్‌లను కలిగి ఉంటుంది .ప్లాస్టిక్ కాలుష్యం : పర్యావరణంలో ప్లాస్టిక్ ఉత్పత్తులు మరియు మైక్రోప్లాస్టిక్‌లు పేరుకుపోవడం వల్ల వన్యప్రాణులు, వన్యప్రాణుల ఆవాసాలు లేదా మానవులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.ఉష్ణ కాలుష్యం , మానవ ప్రభావం వల్ల సహజ నీటి వనరులలో ఉష్ణోగ్రత మార్పు, పవర్ ప్లాంట్‌లో నీటిని శీతలకరణిగా ఉపయోగించడం వంటివి.వాణిజ్య మరియు పారిశ్రామిక వ్యర్థాల నుండి (ఉద్దేశపూర్వకంగా లేదా చిందుల ద్వారా) ఉపరితల జలాల్లోకి పారిశ్రామిక వ్యర్థ జలాలను విడుదల చేయడం వల్ల ఏర్పడే నీటి కాలుష్యం; శుద్ధి చేయని మురికినీరు మరియు క్లోరిన్ వంటి రసాయన మలినాలను శుద్ధి చేసిన మురుగు నుండి విడుదల చేయడం; మరియు వ్యర్థాలు మరియు కలుషితాలను ఉపరితల జలాలకు ప్రవహించే ఉపరితల ప్రవాహంలోకి విడుదల చేయడం (పట్టణ ప్రవాహాలు మరియు వ్యవసాయ ప్రవాహాలతో సహా, ఇందులో రసాయన ఎరువులు మరియు పురుగుమందులు ఇలా ఒకటేమిటి అనేక రకాల కాలుష్యాలతో మనిషి మనగూడ అస్తవ్యస్తంగా మారిపోయింది.ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా కూడా కాలుష్యం సంభవించవచ్చు. ఉదాహరణకు, తుఫానులు తరచుగా మురుగు కాలుష్యం మరియు పేలుడు పడవలు లేదా ఆటోమొబైల్స్ నుండి పెట్రోకెమికల్ స్పిల్స్‌కు కారణమవుతాయి. తీరప్రాంత చమురు రిగ్‌లు లేదా శుద్ధి కర్మాగారాలు పాల్గొన్నప్పుడు, పెద్ద-స్థాయి మరియు పర్యావరణ నష్టం అసాధారణం కాదు. ప్రమాదాలు సంభవించినప్పుడు, అణు విద్యుత్ కేంద్రాలు లేదా చమురు నౌకలు వంటి కొన్ని కాలుష్య వనరులు విస్తృతమైన మరియు సంభావ్య విపత్తు ఉద్గారాలను సృష్టించగలవు. ప్లాస్టిక్ గైర్‌లను తయారు చేయడం, సముద్ర జంతువులను చిక్కుకోవడం, మన ఆహారం మరియు నీటి సరఫరాను విషపూరితం చేయడం మరియు చివరికి ప్రపంచవ్యాప్తంగా మానవులు మరియు వన్యప్రాణుల ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై వినాశనం కలిగించడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యం మన మహాసముద్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కాల్చివేసే చిన్న మొత్తాన్ని మినహాయిస్తే, వాస్తవంగా గతంలో తయారు చేయబడిన ప్రతి ప్లాస్టిక్ ముక్క ఇప్పటికీ ఒక రూపంలో లేదా మరొక రూపంలో ఉంది. మరియు చాలా ప్లాస్టిక్‌లు ఏ అర్థవంతమైన అర్థంలో జీవఅధోకరణం చెందవు కాబట్టి, ఆ ప్లాస్టిక్ వ్యర్థాలన్నీ వందల లేదా వేల సంవత్సరాల వరకు ఉండవచ్చు. ప్లాస్టిక్ ఉత్పత్తిని పరిమితం చేయకపోతే, ప్లాస్టిక్ కాలుష్యం వినాశకరమైనది మరియు చివరికి సముద్రాలలో చేపల కంటే ఎక్కువగా ఉంటుంది.కొన్ని కాలుష్య కారకాలకు తీవ్రమైన బహిర్గతం స్వల్ప మరియు దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటుంది. నూనె చిందటం వల్ల చర్మంపై చికాకులు మరియు దద్దుర్లు వస్తాయి . శబ్ద కాలుష్యం వినికిడి లోపం , అధిక రక్తపోటు , ఒత్తిడి మరియు నిద్ర భంగం కలిగిస్తుంది . మెర్క్యురీ పిల్లలలో అభివృద్ధి లోపాలు మరియు నాడీ సంబంధిత లక్షణాలతో ముడిపడి ఉంది . వృద్ధులు వాయు కాలుష్యం వల్ల కలిగే వ్యాధులకు గణనీయంగా గురవుతారు . గుండె లేదా ఊపిరితిత్తుల రుగ్మతలు ఉన్నవారు అదనపు ప్రమాదంలో ఉన్నారు. పిల్లలు మరియు శిశువులు కూడా తీవ్రమైన ప్రమాదంలో ఉన్నారు. సీసం మరియు ఇతర భారీ లోహాలు నరాల సమస్యలు, మేధో వైకల్యాలు మరియు ప్రవర్తనా సమస్యలను కలిగిస్తాయని తేలింది. రసాయన మరియు రేడియోధార్మిక పదార్థాలు క్యాన్సర్ మరియు పుట్టుకతో వచ్చే లోపాలను కలిగిస్తాయి .కాలుష్య నియంత్రణ అనేది పర్యావరణ నిర్వహణలో ఉపయోగించే పదం . ఇది గాలి, నీరు లేదా మట్టిలోకి ఉద్గారాలు మరియు ప్రసరించే పదార్థాల నియంత్రణను సూచిస్తుంది . కాలుష్య నియంత్రణ లేకుండా, అధిక వినియోగం , వేడి చేయడం, వ్యవసాయం, మైనింగ్, తయారీ, రవాణా మరియు ఇతర మానవ కార్యకలాపాల నుండి వచ్చే వ్యర్థ ఉత్పత్తులు, అవి పేరుకుపోయినా లేదా చెదరగొట్టినా, పర్యావరణాన్ని క్షీణింపజేస్తాయి . నియంత్రణల సోపానక్రమంలో, కాలుష్య నియంత్రణ కంటే కాలుష్య నివారణ మరియు వ్యర్థాలను తగ్గించడం చాలా అవసరం. ల్యాండ్ డెవలప్‌మెంట్ రంగంలో , తక్కువ ప్రభావ అభివృద్ధి అనేది పట్టణ ప్రవాహాన్ని నిరోధించడానికి ఇదే విధమైన సాంకేతికత ఉపయోగించాలి. ఇన్ని రకాల కాలుష్యాల వల్ల మనిషి పడే ఇబ్బందులకు ఒకరకంగా మనిషే కారణమని చెప్పొచ్చు, పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యంత్రాలు ఉపయోగం అనేది ఎక్కువగా ఉంది. అలాంటి వాటిని తక్కువ వాడకం ఉపయోగించే విధంగా ఎక్కువగా మొక్కలు నాటే విధంగా ప్లాస్టిక్ ని తగ్గించే విధంగా మనిషి మనుగడ కొనసాగాలి అలా అయితేనే మనుగడ భూమ్మీద సురక్షితంగా ఉంటుంది. మన ముందు తరాల బావి భారత భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క వ్యక్తి మీద ఉంది కాబట్టి మన వంతుగా ప్రకృతిని ముందుగా కాపాడుకుందాం. ప్లాస్టిక్ ని నిరోధిద్దాం, శబ్ద కాలుష్యాన్ని వాయు కాలుష్యాన్ని జల కాలుష్యాన్ని నియంత్రించే పనిలో మనిషి తన వంతుగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తే కొంతవరకు ఈ కాలుష్యాన్ని నివారించవచ్చు. ఇది ప్రతి ఒక్కరి కనీస బాధ్యత.



**- వీరవెల్లి శ్రీలత**
**ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్**
**నేరేడుచర్ల.**

# తెలంగాణలో సుస్థిర పాలన

- **సంక్షేమాన్ని పంచుతూ శాంతిసామరస్యాలకు ప్రతీకగా నిలుస్తోంది**
- **తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు,ఇతర ప్రముఖులకు, జిల్లా ప్రజలకు, తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా అప్పటి వరకు పల్లెల్లో నెలకొన్న వెట్టి చాకిరి, భావవ్యక్తీకరణ పై ఆంక్షలు, మాతృభాషా అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి 17 సెప్టెంబర్ 1948న హైదరాబాద్ సంస్థానం రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచు తూ సర్వ మతాలను సమాదరిస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో ప్రవిడవిల్లుచున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందని చెప్పారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు పంటల బీమా పథకం వర్తింప చేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం కింద రైతుల తరఫున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వ్యవసాయ, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు వీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఎఫ్ఓ నిఖిత, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు.**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు కొత్తపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రుద్ర రాజు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భముగా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17 న హైదారాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగిందని భూమికోసం, భుక్తికోసం, శ్రామికజన విముక్తికోసం తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ నేతృత్వంలో అపరేషన్ పోలో ద్వారా సైనికచర్య చేపట్టి ఇండియన్ యూనియన్ లో నిజాం నవాబు లొంగిపోయిన రోజు అని ఈ సందర్భముగా విలీన దినోత్సవం అని కొందరు, విమోచన దినోత్సవము అని మరికొందరు అంటూనే ఉన్నారని నేటీ నుండీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాజియా బాబా, కోఅప్షన్ సభ్యులు ఎస్.కె. షాహనాజి ముణ్వర్ ఖాన్, మేనేజర్, మున్సిపల్ ఉద్యోగులు, విఆర్ ఎ లు, మెప్మా ఆర్పీలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పోటీల్లో సత్తా చాటిన సిరిసిల్ల విద్యార్థి

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

సిరిసిల్లలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన జక్కని హేమంత్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ సహకారంతో రూపొందించిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ఇన్స్పైర్ మానాక్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతుంది. మంగళవారం నుండి ఈనెల 19 వరకు న్యూఢిల్లీలో ప్రగతి మైదానంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఇన్స్పైర్ మానాక్ కార్యక్రమాన్ని సెక్రటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రొఫెసర్ అభయ్ కారందికర్ ప్రారంభించారు.దేశవ్యాప్తంగా దాదాపు 875 సైన్స్ ఎగ్జిబిట్లు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ కార్యక్రమం లో 24 ఎగ్జిబిట్లు పాల్గొంటున్నాయి. జక్కని హేమంత్ రూపొందించిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ను ప్రొఫెసర్ల, సైంటిస్టుల ప్రశంసలు అందుకుంది. నేత కార్మికులకు ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని తయారుచేసిన హేమంత్ గైడ్ టీచర్ ను ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎస్సీఆర్టీ అధికారులు రమేష్ రావు, సురేందర్ , వేణు, శారద, శైలజ లక్ష్మి అజయ్ లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి 60 మందిలో హేమంత్ నిలవాలని ఆకాంక్షించారు.



## ఉమ్మడి కరీంనగర్ వాసికి డాక్టరేట్ పట్టా

**వేములవాడ(జనంసాక్షి):** ఉస్మానియా విశ్వ విద్యాలయం లైబ్రరీ , ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు ,ఉమ్మడికరీంనగర్ జిల్లా వాస్తవ్యూరాలయిన గసిగంటి శ్రీలత ఉస్మానియా విశ్వ విద్యాలయం లైబ్రరీ , ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.డాక్టర్ ఎం. ర్. మురళీ ప్రసాద్ (సెంటర్ ఫర్ ఎకనామిక్స్ ,సోషల్ స్టడీస్) హైదరాబాద్ పర్యవేక్షణలో'ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ అవైలబుల్ టు హ్యూమానిటీస్ స్కాలర్స్ - ఎ స్టడీ " అనే అంశంపై చేసిన పరిశోధనను సమర్పించిన గ్రంథాన్ని పరిశీలించిన ఓయు అధికారులు ఆమెకి పి హెచ్ డి పట్టాను ప్రదానం చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు.ప్రస్తుతం డా. జి. శ్రీలత వేములవాడ పట్టణంలోని శాత్రాజపల్లి రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల లో లైబ్రేరియన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.



## గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**ప్రభుత్వ విప్‌ను కలిసిన గల్ఫ్ కార్మిక నాయకులు**



**వేములవాడ(జనంసాక్షి):** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సోమవారం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వేములవాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను కలసి ధన్యవాదాలు తెలిపారు... తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే ప్రజలకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులకు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.. ప్రభుత్వ విప్ ను కలసిన వారిలో గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల రవి గౌడ్, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎన్నారై సెల్ అంతర్జాతీయ అధ్యక్షులు మంద భీమ్ రెడ్డి, గల్ఫ్ ఉద్యమ నాయకులు చేన్నమనేని శ్రీనివాసరావు, సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట ధర్మేందర్, గల్ఫ్ కార్మిక నాయకులు జంగిడి మధు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ హెల్త్ కమిటీ సభ్యులుగా దండి సంతోష్ కుమార్

**వేములవాడ(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి అనుబంధ కమిటీ అయిన రాష్ట్ర జర్నలిస్ట్ హెల్త్ కమిటీ సభ్యునిగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ నియామకం అయ్యారు.సోమవారం హైదరాబాద్ లోని టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె .విరాహత్ అలీ దండి సంతోష్ కుమార్ పేరును ప్రతిపాదించగా కార్యవర్గ సమావేశం ఆమోదించింది.తన నియమాకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గానికి, దండి సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టులందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలి



జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మేనిఫెస్టోలో స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నందున తమ హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర జర్నలిస్ట్ హెల్త్ కమిటీ సభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు అన్నింటిలోనూ క్యాష్ లెస్ వైద్య సేవలు అందేలా, ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించాల్సిన బిల్లును సకాలంలో చెల్లించి.. వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/వేములవాడ(జనంసాక్షి):** భారత దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను మంగళవారము వేములవాడ భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయంలో భాజపా పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ దేశం కోసం, దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతి కోసం, దేశ రక్షణ కోసం భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఆయన వెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,నాయకులు పిన్నింటి హనుమన్లు,గుడిసె మనోజ్,వాసం మల్లేశం యాదవ్,సత్యం,బిల్ల కృష్ణ,రమేష్ పాల్గొన్నారు.



## అతిశికే అందలం

ఈమేరకు లెఫ్టనెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సెప్టెంబరు 26-27 తేదీల్లో దిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాల్లోనే ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవరినీ ప్రకటించే అవకాశాలు లేవని తెలుస్తోంది. దిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే నవంబరులోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం ముందస్తుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఈసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.కాగా, మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ ఇటీవలే బెయిల్ పై విడుదలయ్యారు. అయితే, బెయిల్ మంజూరు చేస్తూ.. సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, అధికారిక ఫైల్స్‌పై సంతకం చేయకూడదని కేజ్రీవాల్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది.

## ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా

ఆప్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. మరో రెండు రోజుల్లో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలోనే ఇవాళ సీఎం కేజ్రీవాల్ నివాసంలో శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశీని కేజ్రీ ప్రతిపాదించారు. కేజ్రీ ప్రతిపాదనకు పార్టీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారు. దీంతో ఆమె శాసనసభాపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. వారం రోజుల్లో అతిశీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అప్పటి వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కొనసాగనున్నారు.

## లెబనాన్‌లో కలకలం

ఉన్నారని హెజ్‌బొల్లా వెల్లడించింది. లెబనాన్‌లోని ఇరాన్ రాయబారి సైతం గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది

# ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది..

- అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ
- సన్న వడ్లకి రూ.500 బోనస్, పంటల బీమా పథకం
- వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు
- జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ
- మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో లిప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందనిలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి సాహిత్య ఉద్యమంలో, తెలంగాణ ప్రాంతం రాజుల పాలన నుంచి విముక్తికి చేసిన ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలకపాత్ర పోషించిందని అన్నారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన, ఆది శ్రీకృష్ణ దేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంథాలయ ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీ నగర్ ప్రాంతానికి చెందిన మహనీయుడు ఒట్టి కొండ రామా కోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ముదిగొండ, గోకినేపల్లి, వెంకటాయపాలెం, మధిర, తెల్దారుపల్లి, ఎర్రుపాలెం, రావినూతల, గోవిందాపురం మొదలగు ప్రాంతాలు నిత్య పోరాట క్షేత్రాలుగా ఉన్నాయని, బొమ్మ కంటి సత్యనారాయణ, రావెల్ల సత్యం, రావెల్ల వెంకటరామారావు లాంటి ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో భాగం అయ్యారన్నారు.
తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాశరథి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమ స్ఫూర్తి రగిలించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన వీరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం తెలిపారు.నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 వేల 876 మంది పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకుని చికిత్స పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం 22 కోట్ల 90 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు.
దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు నదీ 40 అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహించి వరదలతో ముంచెత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. వరదల వల్ల ఇల్లు దెబ్బ తిన్న 15 వేల 96 కుటుంబాలకు 16 వేల 500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు సందేశాన్ని ఇచ్చిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎన్ .పి.డి. సి.ఎల్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి గ్యాస్ సిలెండర్ లబ్ధిదారులకు అలాట్మెంట్ కాపీలను అందజేశారు.అనంతరం మెప్మా , డ్వాక్రా మహిళలు కూర్చున్న చోటికి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రూరల్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలను పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు మార్కెటింగ్ చేయాలని, కొత్త, కొత్త వినూత్న ఆలోచనలతో ఆదాయం పెంపొందించు కోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన ఘనత అమరులదే





- తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కీలకమైన రోజు
- సాయిధ పోరాటంలో నల్లగొండ ముఖ్య భూమిక పోషించింది
- త్యాగాలకు మరో పేరు నల్లగొండ ఖిల్లా
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ బ్యూరో,సెప్టెంబర్17,(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే నని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్17 కీలకమైన రోజని,నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిని పొందిన రోజు సెప్టెంబర్17అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశం ఇస్తూ... ఆగస్టు15,1947న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థనానికి రాలేదని,అప్పటి నిజాము హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించారని, నిజాం నిరంకుశుపాలనలో భూస్వామ్య వ్యవస్థకు, జాగిర్దారి విధానం, వేట్టిచాకిరి, బలవంతంగా పన్నులు వసూలు చేయడం,రజాకారుల దాష్టికం, ఆగడాలను తెలంగాణ ప్రజలుభరించలేక నిజామ్ వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించారని,రైతులు, మహిళలు,సకలజనులు ఏకమై హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్లో విలీనం చేయాలని సాయిధ పోరాటాన్ని ఉధృతం చేశా రన్నారు. ఇందుకోసం నాటి ఆంధ్ర జన కేంద్ర సభ,ఆంధ్ర మహాసభలో పనిచేసిన మహానుభావులు ఎందరో తెలంగాణ ప్రజలను చైతన్య పరచారని,ప్రత్యేకించి తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భీం రెడ్డి నరసింహారెడ్డి,బొమ్మ గాని ధర్మభిక్షం,ఆరుట్ల రామచంద్రారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,జిట్టా రామచంద్రారెడ్డి, సుశీలాదేవి, సుద్దాల హనుమంతు, బొందుగుల నారాయణరెడ్డి వంటి ఎంతోమంది,త్యాగధనులు తెలంగాణ లో స్వతంత్ర ఉద్యమాన్ని ప్రభావితం చేశారన్నారు.దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రమైందని, చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఇందులో కీలక పాత్ర పోషించారని, బండి యాదగిరి రాసిన బండేనక బండి కట్టి..పాట తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరో మెట్టు ఎక్కించగా,నల్గొండ జిల్లాకు చెందిన సుద్ధాల హనుమంతు వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ పాలబుగ్గల జీతగాడ....అనే పాట సాయిధ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు దోహద పడిందని అన్నారు. భూస్వామ్య, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నల్గొండ జిల్లాలోని అనేక గ్రామాలు గుండ్రంపల్లి, కడవెండి, రావులపెంట, ఎనిమిది గూడెం, ప్రాంతాలు కేంద్ర బిందువులుగా నిలిచాయని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకారులు, జమీందారుల దాడులు పెరుగుతున్నా యని గ్రహించి అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు సైన్యాన్ని రంగంలోకి దింపి భారత యూనియన్ లో విలీనం చేశారని తెలిపారు.1948,17 సెప్టెంబర్ న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేస్తూ నిజాం ప్రకటించారని అందుకే ఈ రోజున ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. తదనంతరం1952 లో సార్వత్రిక ఎన్నికలు జరగడం,అనంతరం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు కావడం, తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని గ్రహించిన రాష్ట్ర దశ, దిశను మార్చే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సర్వం సిద్ధంగా ఉందని,అలాగే రాష్ట్ర అభివృద్ధిలో సూపర్ గేమ్ చేంజెర్ గా రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం విలువనుందని, నల్గొండ జిల్లా ప్రజలకు ముఖ్యమైన జాతీయ రహదారి 65 హైదరాబాద్-విజయవాడ నిత్య ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని విస్తరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని,541కోట్ల రూపాయల అంచనా తో ఆందోల్ మైసమ్మ నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు కొత్త టెండర్లను పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.నల్గొండ జిల్లాలో 2024-25 సంవత్సరంలో 241.90 కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిలు,మూడు భవనాల మరమ్మతులకు512 కోట్ల 81లక్షల రూపాయలు మంజూరు చేసామని చెప్పారు.జిల్లా సర్వతో ముఖాముఖివృద్ధికి జిల్లాలోని ప్రతి ఒక్కరు తన సహకారం అందించాలని మంత్రి కోరారు.అంతకుముందు మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,అదనపు కలెక్టర్లు టీ.పూర్ణచంద్ర,జే శ్రీనివాస్,అదనపు ఎస్పి రాములు నాయక్,డిఆర్ఓ రాజ్యలక్ష్మి,స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఆర్డిఓ రవి,జిల్లా అధికారులు,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రెట్టింపు ఉత్సాహంతో కలిసికట్టుగా తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దాం


## ప్రజల వద్ద కే ప్రభుత్వం యంత్రాంగం : శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ( జనంసాక్షి)**
రెట్టింపు ఉత్సాహంతో అందరం కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేద్దామని శాసన పరిషత్ చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వ%శీ% ప్రకటించిన అభయహస్తము ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమం మన జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలలో మరియు మునిసిపాలిటిలలో డిసెంబర్ 28 ,2023 నుంచి జనవరి 6 2024 వరకు గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వ హామీ లైన ఆరు గ్యారంటిలకు సంబంధించిన మొత్తం 2 లక్షల 68 వేల 790 దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరణ చేయనైనది.మన జిల్లాలోప్రజా పాలన సేవా కేంద్రాలు 17 మండల పరిషత్ కార్యాలయలలో ఒకొక్కటి చొప్పున 17, 6 మున్సిపాలిటీలు కార్యాలయలలో 8 కేంద్రాలు మరియు సమీకృత జిల్లా కార్యాలయల సముదాయములో ఒకటి మొత్తం 26 ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 26 వేల 191 దరఖాస్తుల వివరాలను సరి చేయనైనది.
మహాలక్ష్మి పథకం:మన జిల్లాలో తేది 9వ డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులలో 68 లక్షల 80 వేల 206 మహిళా ప్రయాణికులకు 34 కోట్ల 89 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది.%మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత మరియు పొగరహిత వంట మాధ్యమాన్ని (ఎల్ పి జి) తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్ పి జి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 18 వెల 158 మంది మహా లక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి 2 లక్షల 87 వేల 133 సిలిండర్ల ను అందచేసి 8 కోట్ల 88 లక్ష రూపాయలను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తమును జమ చేయడం జరిగింది.
**గృహజ్యోతి పథకం:**గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 28 కోట్ల 35 లక్షల 64 వేల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 42 వేల 205 మంది వినియోగదారులకు మార్చ్ 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.
**రైతు ఋణ మాఫీ:**రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మొదటి దఫా అనగా 1 లక్ష రూపాయల లోపున పంట ఋణలు తీసుకున్న 32 వేల 693 మంది రైతులకు ఋణ మాఫీ 178 కోట్ల 42 లక్షల రూపాయలు, రెండవ దఫా అనగా 1 లక్ష రూపాయల నుండి 1 లక్ష 50 వేల వరకు పంట ఋణలు తీసుకున్న 17 వేల 991 మంది రైతులకు 176 కోట్ల 12 లక్షల రూపాయలు, మూడవ దఫా అనగా 1 లక్ష 50 వేల నుండి 2 లక్షల రూపాయల వరకు పంట ఋణలు తీసుకున్న 11 వేల 495 మంది రైతులకు 145 కోట్ల 46 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది. మొత్తము మూడు దఫాలు కలిపి 62 వేల 179 మంది రైతులకు 501 కోట్ల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది.రెట్టింపు ఉత్సాహంతో అందరం కలిసికట్టుగా శ్రమించి తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దాం... తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికి అందేలా ఉమ్మడి నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా మంత్రి , పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, , డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర, ., జిల్లా అధికార యంత్రాంగం, పాత్రికేయ మిత్రులకు పేరు పేరున శుభాభివందనాలు తెలియజేస్తున్నాను.కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్పి. బెన్ షాలోమ్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జీకేఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల..


- మంత్రి తుమ్మల చేతులమీదుగా 'మన కలప రాజులు' పుస్తకావిష్కరణ..



**బూర్గుంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి వ్యవసాయ ఎగ్జిబిషన్ ను వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇతర జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీకేఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ భద్రాచలం వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించడంతోపాటు, రైతులు పర్యావరణం పట్ల సంస్థ చేస్తున్న కార్యక్రమాలను సంస్థ ప్రతినిధులు వివరించగా ఎంతో ఆసక్తితో వినడంతో పాటు మరికొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో ఎస్ కె యం పాషా నేతృత్వంలో రూపుదిద్దుకున్న "మన కలపరాజులు" పుస్తకాన్ని మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. ఈ పుస్తక సారాంశాన్ని, ముఖ్య విషయాలను గురించి తెలుసుకొని ప్రతి ఒక్క రైతుకు ఉపయోగపడే పుస్తకంగా ఆయన అభివర్ణించారు. జీకేఫ్ సంస్థ, రైతులు - పర్యావరణం పట్ల మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వపరంగా కావలసిన సహాయ సహకారాలు సంస్థ వారికి అందించవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా, లలిత, సరస్వతి, సౌమ్య, మనోజ్ కుమార్,రవితేజ, రాజు,గఫూర్ హాజరయ్యారు.


# వల్లాల గ్రామంలో సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి స్థాపన

## మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, ఎంపీ చామల, ఎమ్మెల్యేలు మందుల, వేముల



**శాలిగౌరారం సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
దేశ స్వాతంత్ర పోరాటంలో, హైదరాబాద్ విలీనంలో బి జె పి కి ఎటువంటి సంబంధం లేదని,భారత దేశ చరిత్రనే బిజెపి తారుమారు చేసే స్థితిలో ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన 10 మంది విద్యార్థుల అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి,నకిరేకల్ ఎమ్మెల్యేలు మందుల సామెల్,వేముల వీరేశం లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి. హన్మంతరావు, కిరణ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూహైదరాబాద్ విలీన దినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీకి హైదరాబాద్ విలీనంలో ఎటువంటి పాత్రలేని వారు కాంగ్రెస్ పార్టీకి నీతులు చెప్పాల్సిన అవసరంలేదన్నారు. సెప్టెంబర్ 17 గురించి మాట్లాడే అర్హత అమిత్ షాకు లేదన్నారు.రజాకార్లకు వ్యతిరేకంగా మొదటగా నల్లగొండ జిల్లా నుండి ఉద్యమాలు మొదలయ్యాన్నారు. వల్లాల గ్రామములో అమరులైన విద్యార్థుల కుటుంబాలను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి వారి త్యాగాలను చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురించి, నేటి తరం విద్యార్థులకు దేశ భక్తి పెంపోదించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే లు మందుల సామెలు ,వేముల వీరేశం మాట్లాడుతూ వల్లాల లో అమరులైన విద్యార్థుల చరిత్రను తెలుసుకుని ఇక్కడికి వచ్చి అమరుల స్థూపాల నిర్మాణం నకు హనుమంత రావు నడుము బిగించడం అభినందనీయమన్నారు. స్థూపా నిర్మాణానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని తెలిపారు. నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎంతో మంది నిజాం నిరాకుశం పాలనకు ఎదురొడ్డి అమరులలు ఉన్నారని, వారి త్యాగం, దేశభక్తి మరువరానిదన్నారు.అనంతరం శాలిగౌరారం మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయి పటేల్ కు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, నాయకులు నూక కిరణ్ కుమార్,అన్నెబోయిన సుధాకర్ జైహింద్ గౌడ్, షేక్ ఇంతియాజ్ అహ్మద్,దండ అశోక్ రెడ్డి,నకిరేకల్ మున్సిపాలిటీ ఇంఛార్జి చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి,బండపెల్లి కొమరయ్య,గూని వెంకటయ్య, చామల వెంకటరమణా రెడ్డి,భూపతి వెంకన్న,నోముల జనార్దన్ , మాదగోని రామలింగయ్య,చింత ధనంజయ ,వేముల గోపినాథ్, పెరమాండ్ల నరేష్, లోడంగి మహేష్, నూక కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీలో మార్పులు తెస్తున్న ఇన్ఫోసిస్




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : దిగ్గజ కంపెనీలుగా రికార్డులకెక్కిన పలు సంస్థలు చరిత్రలో కాలగర్భంలో కలిసిపోయాయి. దీనికి ప్రముఖ కారణం కాలంతోపాటు అప్‌డేట్ కాకుండా కూర్చుని ఉండటమేనని ఇట్టే చెప్పేయెచ్చు. అలాంటి పరిస్థితి ఎదురుకాకూడదని భావించిందో లేదా ప్రైవేట్ కంపెనీలతో పోటీని తట్టుకోవాలంటే అప్‌గ్రేడ్ కావాలని చూస్తోందో కానీ ఎల్ఐసీ కీలక నిర్ణయం తీసుకుంది. భారతదేశపు అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ తన డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఇన్ఫోసిస్‌తో జతకట్టింది. ఉద్యోగుల కోసం ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్‌ను అలాగే బ్యాక్-ఎండ్‌ను ఎనేబుల్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. జీవిత బీమా పరిష్కారాలను అందించే టెక్నాలజీ ఎనేబుల్డ్ ఆర్గనైజేషన్‌గా ఎల్ఐసీని మార్చడమే తమ లక్ష్యమని సంస్థ సీఈవో, ఎండీ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

సాంకేతికత మా కస్టమర్లకు గొప్ప అంతర్దృష్టులను రూపొందించడంలో మాకు సహాయపడుతుంది. భారతీయ అధునాతన డిజిటల్ ఎకో-సిస్టమ్‌ను ఉపయోగించుకోవడం ద్వారా వారికి మెరుగైన సేవలందించేందుకు మాకు అవకాశం లభిస్తుంది. డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ వాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్ (డ్రైవ్) కింద కస్టమర్‌లు, భాగస్వాములు మరియు ఉద్యోగుల అనుభవాన్ని మెరుగుపరచడానికి ఎల్ఐసీ తన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై దృష్టి సారించింది' అని మొహంతి వెల్లడించారు.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో ఇన్ఫోసిస్ విస్తృతమైన అనుభవాన్ని, ఏఐ, క్లౌడ్‌లో నైపుణ్యాన్నిఎల్ఐసీకి అందిస్తోంది. తద్వారా అత్యుత్తమ కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌ను క్రియేట్ చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు బలమైన డిజిటల్ మౌలిక సదుపాయాలతో ఎల్ఐసీని సన్నద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. దీనితో పాటు ఎల్ఐసీ కస్టమర్లు, ఏజెంట్లు మరియు ఉద్యోగులకు 'డేటా ఆధారిత హైపర్ పర్సనలైజ్డ్ అనుభవాలను' అందించాలని పనిచేస్తున్నాము' అని ఇన్ఫోసిస్ సీఈవో, ఎండీ సలీల్ పరేఖ్ వివరించారు.

# విపణి

## విప్రోలో హైరింగ్

బెంగళూరు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : భారతీయ టెక్ కంపెనీలు తమ రిక్రూట్మెంట్ సీజన్ ప్రారంభించాయి. తాజాగా దేశంలోని నాల్గవ అతిపెద్ద ఐటీ కంపెనీ విప్రో తన ఉద్యోగులకు పెద్ద శుభవార్తను సిద్ధం చేస్తోంది. అత్యుత్తమ పనితీరు కలిగిన టెక్కీలకు 8 శాతం వేతన పెంపును అందించనున్నట్లు సమాచారం. గడచిన ఏడాది కంపెనీ సగటున 6% శాలరీ హైక్ అందించింది. కానీ ప్రస్తుతం ఐటీ రంగంలోని పరిస్థితులు మెరుగుపడుతున్న వేళ పెంపులు అధికంగా ఉండనున్నాయని తెలుస్తోంది. పెంపులకు సంబంధించిన అంతర్గత పనితీరును పరిశీలిస్తే.. విప్రో 2,00,000 మంది ఆఫ్‌షోర్ ఉద్యోగులు, వీరిలో మూడింట మూడొంతుల మంది క్లయింట్ లొకేషన్‌లకు దూరంగా పనిచేస్తుండగా.. వారు దాదాపు 8 శాతం పెంపును పొందవచ్చని తెలుస్తోంది.

అయితే క్లయింట్ లొకేషన్ నుంచి పనిచేసే టెక్కీలకు దాదాపు 3 శాతం వేతన పెంపు ఉండనున్నట్లు సమాచారం. విప్రో చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ ఆగస్టు 29న ఉద్యోగులకు పంపిన అంతర్గత మెయిల్ ప్రకారం వేతన పెంపు సైకిల్ సెప్టెంబర్ 1, 2024 నుంచి అమలులోకి వస్తాయని వెల్లడించారు. సాధారణంగా కంపెనీ సెప్టెంబరు-అక్టోబర్‌లో ఇంక్రిమెంట్‌లను అందిస్తుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు, ప్రక్రియలను అన్ని టీమ్ మేనేజర్లకు అందిస్తారని గోవిల్ వెల్లడించారు. ఉద్యోగులకు కొత్తగా సవరించిన పరిహారం అక్టోబర్ పేరోల్‌తో పాటు సెప్టెంబర్ బకాయిలు కూడా అందుకోనున్నారు. టీసీఎస్ తర్వాత విప్రో వేతన పెంపులను ప్రకటించిన కంపెనీగా నిలిచింది. టీసీఎస్ టాప్ పెర్ఫార్మర్‌లకు రెండంకెల వేతన పెంపుదలని అందించింది. మిగిలిన వారికి సగటున 4.5-7% వరకు అందించింది. అయితే నోయిడాకు చెందిన హెచ్‌సీఎల్ టెక్, బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ లిమిటెడ్‌తో అనిశ్చితి ఇంకా కొనసాగుతోంది. మునుపటి సంవత్సరంతో పోలిస్తే మార్చి 2024తో ముగిసిన సంవత్సరంలో హోల్-టైమ్ డైరెక్టర్లు మినహా ఉద్యోగులకు విప్రో సగటు జీతం 9.43% పెరిగింది.

**ఉద్యోగులకు కొత్త కష్టాలు..**

దేశీయ టాప్ టెక్ దిగ్గజాల్లో ఒకటిగా కొనసాగుతున్న విప్రో తన ఉద్యోగులను ఆఫీసులకు రప్పించేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో టెక్కీలు ఆఫీసు నుంచి పనిచేయటాన్ని సెలవులకు లింక్ చేసింది. నివేదిక ప్రకారం బెంగళూరుకు చెందిన టెక్ మేజర్ తన సిబ్బందికి వారంలో కనీసం మూడు రోజులు కార్యాలయానికి హాజరు కావాలని లేదా హాజరుకాని రోజులకు లీవ్స్ కోల్పోయే ప్రమాదం ఉందని ఉద్యోగులకు మెయిల్ ద్వారా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇంటి నుండి పని చేసేందుకు ఉద్యోగుల అభ్యర్థనలను అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ హెచ్‌ఆర్ బృందానికి సెప్టెంబర్ మొదటి వారంలోనే ఆదేశాలు జారీచేసినట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| | | |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹72,870 (24 క్యారెట్లు) | ₹66,800 (22 క్యారెట్లు) |
| చెన్నై | ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్ ₹ 89,500

## ఊహలకు అందని ప్లాన్లతో బీఎస్ఎన్ఎల్




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : రిలయన్స్ గ్రూప్ టెలికాం వ్యాపారంలోకి జియోతో వచ్చిన తర్వాత పెద్ద మార్పులు మొదలయ్యాయి. అంబానీ యుద్ధంతో ప్రముఖ ఆటగాళ్లు సైతం కనుమరుగయ్యారు. ఈ క్రమంలో అనేక టెలికాం ఆపరేటర్లు తమ వ్యాపారాలను ఇతర సంస్థలకు విక్రయించి మార్కెట్ల నుంచి తప్పుకున్నాయి. ఇదే క్రమంలో 2జీ స్కామ్ వంటి విషయాలు వెలుగులోకి రావటంతో ప్రభుత్వ యాజమాన్యంలోని బీఎస్ఎన్ఎల్ సైతం టెక్నాలజీ పరంగా వెనుకపడాల్సి వచ్చింది. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. జియోను ఎదురించేందుకు ఒకపక్క ప్రైవేట్ టెలికాం రంగంలోని ఎయిర్‌టెల్, వీఐ తమ పోటీతత్వంతో హీట్ పెంచుతుండగా.. వీరెవ్వరి ఊహలకు అందని ప్లాన్లతో బీఎస్ఎన్ఎల్ కస్టమర్లను ఆకట్టుకుంటోంది. ఇటీవల అనంత్ అంబానీ వివాహ సమయంలో జియో రేట్ల పెంపుకు దిగటంతో యూజర్లు తిరిగి బీఎస్ఎన్ఎల్ కు వెళ్లటమనే ట్రెండ్ ప్రారంభమైంది. దీంతో చాలామంది యూజర్లు ఇప్పటికే బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అవుతున్నారు. తాజాగా బీఎస్ఎన్ఎల్ తన యూజర్ల కోసం 54 రోజుల వ్యాలిడిటీతో కేవలం రూ.347కే ఒక ఆకర్షణీయమైన ప్లాన్ ప్రవేశపెట్టింది. రెండు నెలల కాలానికి ఇంత తక్కువ రేటులో ఇతర ఆపరేటర్లు ఎవ్వరూ అందించని ప్లాన్ తీసుకురావటం గమనార్హం. ప్లాన్ కింద వినియోగదారులు 54 రోజుల కాలానికి అపరిమితంగా ఉచిత కాల్స్ పొందుతారు. అలాగే రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, రోజుకు 3జీబీ డేటాతోపాటు అదనంగా 3 జీబీ డేటాతో కలిపి మొత్తంగా 165 జీబీ డేటాను అందించనున్నట్లు ప్రకటించింది. దీనికి తోడు కంపెనీ అదనంగా మరిన్ని సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లను సైతం బండిల్ ఆఫర్ కింద అందిస్తోంది. ఇప్పటికే టాటాలు బీఎస్ఎన్ఎల్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేసేపనిలో వేగంగా సాగుతుండగా.. వేల సంఖ్యలో కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు టవర్ల ఏర్పాటు మరోపక్క కొనసాగుతోంది. త్వరలో కంపెనీ తన కస్టమర్లకు సూపర్ స్పీడ్ 4జీని అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తుండగా.. 5జీని కూడా అందుబాటులోకి తెచ్చే పనిలో ఉంది.

**మారుతున్న సిమ్ కార్డ్ నిబంధనలు..**

డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ ట్విట్టర్ ద్వారా ప్రకటించిన మార్గదర్శకాల ప్రకారం.. ఇకపై సిమ్ కార్డుల కోసం కొత్త రూల్స్ అందుబాటులోకి రానున్నాయి. వ్యక్తుల అధికారిక పత్రాలు దుర్వినియోగాన్ని, మోసాలకు ఉపయోగించటాన్ని అరికట్టేందుకు మార్పులు తీసుకొస్తోంది. దీని ద్వారా టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ వినియోగదారుల కోసం ఈ - కెవైసీ, సెల్ఫ్ కెవైసీని ప్రవేశపెట్టింది. అలాగే సులభంగా ప్రీపెయిడ్ నుంచి పోస్ట్ పెయిడ్ యూజర్‌గా మారేందుకు ఓటీపీ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# జాతీయం అంతర్జాతీయం

## అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీ

- కొత్త మద్య విధానంపై కమిటీ కసరత్తు
- వివిధ రాష్ట్రాల పాలసీల వివరాలు సేకరణ
- సిఎం చంద్రబాబుతో చర్చించిన కేబినేట్ కమిటీ
- గతంలో జె బ్రాండ్‌తో రాష్ట్ర ఆదాయం దోపిడీ
- నేడు కేబినేట్ ముందుకు మద్యం విధానం
- వివరాలు వెల్లడించిన మంత్రుల కమిటీ



అమరావతి, సెప్టెంబర్17 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. కొత్త మద్యం విధానంపై కీలక విషయాలను మంత్రివర్గ ఉపసంఘం మీడియా సమావేశంలో వెల్లడించింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్, కొండపల్లి శ్రీనివాస్‌లు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించామని వారు తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తామన్నారు. కొత్త మద్యం పాలసీని బినెట్ ముందుపెడతామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది.

ఏపీలో మద్యం విధానం పై ఏర్పాటైన సబ్ కమిటీ అయిదుగురు మంత్రులతో సీఎం ఏర్పాటు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గతంలో మద్యం వ్యవస్థను వారి గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారని ఆయన అన్నారు. 70 శాతం మందితో ఎస్ఈబీ అని పెట్టి ఎన్‌ఫోర్స్‌మెంట్ లేకుండా చేశారన్నారు. ప్రభుత్వ షాపుల్లో జే బ్రాండ్‌లను మాత్రమే అందుబాటులో ఉంచి విచ్చలవిడిగా దోచేశారని ఆరోపించారు. మద్యపాన నిషేదం అని దశలవారీగా ఎత్తేస్తామని చెప్పి పదేపదే మాటమార్చారన్నారు. విపరీతమైన రేట్లు పెట్టి సామాన్యులను అప్పులు పాలు చేశారని.. సామాన్యుల ఆదాయాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఈ దోపిడీ ఆదాయం వారి జేబుల్లోకి వెళ్ళిపోయిందని.. అర్హత లేని వ్యక్తిని డిప్యూటేషన్‌పై తెచ్చి దోచేశారని ఆరోపించారు. నాసిరకం అయిన బ్రాండ్స్ తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్నారని, చాలామంది అనారోగ్యం పాలయ్యి చాలామంది మృత్యువాత పడ్డారని అన్నారు. డిస్టలరీల వ్యవస్థను మొత్తం వారి చేతుల్లోకి తీసుకున్నారు. షాపులలో 150 ది ఉందా 200 ది ఉందా అని అడగాల్సి వచ్చింది. నాశిరకం మద్యం తాగలేక నాటుసారా, ఎన్‌డీపీఎల్‌లకు వెళ్లిపోయారు.తెలంగాణ, తమిళనాడు, ఒడిశా నుండి ఎక్కవ మద్యం రాష్ట్రానికి వచ్చింది. 1994 తరువాత ఏపీలో పాలసీ దేశానికే ఆదర్శం అయ్యింది. ఇప్పుడు ఆరు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ పాలసీ, టాక్సేషన్ విధానంపై అధ్యయనం చేశాం. కల్లుగీత కార్మికులకు 10శాతం షాపులు ఇస్తామని చెప్పాము. ఈరోజు నాల్గవ సమావేశం అయ్యింది. రేపు క్యాబినెట్ ముందు మా ప్రతిపాదనలను సరసమైన ధరలకు నాణ్యంమైన మద్యం అందించాలని నిర్ణయించాం. రేట్లు పెంచడం వల్ల చాలామంది గంజాయికి, డ్రగ్స్‌కు డైవర్ట్ అయ్యారు.మరోవైపు మద్యం నియంత్రణకు కొంత ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మద్యం విధానంపై క్షేత్రస్థాయిలో వివిధ సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నామని, క్యాబినెట్‌లో తమ నివేదికలను సమర్పిస్తామని మంత్రులు తెలిపారు. ఏపీలో నూతన మద్యం విధానంపై సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. గత పాలకులు జే బ్రాండ్ మద్యం తీసుకువచ్చారు. మద్యపానం నిషేధమని మాయమాటలు చెప్పి సొంత బ్రాండ్లు ప్రవేశపెట్టారు. మల్టీ నేషనల్ బ్రాండ్లు రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదాయం పాలకుల జేబుల్లోకి వెళ్లింది. అర్హత లేని వ్యక్తిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాసిరకం బ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయింది. గతంలో ఎక్సైజ్ పాలసీని జేబులు నింపుకోవడానికే వాడుకున్నారు. భవిష్యత్తులో వచ్చే ఆదాయంపై కూడా అప్పులు తెచ్చారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. ఆడబిడ్డల పుస్తెలతాళ్లు తెగడంతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్‌విధానం రావాలని అన్నారు. వివిధ రాష్ట్రాల్లోఅనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం.అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

- ఎపిలో మరోమారు వర్ష హెచ్చరిక

అమరావతి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : ఇటీవల ఏపీలో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. తాజాగా వాతావరణ శాఖ మరోమారు వర్షాలప హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆగ్నేయ దిశగా వాయుగుండం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు పడతాయని ప్రకటించింది. మంగళ, బుధ, గురు వారాల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

## కంగనా రనౌత్‌కు కోర్టు నోటీసులు!



ఛండీఘర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు చండీగఢ్ కోర్టు షాక్ ఇచ్చింది. విచారణకు జిల్లా కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కంగనా కొత్త సినిమా ఎమర్జెన్సీపై దాఖలైన పిటిషన్‌ను మంగళవారం కోర్టు విచారించింది. ఈ సందర్భంగా నోటీసులు జారీ చేసింది. డిసెంబర్ 5న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కంగనాకు వ్యతిరేకంగా జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చండీగఢ్ ఎస్ఎస్పీని పిటిషన్ కోరారు. కంగనాపై జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అడ్వకేట్ రవీందర్ సింగ్ బస్సీ పిటిషన్ దాఖలు చేశారు. కంగనా రనౌత్ కొత్త చిత్రం ఎమర్జెన్సీ సెప్టెంబర్ 6న విడుదల కావాల్సి ఉండగా.. నిషేధాన్ని ఎదుర్కొంటున్నది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా సినిమా తెరకెక్కుతున్నది. ఇప్పటికే ట్రైలర్ సైతం విడుదలైంది. మూవీ ద్వారా కంగనా సిక్కుల ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నించిందని అడ్వకేట్ రవీందర్ సింగ్ బస్సీ ఆరోపించారు.

కంగనా చరిత్ర చదవకుండానే సిక్కులను నెగెటివ్‌గా చూపించిందని ఆరోపించారు. ఈ క్రమంలో మండి ఎంపీపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పిటిషన్‌లో కంగనాతో పాటు స్క్రీన్ ప్లే రైటర్ రితేష్ షా, జీ స్టూడియోలను సైతం ప్రతివాదులుగా చేర్చారు. ఇదిలా ఉండగా.. ఎమర్జెన్సీ సినిమా విడుదలపై నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ మొహాలీకి చెందిన గురీందర్ సింగ్, గుర్మోహన్ సింగ్ పంజాబ్, హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చిత్రంలో సిక్కులను తప్పుగా చిత్రీకరించారని ఆరోపించారు. సినిమా అలాగే విడుదలైతే సిక్కుల మనోభావాలు దెబ్బతింటాయని.. ఉద్దేశపూర్వకంగా సిక్కుల ప్రతిష్టను దిగజార్చాలనే ఉద్దేశ్యంతో సినిమా తీశారని ఆరోపించారు. నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి.. అందులో ఎస్‌జీపీసీ సభ్యులకు చోటు కల్పించాలన్నారు. విడుదలకు ముందే వారికి చిత్రాన్ని చూపించి.. వివాదాస్పద సన్నివేశాలను తొలగించి.. ఆ తర్వాత విడుదల చేయాలని పిటిషన్‌లో కోరారు.

## చైనా జాతీయుడికి బెయిల్‌కు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : చైనా జాతీయుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్‌పై ఉన్న ఆరోపణలు తీవ్రమైనవని పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ చైనీస్ సిటిజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం విచారించింది. నేరం తీవ్రత దృష్ట్యా బెయిల్‌ను ప్రస్తుతానికి పరిగణలోకి తీసుకోలేమని చెప్పింది. అలహాబాద్ హైకోర్టు జులై 31న ఇచ్చిన ఆదేశాలపై చైనా పౌరుడు రెన్ చావో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

వీసా గడువు ముగిసిన తర్వాత దేశంలోనే ఉంటూ అంతర్జాతీయ క్రైమ్ రాకెట్‌ను నడుతుపుతున్నాడని.. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని చావోపై ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో చావోకు అలహాబాద్ హైకోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. భారత్‌లో వ్యాపారం చేసేందుకు వచ్చిన విదేశీయులు భారతీ చట్టాల ప్రకారం.. జవాబుదారీగా ఉండాలని.. నేర విచారణను ఎదుర్కొంటున్న వ్యక్తి భారత కోర్టుల్లో విచారణ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైకోర్టు బెయిల్ పిటిషన్ విచారణ సమయంలో స్పష్టం చేసింది. చైనా జాతీయుడి తరఫున న్యాయవాది పీఎన్ పూరి వాదనలు వినిపించారు.

చావో 18నెలలుగా జైలులో ఉంటున్నాడని తెలిపారు. ఆరు నెలల తర్వాత తాజాగా బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని.. హైకోర్టు పరిశీలన ప్రభావితం చేయకుండా మెరిట్‌పై నిర్ణయం తీసుకోవచ్చని ధర్మాసనం పేర్కొంది. మోసం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర ఆరోపణల కింద రెన్ చావోను నోయిడా పోలీసులు 2022, జూలై 9న అరెస్టు చేశారు. చావోపై యూపీ పోలీసులు విదేశీయుల చట్టం కింద అభియోగాలు మోపారు. ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఈ-ఎఫ్ఐఆర్ నివేదికను తారుమారు చేశాడని ఆరోపణలున్నాయి. ఈ-వ్యవస్థతో విదేశీ పౌరులు భారత ప్రభుత్వ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం ఉండదు.

## చైనాలో 'బెబింకా' బీభత్సం



బీజింగ్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : 75 ఏండ్లలో ఎన్నడూ లేనంత భీకరమైన తుఫాన్ చైనాను తాకింది. సోమవారం ఉదయం టైఫూన్ 'బెబింకా' చైనా ఆర్థిక రాజధాని షాంఘైలో తీరాన్ని దాటింది. దాదాపు 2.5 కోట్ల జనాభా కలిగిన షాంఘై నగర జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. ఇక్కడి జాతీయ రహదారుల్ని మూసేయించారు. షాంఘైలో రెండు విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన విమానాలన్నీ రద్దయ్యాయి. విమాన ప్రయాణికులకు తాత్కాలిక బస ఏర్పాటుచేసినట్టు అధికారులు ప్రకటించారు. ఆది, సోమ రెండు రోజులపాటు షాంఘై రైల్వే స్టేషన్ ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసింది. తూర్పు చైనాలోని అహూయి ప్రావిన్స్‌కు లెవల్-4 స్థాయి, షాంఘై, ఝిజియాంగ్ నగరాలకు లెవల్-3 ప్రమాద హెచ్చరికలు జారీచేసినట్టు 'జిన్హువా' న్యూస్ ఏజెన్సీ తెలిపింది. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో 4,14,000 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# ఏఐటీయుసిపై అనవసరపు విమర్శలు మానుకోవాలి..

- హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్అహ్మద్‌కు సూచించిన నాయకులు..
- వరద బాధితులకు సహాయంలో రాజకీయాలు అవసరం లేదు..
- కోడ్ ఆఫ్ డిసీప్లేన్ ననుసరించి పనిచేయాలి..
- క్వార్టర్‌ల జనరల్ కౌన్సెలింగ్ కోర్టు పరిధిలో ఉన్నందున ఆలస్యం అవుతుంది..
- ఈ.పి. ఆపరేటర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పై మరియు నాయకుల పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని, లేకుంటే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి గెలిచి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం, ఆర్.ఎల్.సి గుర్తింపు పత్రం ఈ నెల 9న ఏఐటీయుసి నాయకులకు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయంలో హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ ఏఐటీయుసి కి ఇచ్చిన గుర్తింపు పత్రం చెల్లదని లేకుంటే సొమ్మ బిళ్ళ అని వెటకారంగా, విజ్ఞత లేకుండా మతి భ్రమించి మాట్లాడడం సిగ్గుండాలని వారు విమర్శించారు. యాజమాన్యం,ఆర్.ఎల్.సి ఇచ్చిన గుర్తింపు పత్రం ఏఐటీయుసి కి ఇస్తే చెల్లదని, ఓడిపోయిన హెచ్చెమ్మెస్ కు ఇస్తే చెల్లుతుందా అని వారు ప్రశ్నించారు. వరద బాధితులకు సహాయం విషయం లో యాజమాన్యం గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం మరియు అధికారుల సంఘం కు రికవరీ కోసం నోటీసు ఇచ్చారని, దాని పై సంఘాల అభిప్రాయం కోరారని, దాని పై ఏఐటీయుసి కార్మికులకు చెప్పి రికవరీ చేయాలని సూచించడం జరిగిందని, గతంలో ఎన్నో సార్లు వరద బాధితులకు సహాయం చేసిన చరిత్ర సింగరేణి కార్మికులకు ఉందని, దాని పై హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ రాజకీయం చేస్తూ కార్మికులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. గెలిచిన సంఘాలకు నోటీసులు ఇవ్వకుంటే ఓడిన సంఘాల కు వరద బాధితులకు సహాయం కోసం ఇస్తదా అని వారు ప్రశ్నించారు. ఏదైనా కోడ్ ఆఫ్ డిసీప్లేన్ ననుసరించి నిర్ణయాలు జరుగుతాయని, అందులో ఎలాంటి భేషజాలు లేవని వారు పేర్కొన్నారు. క్వార్టర్ ల జనరల్ కౌన్సెలింగ్ ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నందున ఆలస్యం అవుతుందని, అది కూడా త్వరలో పరిష్కారం అయ్యే విధంగా ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని వారు తెలిపారు. సింగరేణి లో ఈ.పి.ఆపరేటర్ల సమస్యలను అక్టోబర్ లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. దీపావళి బోనస్ గురించి ఈ నెల చివర్లో కోల్ కతా లో జరిగే స్టాండర్డైజేషన్ సమావేశంలో లక్ష రూపాయలు చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం తో కోల్ ఇండియా లో వేజ్ బోర్డు మెంబర్ గా ఏఐటియుసి పర్మనెంట్ మెంబర్ అని వారు తెలిపారు, హెచ్చెమ్మెస్ ఆల్టర్ నేట్ మెంబర్ అని వారు తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించే సత్తా ఏఐటియుసి కి మాత్రమే ఉందనే విషయాన్ని ఆయన గ్రహించి, ఏఐటియుసి పై అవాకులు చవాకులు, దుష్ప్రచారం చేస్తూ కార్మికుల ను తప్పుదోవ పట్టించే విధంగా హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ మానుకొని, తన మానసిక స్థితిని మెరుగు పరుచుకుని మసలు కోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు జూపాక రాంచందర్, ఎస్ వెంకట్ రెడ్డి, ఎం.ఎ. గౌస్, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, ఎజ్జ రాజయ్య, ఇనుముల రాజమెగిలి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, పడాల కనకరాజు, బుర్ర భాస్కర్, మాటేటి శంకర్, కలవల జగన్ ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటిన రమేష్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, డిఎఫ్వో నిఖిత, అధికారులు నారాయణ, మధు కృష్ణ పాల్గొన్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రెడ్డి పేట, ఇసాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఉద్యోగులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి, తెలంగాణ ప్రగతిని తెలియజేస్తూ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేశారు. నృత్యాలు చేసిన విద్యార్థులను తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ అభినందించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం విశ్వకర్మ జయంతి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు. శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ చేసిన సేవలను కొనియాడారు. ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా, ఇన్చార్జ్ బీసీ అభివృద్ధి అధికారి చందర్, వసతి గృహాల సంక్షేమ అధికారులు చక్రధర్, నరేష్, సునీత, పవన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవం..




**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక శారదానగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ విముక్తికోసం గొప్ప త్యాగాలు చేసిన వారిని స్మరిస్తూ, తెలంగాణ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాక, అధ్యాపకేతర, విద్యార్తులు పాల్గొన్నారు.

# రామగుండం జనరల్ ఆసుపత్రి.. సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో..

**- కాంట్రాక్ట్ పద్ధతిలో 23 మంది వైద్యులు విధుల్లో చేరిక..**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ..**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం జనరల్ ఆసుపత్రి..సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కాంట్రాక్ట్ పద్ధతుల్లో 23 మందు వైద్యులు విధుల్లో చేరారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 16 నుంచి ఆగస్టు 30 వరకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలో మొత్తం 36 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, 23మంది అభ్యర్థులు విధులలోచేరడం జరిగిందన్నారు. 1 అసోసియేట్ ప్రొఫెసర్, 11 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 4 సీనియర్ రెసిడెంట్, 7 మంది ట్యూటర్..డ్యూటీ మెడికల్ అధికారులు విధులలో చేరారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అంతర్విభాగాల వార్షిక క్రీడలు ప్రారంభం..

గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీ-1 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపీఎస్ అండ్ జీఎ) ఆధ్వర్యంలో అంతర్విభాగల వార్షిక క్రీడా పోటీలు 2024-25 ప్రారంభించారు. మంగళవారం పోటీలను ఆర్జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ ఆదేశాల మేరకు పోటీలను ప్రారంభించారు. ఇందులో భాగంగా వాలీబాల్ పోటీలను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఏజెంట్ జిడికే.11 గ్రూప్ చిలక శ్రీనివాస్, (డబ్ల్యుపీఎస్ అండ్ జీఏ) చీఫ్ కొ-ఆర్డినేటర్, డీజీఎం (పర్సనల్) మేనేజర్ కిరణ్‌బాబు హాజరయ్యారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. పోటీలను జిడికే.1 గ్రూప్..జిడికే.11 గ్రూప్..పలు డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపర్చాలని, ఆటలు ఆడటం వలన ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం కలిగి శారీరక శ్రమను మరిచిపోవడానికి ఇది ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల వలన జీవితంలో సాదించాలనే తపన, పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ప్రతి ఒక్కరిలో గెలుపొందలనే పోటీ తత్వం, తపన క్రమ శిక్షణ అలవర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతికుమార్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డి.వై.ఎస్.సి వరప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి,స్పోర్ట్స్ కోచ్‌లు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.






# బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా చూడాలి

**●సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) వెంకటేశ్వర్ రెడ్డి**

యైటింక్లయిన్ కాలని, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) జీ. వెంకటేశ్వర్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఓసీపీ-3ని సందర్శించి క్వారీ లోనికి దిగి ఓసిపి-3లో ఆఫ్ లోడింగ్ పనులు నిర్వహిస్తున్న ఆర్వీఆర్ పనులను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఓవర్ బర్డన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ గనులకు కేటాయించిన రోజువారి నిర్దేశిత లక్ష్యలను సాధించాలని, దానికి సంబంధించి అన్ని ప్రణాళికలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలన్నారు. అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి కృషి చేయాలని, ఉత్పత్తి అయిన బొగ్గును త్వరగా వినియోగదారులకు అందించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏరియా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నరసింగరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన మహోత్సవం

**నృత్యాలు ఆటపాటలతో గణేష్ ని తోడుకొని వెళ్లిన భక్తులు**

**గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు చేసిన మున్సిపల్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపల్ లో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి సోమవారం నిమజ్జనం స్థానిక పెద్ద చెరువు వద్ద నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ పుష్పలత దంపతులు ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ దంపతులు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,మున్సిపల్ కౌన్సిలర్లు అనుమాల అరుణ బాపురావు ,పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి ,నిషాద్, రఫీక్ ,చింతల సునీత ,రాజు, గుర్రాల శ్రీనివాస్ ,దున్నపోతుల రాజయ్య ,రేవల్లి తిరుపతి ,సిద్ధ తిరుపతి ,కూకట్ల గోపి, వేగోళం అబ్బయ్య గౌడ్, వేగోళం శంకర్ గౌడ్ ,కోట శ్రీనివాస్ ,తొర్రి కొండ ప్రభాకర్ ,వర ప్రదీప్ ,అమిరి శెట్టి తిరుపతి ,రాజలింగం ,మాజీ ఎంపీపీ బాలాజీ రావు ,మాజీ ఎంపీటీసీ తిప్పారపు దయాకర్, రైస్ మిల్లర్స్ నగునూరి అశోక్ ,కుమార్ ,పల్ల మురళీధర్ ,అల్లంకి సత్యనారాయణ ,అల్లంకి ఆనందం తోపాటు రజక సంఘం నాయకులు వైశ్య సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తు న వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు కోలాటాలతో నృత్యం చేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సిఐ సుబ్బారెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ హోం గార్డ్స్ వారి భద్రత ఏర్పాటు చేశారు. రామగుండం కమిషనర్ శ్రీని వాస్ ,గణేష్ నిమజ్జన పెద్ద చెరువును సందర్శించారు. సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

# తెలంగాణ వ్యతిరేకి సీఎం రేవంత్‌రెడ్డి..

- తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిస్తే ఊరుకోం..
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ విగ్రహ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు..
- తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్..
- కేసీఆర్ హయాంలోనే దేశానికే ఆదర్శం తెలంగాణ..
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు చందర్.



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిస్తే చూస్తు ఊరుకోమని..రాష్ట్ర రాజధానిలో సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ఉండగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని తెలంగాణ ప్రజలందరు ఖండిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ సెంటిమెంట్ తో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని,కేసీఆర్ ముఖ్యమంత్రి అయినా తరువాత మళ్లీ అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తామన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ కించపరుస్తుందన్నారు. ఈ ప్రాంతాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట ఆవిష్కరించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను ఏర్పాటు చేయడం... ఇక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో సచివాలయం నిర్మాణం తో పాటు భారీ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు చైతన్యం కావాలన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరాన్ని భారత దేశానికే ఆదర్శం నగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దన్నారు. కేటీఆర్ హుస్సేన్ సాగర్ తెలంగాణ కోసం ఇటువంటి అమరవీరుల స్థూపం, చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఎర్పాచేశారన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్‌ను తిరిగి సీఎంగా చేసేందుకు అందరం కంకణ బద్ధులం అవుతామని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ బూనారు. కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి కల్వచర్ల కృష్ణవేణీ, గాధం విజయ, నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, బోడ్డు రవీందర్, అచ్చే వేణు, నారాయణదాసు మారుతి,బోడ్డుపల్లి శ్రీనివాస్,తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, వడ్లూరి రాములు అవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యారెడ్డి, రమ్యయాదవ్, కిరణ్, రామరాజు,గుంపుల లక్ష్మి, అల్లం అయిలయ్య, కిరణ్, విజయలక్ష్మి, రమాదేవి, అదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వేస్టేషన్‌లో వందేభారత్‌ను ప్రారంభించిన ఎంపీ వంశీకృష్ణ..



**రామగుండం, జనంసాక్షి :** రామగుండం రైల్వేస్టేషన్‌లో వందేభారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు. పచ్చ జెండా ఊపి వందే భారత్‌ను ప్రారంభించారు. రామగుండం మేయర్ అనిల్‌కుమార్, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి, రైల్వే అధికారి రాజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. రామగుండం రైల్వే స్టేషన్లో వందే భారత్ హాల్టింగ్ ఏర్పాటు సంతోషకరమన్నారు. కాకా వెంకటస్వామి చేసిన సేవలను గుర్తించి నన్ను ఎంపీగా గెలిపించారని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సింగరేణి హబ్ అని..సింగరేణి డ్రెస్సులో వెళ్లి నేను మొదటిసారిగా ప్రమాణ స్వీకారోత్సవం చేయడం చాలా గర్వంగా అనిపించిందన్నారు. పార్లమెంట్ పరిధిలో వందే భారత్ హాల్టింగ్ ఇవ్వాలని పార్లమెంటులో రైల్వే శాఖ మంత్రిని కోరానన్నారు. సింగరేణి సంస్థ ద్వారా రైల్వేకు 2.60 లక్షల ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. 10 వేల కోట్లకు పైగా సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతం నుంచే సహకారం అందిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు పాలన అందిస్తున్నామన్నారు. గతంలో వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్నప్పుడు అజ్మీ ఇంటర్సిటీ ట్రైన్‌లకు పార్లమెంట్ పరిధిలో హాల్టింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాక వెంకటస్వామి మనవడిగా నన్ను ఎంపీగా గెలిపించిన పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని వంశీ కృష్ణ అన్నారు.

# ఉమెన్స్ క్రికెటర్లకు ఐసీసీ గుడ్‌న్యూస్..!

## టీ20 వరల్డ్ కప్‌లో మెన్స్‌తో సమానంగా ప్రైజ్‌మనీ




ప్రపంచకప్ ప్రైజ్ మనీ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నది. వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరిగిన 20టీ వుమెన్స్ ప్రపంచకప్ జరుగనున్నది. ఈ క్రమంలో వుమెన్స్ క్రికెటర్లకు శుభవార్త చెప్పింది. ప్రపంచకప్‌లో మెన్స్ క్రికెటర్లతో సమానంగా వుమెన్స్ క్రికెటర్లకు సైతం ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఇకపై టీ20 టైటిల్‌ని నెగ్గిన జట్లు 23.40లక్షల అమెరికన్ డాలర్లు ప్రైజ్‌మనీ దక్కనున్నది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు 19.60కోట్లు. గతేడాది దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన వుమెన్స్‌టీ 20 ప్రపంచకప్ నెగ్గిన జట్టుకు రూ.8.37కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. ఈ ఏడాది అమెరికా, వెస్టిండిస్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా మెన్స్ జట్టుకు రూ.23.40లక్షల అమెరిన్ డాలర్ల ప్రైజ్‌మనీ లభించిన విషయం తెలిసిందే. తాజాగా జరిగే వుమెన్స్ టీ20 విజేతకు సైతం అంతే మొత్తంలో ప్రైజ్‌మనీ దక్కబోతున్నది. గతేడాదితో పోలిస్తే ప్రైజ్‌మని 134శాతం పెరిగినట్లయ్యింది. ఐసీసీ జూలై 2023లో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ప్రైజ్‌మనీపై నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ తాజా నిర్ణయంతో క్రికెట్ వరల్డ్ కప్‌లో మెన్స్, వుమెన్స్ జట్టుకు సమానంగా ప్రైజ్‌మని ఇచ్చే తొలి క్రీడగా క్రికెట్ నిలిచింది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ఇప్పుడు 1.7 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే రూ.14.24కోట్లు ఇవ్వనున్నారు. గతంలో రన్నరప్‌కు రూ.4.18కోట్లు దక్కేది. రన్నరప్ ప్రైజ్ మనీ సైతం 134 శాతం పెరగడం విశేషం. సెమీఫైనల్స్‌లో ఓడిన జట్లకు, గ్రూప్ దశలో నిష్క్రమించిన జట్లకు సైతం ప్రైజ్‌మనీని ఐసీసీ పెంచింది.

# టీమిండియా చరిత్ర..!

## ఆసియా చాంఫియన్స్ హాకీ ట్రోఫీ విజేత భారత్



భారత హాకీ జట్టు చరిత్ర సృష్టించింది. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీని నెగ్గింది. వరుసగా రెండోసారి టైటిల్‌ని నిలుబెట్టుకున్న టీమిండియా.. మొత్తం ఐదుసార్లు ట్రోఫీని నెగ్గింది. ఫైనల్ మ్యాచ్‌లో చైనాపై 1-0 తేడాతో విజయం సాధించింది. ఫైనల్‌లో జుగ్‌రాజ్ సింగ్ నాల్గో క్వార్టర్‌లో తొలి గోల్‌ను చేయడంతో టీమిండియా ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వకుండా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం కప్‌ని సొంతం చేసుకున్నది. ఆసియా ఛాంపియన్స్ హాకీ టైటిల్‌ని భారత్ ఇప్పటి వరకు ఐదుసార్లు నెగ్గింది. ఆ తర్వాత పాక్ మూడుసార్లు ట్రోఫీని కైవసం చేసుకున్నది. 2021లో దక్షిణ కొరియా టైటిల్‌ని నెగ్గింది. చైనా ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా అత్యుత్తమంగా ఫైనల్‌కు చేరింది. భారత్ గ్రూప్ దశలో జపాన్‌ను 5-1 తేడాతో ఓడించింది. చైనాను 3-0, మలేషియాపై 8-1, దక్షిణ కొరియాను 3-1, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై ఉత్కంఠ పోరులో 2-1 తేడాతో విజయం సాధించింది. సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాపై 4-1 తేడాతో విజయం సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు చరిత్రలో తొలిసారిగా వరుసగా బ్యాక్ టు బ్యాక్ ఎడిషన్స్‌లో టైటిల్స్‌ను నిలబెట్టుకున్నది. గతేడాది చెన్నైలో జరిగిన సమ్మిట్‌లో మలేషియాను 4-3తో ఓడించి సొంతగట్టపై టైటిల్‌ను నెగ్గింది. గతంలో 2021, 2016లో భారత్ ట్రోఫీని నెగ్గింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏడు గోల్స్‌తో పోటీలో అత్యధిక గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా నిలువగా.. దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ జి-హున్ అగ్రస్థానంలో నిలిచాడు.



# 9 వికెట్లు తీసిన అర్జున్ టెండూల్కర్

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్.. ప్రస్తుతం గోవా జట్టు తరపున తన ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్నాడు. తాజాగా జరిగిన కే తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నమెంట్ మ్యాచ్‌లో అతను కీలక రోల్ ప్లే చేశాడు. కర్నాటకతో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 9 వికెట్లు తీసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో గోవా జట్టు ఇన్నింగ్స్ 189 రన్స్ తేడాతో కర్నాటకపై విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో అర్జున్ 13 ఓవర్లలో 41 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. కర్నాటక జట్టు 36.5 ఓవర్లలో కేవలం 103 రన్స్ చేసి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది. ఆ తర్వాత గోవా భారీ స్కోర్ చేసింది. గోవా జట్టు 413 రన్స్ చేసింది. అభినవ్ తేజ్రానా 109, మంథన్ కుటాకర్ 69 రన్స్ చేశారు. 310 రన్స్ వెనుకబడి ఉన్న కర్నాటక జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో 30.4 ఓవర్లలో 121 రన్స్ చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో అర్జున్ టెండూల్కర్ 13.3 ఓవర్లలో 46 రన్స్ చేసి 4 వికెట్లు తీసుకున్నాడు.




# రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్ కోచింగ్ తీరులో తేడాలున్నాయి..!

బంగ్లాదేశ్‌తో భారత జట్టు రెండు మ్యాచులు ఆడబోతున్నది. ఈ నెల 19న తొలి టెస్ట్ చెన్నైలోని ఎం చిదరంబరం స్టేడియంలో ప్రారంభంకానున్నది. రెండోటెస్ట్ కాన్పూర్ వేదికగా జరుగనున్నది. ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు కెప్టెన్ రోహిత్ శర్మ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో కలిసి పని చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశాడు. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్, గంభీర్‌కు మధ్య తేడాలను తెలిపాడు. ద్రవిడ్ కోచింగ్ శైలికి, గంభీర్ కోచింగ్ తీరులో తేడాలున్నాయని చెప్పారు. గంభీర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని హిట్‌మ్యాచ్ చెప్పుకొచ్చాడు. మంగళవారం మీడియాతో రోహిత్ శర్మ మాట్లాడుతూ.. రాహుల్ ద్రవిడ్, విక్రమ్ రాథోడ్, పరాస్ మాంబ్రే ఓ భిన్నమైన జట్టు, కొత్త సహాయక సిబ్బంది భిన్నమైన విధానాన్ని తీసుకురావడం ఆమోదయోగ్యమైందేనని చెప్పాడు. కొత్త కోచింగ్ స్టాఫ్ స్టయిల్ వేరుగా ఉన్న సమస్యలేదని చెప్పాడు. మంచి అవగాహన కలిగి ఉండడం ముఖ్యమని చెప్పాడు. కోచ్‌గా గౌతమ్ గంభీర్ జులైలో బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం టీమిండియా తొలి టెస్ట్ సిరీస్ ఆడబోతున్నది. భారత జట్టు చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్‌తో చివరి టెస్ట్ ఆడింది. మళ్లీ సుదీర్ఘ విరామం అనంతరం జట్టు టెస్ట్ క్రికెట్ ఆడబోతున్నది. మ్యాచ్‌కు చాలా సమయం తర్వాత టెస్ట్ క్రికెట్ ఆడుతుండగా..? ఈ విరామం ఆటపై ప్రభావం చూపుతుందా? అని హిట్‌మ్యాన్‌ని ప్రశ్నించగా.. పెద్దగా ప్రభావం చూపదని చెప్పుకొచ్చాడు. ఇంతకు ముందు ఇలాగే జరిగిందని.. పరిస్థితి అనుగుణంగా సులభంగా మారుతూ వస్తామని పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా.. చాలాకాలం తర్వాత టీమిండియా టెస్ట్ క్రికెట్ ఆడుతున్న నేపథ్యంలో బీసీసీఐ చెన్నైలో చిన్న క్యాంప్‌ని ఏర్పాటు చేసింది. చాలాకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉన్న ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీలో ఆడేందుకు చెన్నైకి చేరుకున్నారు.

# టీ20 ఏమీ చిన్న ఫార్మాట్ కాదు..!

## ఈసారి ఒత్తిడిని జయిస్తాం



అంతర్జాతీయంగా అన్ని ఫార్మాట్లలో అదరగొడుతున్న భారత మహిళల జట్టు టీ20 వరల్డ్ కప్ కలను నిజం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. మెగా టోర్నీ కోసం బెంగళూరులో టీమిండియా 10 రోజుల క్యాంప్‌లో కఠోర సాధన చేస్తోంది. ఈమధ్యే ఆసియా కప్‌లో ట్రోఫీ చేజార్చుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన పొట్టి ప్రపంచకప్ ముందు మానసిక సన్నద్ధతపై దృష్టి పెట్టింది. ఇదే విషయాన్ని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మీడియా సమావేశంలో వెల్లడించింది. అందరూ టీ20 ఫార్మాట్ అనగానే.. చాలా చిన్నది అనుకుంటారు. కానీ, ఒక రోజులో మేము 40 ఓవర్లు ఆడుతాం. ఈ ఫార్మాట్‌లో ఆఖరి 4-5 ఓవర్లు చాలా కీలకం. ఈ ఓవర్లలో మానసికంగా ధృఢంగా ఉన్న జట్టునే విజయం వరిస్తుంది. గత కొన్ని ఏండ్లుగా మేము మానసికంగా బలంగా ఉండడంపై సాధన చేస్తాం. ఇంతకుముందులా ఒత్తిడికి తలొగ్గము అని హర్మన్‌ప్రీత్ తెలిపింది. టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా టైటిల్ కోసం నిరీక్షిస్తూనే ఉంది. 2020లో ఫైనల్ చేరినా ఒత్తిడికి లోనై ఆస్ట్రేలియా చేతిలో 85 పరుగుల తేడాతో ఓడి విశ్వ విజేత అయ్యే అవకాశం చేజార్చుకుంది. అంతేకాదు 2022 కామన్‌వెల్త్ గేమ్స్‌లోనూ మళ్లీ టీమిండియాకు ఆసీస్ చెక్ పెట్టింది. అప్పుడు 9 పరుగుల తేడాతో ఓటమి ఎదురైంది. తాజాగా ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక హర్మన్‌ప్రీత్ సేనకు షాకిచ్చి తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. ఈ అనుభవాల నుంచి పాఠం నేర్చుకుంటేగానీ భారత మహిళల జట్టు టీ20 వరల్డ్ కప్ కల నిజం కాదనేది విశ్లేషకుల అభిప్రాయం. టీ20 వరల్డ్ కప్ ఈసారి యూఏఈ వేదికగా అక్టోబర్ 3న మొదలవ్వనుంది.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాల్సిన బాధ్యత అధికారులదే

## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను సత్వరమే అర్హులకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ లో సమీపంలోని పాలకొండ వద్ద ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్షించారు. అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాపాలనను జరుపుకుంటున్నామని, ప్రజలకు ప్రజాపాలనను పునరంకితం చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే విజ్ఞాపనలకు సత్వర పరిష్కారం చూపించాలన్నారు. ప్రతి అధికారి తన పరిధిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెప్పారు. ప్రత్యేకంగా అర్హులకు పథకాలను జాప్యం లేకుండా చేరువ చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. అనంతరం మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలు, విధులను సక్రమంగా నిర్వర్తించాలని ,వారి శాఖలకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు సంబంధించిన తాగు నీరు, విద్యుత్ వంటి మౌలిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, అధికారులు ఈ అంశాల పట్ల తక్షణమే స్పందించాలని కోరారు. అనంతరం జడ్చర్ల శాసనసభ్యులు జే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన అన్ని అంశాల పట్ల అధికారులు సత్వర చర్యలు తీసుకొని ప్రజలకు మేలు జరిగేలా చూడాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కు జిల్లా అధికార యంత్రాంగం త్వరితగతిన స్పందించి నష్టాన్ని నివారించుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కౌడిపల్లి సిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

**కౌడిపల్లి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**



మెదక్ జిల్లా కౌడిపల్లి సిహెచ్‌సి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి శ్రీరామ్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలస్వత్వం వహించిన ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కౌడిపల్లి మండలం సిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిహెచ్సిలో సంబంధిత అధికారులు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా శ్రీ కే రమేష్, రాధాకృష్ణ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్, అబ్దుల్ షకీల్ హాజర పట్టికలో సంతకం చేసి విధులకు హాజరు కావడం లేదని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల బాధ్యత రాహితంగా వ్యవహరిస్తున్న వారిని రమేష్,రాధాకృష్ణ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ అబ్దుల్ షకీల్,మల్టీపర్పస్ హెల్త్ ఎడారికేషన్ ఆఫీసర్ వీరి ముగ్గురిని సస్పెండ్ చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, ఆకస్మిక పర్యటనలు చేయడం జరుగుతుందని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానిస్తారా..!

- వ్యవసాయ రంగానికి చేయూత
- రైతులకు మేలు, కూలీలకు ఉపాధి

**వనపర్తి,సెప్టెంబర్17(జనంసాక్షి):**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది.కూలీలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దశంతో అమలు చేస్తున్న ఈ పథకం సుమారు 17 ఏళ్ళుగా కొనసాగుతున్నది. అయితే అధిక పెట్టుబడులు పంటలు సాగు చేయడానికి పెట్టి సరైన దిగుబడులు రాక రైతాంగం సాగు పట్ల అసంతృప్తిగా ఉండడం పరిపాటిగా మారింది. దుక్కులు దున్నిన నాటి నుంచి పంటల నూర్పిళ్ళతో పాటు భూములను చదును చేసే పనులకు కూడా వ్యవసాయరంగంలో కూలీల అవసరమే ఎక్కువగా ఉంటుంది. అందుకే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే కూలీలపై పెట్టే పెట్టుబడి ఖర్చు ఆదా అయి రైతులకు మేలు జరుగుతుంది. దీంతో పంటల వల్ల నష్టం తగ్గడంతో సాగు పట్ల ప్రోత్సాహం లభించినట్లు అవుతుందని వ్యవసాయరంగ నిపుణులు భావిస్తున్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎన్నో ఏళ్ళుగా కేంద్రాన్ని కోరుతున్నాయి.

### కేంద్ర ప్రభుత్వం స్పందన కరువు

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 సంవత్సరాల నుంచి కోరుతూనే ఉన్నాయి.యూపీఏతో పాటు ఎన్ డీఏ ప్రభుత్వాలు కూడా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. కూలీలు ఎక్కువగా ఉపాధి హామీ పనులకు వెళ్తుండటంతో వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతోంది. దీంతో కూలీ రేటు పెరగడంతోపాటు, వ్యవసాయ పనులు సకాలంలో పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యంత్ర పరికరాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చాలా పనులు కూలీల ద్వారానే చేయించాల్సి ఉంటుంది. దీంతో కూలీల కొరత ఏర్పడి రైతులు అగచాట్లు పడుతున్నారు.

### యంత్ర పరికరాలున్నా కూలీలు అవసరమే..

యంత్ర పరికరాలు ఉన్నా బురద మడిలో వరాలు,నారు తీయడం,నాటు వేయడం, కలుపుతీత, మెట్ట పంటల విత్తనాలు విత్తడం, మందులు పిచికారీ చేయడం, పత్తి తీత, వేరుశనగ కాయలు తీయడం, జొన్న, సజ్జ,మొక్క జొన్న కంకులు విరవడం, ఆరబెట్టడం లాంటి పనులెన్నో కూలీలే చేయాల్సి ఉంటుంది. దీంతో కూలీల కొరత ఏర్పడి రైతులు వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అనుసంధానించాలని నీతి ఆయోగ్ 2016లోనే కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎనిమిదేళ్లు గడిచినా ప్రభుత్వం ఆ వైపు దృష్టి సారించడం లేదు. ఉపాధి హామీలో చేపట్టే పొలం పనుల ఖర్చును 75శాతం రైతులు, 25శాతం ప్రభుత్వం భరించేలా సాగు పనులను ఉపాధి హామీలో చేర్చాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం పట్టించుకోకపోవడంతో రైతులకు పాట్లు తప్పడం లేదు.

### కూలీలకు పెరిగిన డిమాండ్

ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ప్రస్తుతం వరినాట్లు, వరిలో, మెట్ట పంటల్లో కలుపు తీయడం, పత్తి తీత తదితర పనులకోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూలీల కొరత ఏర్పడింది. రోజుకు కూలీకి రూ.500 నుంచి రూ.600 ఇస్తేనే పనులకు వచ్చే పరిస్థితి ఉంది. అలా ఇచ్చినా కూలీలు దొరక్కపోవడంతో రైతులు కొన్ని సందర్భాల్లో రవాణా చార్జీలు భరించి దూర ప్రాంతాల నుంచి కూలీలను తరలిస్తున్నారు.

### 50శాతం ఖర్చు భరించేలా అనుసంధానం చేయాలి

పొలం పనులకు అయ్యే ఖర్చులో 50శాతం రైతు భరించేలా, 50శాతం ఉపాధి హామీలో ప్రభుత్వం చెల్లించేలా వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీని అనసంధానం చేయడం వల్ల రైతులకు కొంత ఖర్చు కలిసి రావడంతో పాటు, కూలీలకు ఉపాధి కలుగుతుంది. వ్యవసాయానికి అనుసంధానిస్తే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

### వనపర్తి జిల్లాలో 3.18 లక్షల ఎకరాల భూములు

వనపర్తి జిల్లాలో 3.18 లక్షల పైగా వ్యవసాయం సాగు చేస్తున్న భూములు ఉన్నాయి. లక్ష ఎకరాలకు పైగా కొండలు, గుట్టలున్న పట్టా భూములున్నాయి. 1,42,410 మంది ఉపాధి హామీ పనుల కొరకు నమోదు చేసుకున్న జాబ్ కార్డులు కలిగిన కూలీలు ఉన్నారు. వీరే కాకుండా లక్షా యాభై వేలకు పైగా వ్యవసాయ కూలీలు అదనంగా పని చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అను సంధానం చేస్తే వీళ్ళందరికి పని దొరకడంతో పేదలకు కుటుంబపోషణకు జీవనాధారం దొరకడంతో పాటు రైతాంగానికి కూడా ఆర్థిక పరమైన వెసులుబాటు లభించడం నిర్వివాదాంశం.

# వనపర్తి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా



## నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**వనపర్తి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**

వనపర్తి జిల్లా అభివృద్ధికి అధికారులు బాగా కృషి చేస్తున్నారని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు.మంగళవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి త్వరలో నిర్వహించబోయే దిశా సమావేశానికి ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కే.జి.బి.విల్లో ఉన్న సమస్యలు, విద్యార్థులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఏమైనా ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు ఏమైన ఉంటే జిల్లా కలక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వసతి గృహ వార్డెన్లు, గురుకుల, కేజీబివి. ప్రిన్సిపాల్‌లు అక్కడే ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందే విధంగా చూడాలని సూచించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దరణిలో కొన్ని కొత్త మోడ్యూల్ లు ప్రవేశ పెట్టామని వాటి వల్ల ధరణి సమస్యల పరిష్కారం ఈమేరకు జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సక్షేషన్, మ్యూటేశన్, ఇతరత్రా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు రైల్వే లైన్, జాతీయ రహదారి మంజూరుతో పాటు జిల్లాను అభివృద్ధి పరిచేందుకు అత్యధికంగా నిధులు, పథకాలు అందజేయాలని పార్లమెంట్ సభ్యులను కోరారు. వనపర్తి జిల్లాలో జిల్లా కలక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతున్నారని కొనియాడిన పార్లమెంట్ సభ్యులు జిల్లా అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని, వచ్చే దిశా సమావేశంలో వివరంగా చర్చిద్దామని తెలియజేశారు. రాష్ట్ర షెడ్యూల్డు కులాల కో అపరేటీవ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ ఎన్.ప్రీతం, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మార్కెట్ యార్డు చైర్మన్ బండారు శ్రీనివాస్, కొత్తకోట మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్‌సిఒలు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మలకు కోర్సు






- కరీంనగర్ లోను స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో విశ్వబ్రాహ్మణులకు కోర్సును ప్రవేశపెడతామని, కరీంనగర్ హెడ్ క్వార్టర్ లోను స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... విశ్వకర్మల శ్రమ లేనిదే విశ్వంలో ఏ పనీ జరగదని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మల నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సును ప్రవేశపెడతామని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. కుల వృత్తిదారులకు ఆదాయం కల్పించే మార్గాలను అన్వేషిస్తున్నామని పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కరీంనగర్లో విశ్వకర్మలు భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వ స్థలం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్, విశ్వకర్మ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**

రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రజలకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ... ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పెయి, మేయర్ సునీల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17

# ముమ్మాటికీ విద్రోహ దినమే

- సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రన్న



**వరంగల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** భూమి, భుక్తి , ప్రజల విముక్తి కోసం విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటా స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, బిజెపి, పాలకవర్గ పార్టీలు తెలంగాణ సాయుధ రైతంగ పోరాట చరిత్రను మసి పూసి మారేడుకాయ చేయాలని కుట్రలు చేస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర హీనులుగా మారుతారని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా కేంద్రంలో ని శివనగర్ గోడౌన్ లో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్రలో 1948 సెప్టెంబర్ 17 వీలినం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి విద్రోహ దినమే అంటూ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన "నిరసన సదస్సు" జరిగింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళి అర్పించటం జరిగింది. అనంతరం చంద్రన్న మాట్లాడుతూ 1946 నుండి 51 వరకు తెలంగాణ ప్రాంతంలో సాగిన సాయుధ రైతంగా పోరాటం మరో ఇండియన్ ఎనాన్ గా మారే అవకాశం ఉన్నదని భావించి దేశంలోని నెహ్రూ -పటేల్ సైన్యాలు కుట్రపూరితంగా అణచివేతకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రు పటేల్ సైన్యాలు 1948 సెప్టెంబర్ 14న నైజామును అణచివేసే పేరిట "ఆపరేషన్ పోలో" పేరుతో తెలంగాణ గడ్డపై కాలుమోపి 5వేల మంది కమ్యూనిస్టు విప్లవ యోధులను ,కార్యకర్తలను, ప్రజలను కాల్చి చంపి ప్రజా పోరాటాన్ని రక్తపు టేరులో ముంచిందని అన్నారు. అలాంటి పోరాటాన్ని నేడు బిజెపి, సంఘ పరివార్ మూకలు దేశంలో స్వాతంత్ర ఉద్యమాన్ని వక్రీకరించినట్లే-హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించే కుటిలత్వానికి పూనుకొన్నదని అన్నారు. సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా ఇంఛార్జి కామ్రేడ్ గడ్డం సదానందం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లో ప్రజలు పోరాడి సాధించుకున్న విజయాలను ప్రజలకు దూరం చేశారని అన్నారు. అనంతరం భారత ప్రభుత్వం నైజాం ప్రభువుకు రాజభరణలు,బిరుదులు ఇచ్చి సత్కరించి, తెలంగాణ ప్రజల పోరాటన్ని అవహేళన చేసిందని అన్నారు.అందుకే తెలంగాణ చరత్రలో 1948 సెప్టెంబర్ 17 విమోచనం కాదు, విలీనం కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని అన్నారు. ప్రజలంతా తెలంగాణ పోరాట వీరుల స్ఫూర్తి తో ప్రజావుధ్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, జిల్లా నాయకులు అర్షం అశోక్, మైదాం పాణి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు లు ప్రసంగించగా, డివిజన్ నాయకులు సబిరికాని మోహన్, అర్షం సుధాక ర్, బోల్ల రమేష్, ఎస్. అంకుష్,దార లింగన్న, ఎల్లయ్య , వెంకట స్వామి,చంటి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగం చిరస్మరణీయం

- నాటి పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యం
- వీరయోధులను స్మరించుకోవాలి
- రాష్ట్రప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్




**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) :**

సెప్టెంబరు 17 రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛకై పోరాడిన వీరుల త్యాగం చిరస్మరణీయమని, నాటి పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, వీరయోధులను స్మరించుకోవాలని రాష్ట్రప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళ వారం ప్రజాపాలన దినోత్సవాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన జెం డాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 67 ఏండ్లు అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధిలో ముందం జలో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ 48 గంటల్లోనే రెండు హామీలు నెరవేర్చి ప్రజల మన్నన పొందిందన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబరు 17ను ప్రజల సార్వభౌమత్వంగుండెల్లో నింపుకుని ప్రజల సర్వతోముఖాభివృద్ధిని ఆకాం క్షిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతన్నల గుండెల్లో విశ్వాసం నింపుతూ 26790 మంది రైతుల నుం చి లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం,338 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృ హజ్యోతి, రుణమాఫీలో ఎన్నడూ జరగని విధంగాఅన్నివర్గాల ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ కింద 462 కోట్లను రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 6.19 లక్షల మంది లబ్దిదారులకు గృహజ్యోతి రాయితీ కల్పించడం జరిగిం దన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 5749 మంది పేదలు చికిత్స పొం దారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు 43 ఇండ్లు కోల్పోయిన వారికి రూ. 13 లక్షలు అందించామన్నారు. జిల్లా అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు ప్రేమసాగర్రావు, గడ్డం వినోద్, కనీస వేతనాల కార్పోరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, డీసీపీ భాస్కర్, డీఎఫ్ఓ శివశిష్షంగ్, అదికారులు దుర్గాప్రసాద్, గణపతి,రవీందర్రెడ్డి, ఏసీపీ ప్రకాష్, సీఐలు అశోక్, సుధాకర్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో నిమజ్జనం జరిగేలా చర్యలు

- పక్కా ప్రణాళికతో పోలీసుల ఏర్పాట్లు
- త్వరగా పూర్తయిన నిమజ్జనాలు
- సీపీ సీవీ ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్లో ఉన్న విగ్రహాలు త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామన్నారు. గత ఏడాది లాగా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండప నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం జరిగేలా చూస్తున్నామన్నారు. బాలాపూర్ వినాయకుడు కూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామని చెప్పారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. షిఫ్ట్ వారిగా 25 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్ట్లు ప్రకారం డ్యూటీ చేస్తున్నారన్నారు. లక్ష విగ్రహాలు సిటీలో ఉండొచ్చని.. 20 నుంచి 30 వేలు విగ్రహాలు పెండింగ్ ఉన్నాయన్నారు. రేపు ఉదయంలోగా నిమజ్జనం మొత్తం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది త్వరగానే నిమజ్జనం అయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం కోసం వచ్చే ప్రజలు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్లలో రావాలని కోరుతున్నామన్నారు. మీడియాలో వచ్చే లైవ్ టెలికాస్ట్ చూడాలని ప్రజలను కోరుకుంటున్నామని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ ఏడాది వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. వివిధ మత పెద్దలతో రెండు సార్లు కో ఆర్డినేషన్ మీటింగ్ లెవల్ జరిగిందన్నారు. సీపీ, డీసీపీ లెవల్లో కూడా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గణేశ్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు. బాలాపూర్ గణేశుడు ఇప్పటికే హైదరాబాద్ లిమిట్స్లో ఊరేగింపు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బైంసాతో పాటు మరికొన్ని ప్రదేశాల్లో నిమజ్జనం పూర్తి అయిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేశామన్నారు. ఈరోజు రాత్రిలోగా నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న ఇన్సిడెంట్ కూడా జరగకుండా టైం టు టైం అప్రమత్తంగా ఉంటూ ముందుకు వెళ్తామన్నారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్లో సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ టీవీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కూడా పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. మూడు కమిషనరేట్ పరిధిలో లక్ష విగ్రహాలు నిమజ్జనం జరుగుతున్నాయన్నారు. బుధవారం వర్కింగ్ డే కాబట్టి ఈరోజు రాత్రిలోపే నిమజ్జనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ వెల్లడించారు. షిఫ్ట్ వారీగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్ట్ల వారీగా డ్యూటీ చేస్తున్నారు. నగరంలో దాదాపు లక్ష విగ్రహాలు ఉండొచ్చు. వాటిలో 20వేల నుంచి 30వేల విగ్రహాలు పెండింగ్ ఉన్నాయి. రేపు ఉదయం లోగా నిమజ్జనం మొత్తం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు ప్రజా రవాణాను వినియోగించుకోవాలని సీవీ ఆనంద్ తెలిపారు.




## రాష్ట్రస్థాయి సాప్ట్ బాల్ పోటీలకు కార్మెల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**పాలకుర్తి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు మండల కేంద్రంలో గల కార్మెల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11న జనగామ ప్రెసిడెంట్ హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపికలో పాఠశాలకు చెందిన ఆర్ అక్షయ్ జి కౌశిక్ డి నిత్యశ్రీ డి రక్షిత లు ప్రతిభను కనబరచడంతో ఈనెల 21 నుండి 23 వరకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాణా ప్రతాప్, రమేష్, దేవీలను అభినందించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో అవకతవకలు

- హై కోర్టును ఆశ్రయించిన కరీంనగర్ జర్నలిస్టులు
- కేసు విచారణలో ఉన్న క్యాబినెట్ మీటింగులో ఎన్ఓసికి ప్రయత్నం
- ప్రభుత్వ ఉద్యోగులకు స్థానికేతరులకు, అనర్హులకు ఇండ్ల కేటాయింపు
- ఈ నెల 19న జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ఆమరణ నిరాహార దీక్ష



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** కరీంనగర్ లో జర్నలిస్టులకు కేటాయించిన రెండు పడక గదుల ఇండ్ల పట్టాల పంపిణీ వ్యవహారంలో భారీ మొత్తంలో అవకతకలు చోటు చేసుకున్నాయని, అర్హులైన జర్నలిస్టుకు జరిగిన అన్యాయంపై సీనియర్ జర్నలిస్టులు హై కోర్టులో పిటిషన్ వేశారు. శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్కు ఒక్క రోజు ముందు హడాహుడిగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఇండ్ల స్థలాల పట్టాలు అందజేశారు. డబల్ బెడ్ రూమ్ పట్టాలు అందుకున్న 149 మంది మహిళల్లో ఏ ఒక్కరూ జర్నలిస్టులుగా పని చేసిన వారు లేరు. పట్టాలు పొందిన వారిలో సుమారు 20 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. అసలే జర్నలిస్టులు కాని వారికి, బిఆర్ఎస్ కార్యకర్తలకు, మాజీమంత్రి గంగుల కమలాకర్ దగ్గర పనిచేసే సహాయకులకు, స్థానికేతరులకు, వీరితోపాటు ఇంతకు క్రితమే ఇళ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులకు మరోమారు డబల్ బెడ్ రూమ్ పట్టాలు ఇచ్చారు. దశాబ్దాలుగా అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్టులను కాదని అనర్హులకు పట్టాలు ఇచ్చి గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. దీంతో అర్హులైన సీనియర్ జర్నలిస్టులు న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ అవకతవకల వివరాలు సేకరించి హైకోర్టు కు సమర్పించారు. బిపిఎల్ కింద డబల్ బెడ్ రూమ్ స్కీం ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం 80 గజాలకు మించి ఇవ్వడానికి లేదు. కానీ 180 గజాల చొప్పున స్థలాన్ని కేటాయిస్తూ.. పట్టాలు ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన తర్వాతనే అర్హులైన వారికి కేటాయిస్తూ పట్టాలు జారీ చేయాలి కానీ అలా జరగలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్కరికి 180 గజాల స్థలాన్ని కేటాయిస్తూ ప్లాట్లను అందజేశారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై ఎమ్మార్వో దగ్గర నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పడి చేపట్టిన ప్రజాదర్బాల్లో ముఖ్యమంత్రి కి సైతం ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కు 9 నెలల క్రితం ప్రత్యేకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ స్థలంలో ఎలాంటి ఇంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్టేటస్కో ఇవ్వడం జరిగింది. నెలలు గడుస్తున్న జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి ఇప్పటివరకు కలెక్టర్ కు రిపోర్ట్ అందజేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని దీంతో జర్నలిస్టులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.అన్యాయం జరిగిన జర్నలిస్టుల పక్షాన నిలవకుండా కొందరు జర్నలిస్టు పెద్దలు లోపాయికార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకల ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించకుండా మంత్రిని పక్కదారి పట్టిస్తున్నారు.

కరీంనగర్ లో ఏండ్ల తరబడి పనిచేస్తున్న అర్హులైన వారిని కాదని హైదరాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, లండన్ ఇతర ప్రాంతాలలో పని చేస్తున్న వారికి ఇంటి స్థలాలు కేటాయించడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. లక్షలు చేతులు మారుతుంటే చూస్తూ ఊరుకున్నారే కానీ ఇది సరైన విధానం కాదని చెప్పే నాథుడే లేకపోవడం హాస్యాస్పదం. ఈ వ్యవహారంలో కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఇరికించి బలి చేసేందుకు కుట్ర పన్నుతున్నన్నట్లు జర్నలిస్ట్ సర్కిల్లో టాక్. అవకతవకలపై హై కోర్టులో ఈ కేసు వేయడమే కాకుండా, సీఎం దృష్టికి నేరుగా తీసుకుపోనున్నట్లు తెలుస్తోంది.

**హైకోర్టులో కేసు నడుస్తున్న ఎన్ఓసి కోసం ప్రయత్నం**

డబల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ సీనియర్ జర్నలిస్టులు హైకోర్టు లో కేసు వేశారు. కేసు విచారణలో ఉందని తెలిసి కూడా కొందరు జర్నలిస్టు పెద్దలు మంత్రిపై ఒత్తిడి తీసుకువస్తూ 20న జరిగే క్యాబినెట్ మీటింగ్ లో ఎన్ఓసి కి క్లియరెన్స్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హైకోర్టులో కేసు ఉండగా రాష్ట్ర క్యాబినెట్ ఎలా నిర్ణయం తీసుకుంటుందో జర్నలిస్టు పెద్దలకే తెలియాలి. దీంతో అర్హులైన వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఈనెల 19న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట హౌస్ సైట్ లు రాని జర్నలిస్టులు ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమయ్యారు.

# రాష్ట్రంలో విద్యను బలోపేతం చేస్తాం

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 17(జనం సాక్షి) :** రాష్ట్రంలో విద్యను బలోపేతం చేస్తామని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రం లో మంగళవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే గ్రామస్థాయి నుండి అభివృద్ధి జరగాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లు అవుతుందని అన్నారు. పిల్లలు పరిసరాల పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, ముందస్తు రానున్న ముప్పును ముందుగానే గ్రహించి ప్రపంచానికి తెలియజేయాలని సూచిం చారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవ డానికి పిల్లలు తమ తెలివితేటలతో ముందుకు సాగాలని తెలిపారు. 1986లో వరదలు వచ్చి అనేకమంది నిరాసురులైన సందర్భంలో నేను సైతం జోలే పట్టి వరద బాధితులను ఆదుకున్నానని అన్నారు. అదే పరిస్థితి తిరిగి 2022 సంవత్సరంలో వచ్చిన సందర్భంలో దాతల సహాయంతో వరద బాధితులను ఆదుకున్నానని అన్నారు. అటవీ ప్రాంతాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన బోధన నూతన పరిజ్ఞాన విషయాలు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాకరం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు కంప్యూటర్లు ఇతర విద్య పరికరాలు అందించడం కోసం సిఆర్ఎస్ ఫండ్ నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో జిల్లా కలెక్టర్ చోరువతో ఇటీవల హైదరాబాదులో 30 సంస్థలతో సమావేశం నిర్వహించగా పలు సంస్థల ప్రతినిధులు కంప్యూటర్లు అందజేయడానికి పలు గ్రామాలను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ని మంత్రి సందర్శించి, ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బా, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ఆర్డీఓ, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారిని, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపి డి ఓ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370